WWW.nindam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, జూలై 20, 2025 | సంపుటి - 21 | సంచిక 305 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పదేళ్లు నేనే సీఎం అని
## ఎలా అంటారు
- ఇదికాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
- రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం



2

TV3 CHANNEL

6
## 2047 వరకు మోడీయే ప్రధాని
- మోడీ ఛరిష్మాతోనే బీజేపీకి మహర్దశ
- బిజెపి ఎంపీ నిశికాంత్ దూబే ప్రకటన



## హైకోర్టు సీజేగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం
2
- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సీఎం రేవంత్ రెడ్డి తదితరుల హాజరు

**హైదరాబాద్,జూలై19(నినాదం):**

తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు.



## అన్నారం బరాజ్‌కు ఇసుక మేటల ముప్పు
### ప్రాజెక్టు నిర్వహణపై నీలి నీడలు..?
- అమలుకు నోచుకోని ఎన్‌డీఎస్ఏ ఆదేశాలు
- నాలుగు నెలలైనా ప్రారంభం కాని పనులు
- టీజీఎండీసీ అలసత్వం



2

**అప్ స్ట్రీమ్‌లో పేరుకు పోయిన ఇసుక**

అన్నారం బరాజ్‌లో పెద్ద ఎత్తున ఇసుక మెటలు పేరుకుపోయి ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ అధికారులు, టీజీఎండిసి అలసత్వం వల్ల రీ స్కిల్ టేషన్ ఇసుక మేటల తొలగింపు జాప్యం జరుగుతుండటంతో ప్రాజెక్టుకు తిరిగి డ్యామేజ్ జరిగే ప్రమాదం ఉంది. గతంలో ఇసుక మేటలు తొలగించినా గత వర్షా కాలంలో వరద కారణంగా మళ్లీ పెద్ద ఎత్తున ఇసుక మేటలు ఉన్నాయి.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్,(నినాదం):**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కమ్ముకున్న నీలి నీడలు తొలిగిపోవడం లేదు. రెండేళ్లుగా ప్రాజెక్టు పరిధిలోని బరాజ్‌ల నిర్వహణ చేపట్టక పోవడంతో ఇసుక మేటలు నిలుస్తున్నాయి . ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని అన్నారం (సరస్వతి) బరాజ్‌కు ఇసుక మేటలతో పెద్ద ప్రమాదమే పొంచి ఉంది. ఈ క్రమంలో ముప్పు గుర్తించి ఇసుక మేటలను తొలగించేందుకు ఎన్ డి ఎస్ ఏ ఇరిగేషన్ శాఖకు ఎమర్జెన్సీగా ఆదేశాలు జారీ చేసింది. ఇరిగేషన్ శాఖ ప్రభుత్వానికి నివేదించిన నివేదికతో టీజీఎండిసి ద్వారా ఇసుక మేటల తొలగింపుకు గత నాలుగు మాసాల క్రితం టెండర్ల ప్రక్రియ నిర్వహించింది. గతంలో నామినేషన్ పద్ధతిలో ఇసుక మేటల తొలగింపు కార్యక్రమం నిర్వహించగా టీజీ ఎండిసి ద్వారా ఇసుకను తరలించారు. అయితే నామినేషన్ ప్రక్రియకు ముగింపు పలికిన టీజీఎండిసి టెండర్లు పిలిచింది. టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ నాలుగు నెలలైనా ఈ ప్రక్రియ మొదలు పెట్టకపోవడంతో బరాజ్‌లో పేరుకు పోయిన ఇసుక మేటలతో ముప్పు ప్రమాదం ఉంది.

## వచ్చే ఏడాది నుంచి రైల్వేకోచ్‌ల ఉత్పత్తి
### కాజీపేటలో తయారీతో వేల మందికి ఉపాధి
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత మోడీదే
- కాజీపేటలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్
- రూ.750 కోట్ల.. రైల్వేమాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పరిశీలన
- పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం జరుగుతోందని, రైల్వే కోచ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ అనేక సంవత్సరాలుగా ప్రజల కలగా ఉందని, ఆ కలను సాకారం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీవైష్ణవ్ అన్నారు.



2

**వరంగల్ బ్యూరో (నినాదం):**

కాజీపేట అయోధ్యపురంలో నిర్మిస్తున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో జరుగుతున్న పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట అధ్యక్షులు రామచందర్ రావు, బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి మంత్రులకు ఘన స్వాగతం పలికారు. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను అధికారులు కేంద్ర మంతులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అశ్వినీవైష్ణవ్ మాట్లాడుతూ.. రూ. 500 కోట్లతో ఈ పరిశ్రమ ఏర్పాటు జరుగుతోందని, 2026 నాటికి ఈ యూనిట్‌లో మాన్యుఫ్యాక్చరింగ్ ప్రారంభమవుతుందని అన్నారు. కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఒక మెగా ఫ్యాక్టరీగా రూపుదిద్దుకుంటోందని, ఇక్కడ రైల్వే కోచ్‌లు,

## బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ నింపండి
- 50 చెరువులు నింపే కెనాల్స్ త్వరగా పూర్తి చేయాలి
- రైతులకు అందాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలి
- లక్ష ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందించడమే నా లక్ష్యం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



2

## కులగణనతో బిసిల అభ్యున్నతి..సామాజిక న్యాయం
- తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సీఎం అభివర్ణన
- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి




**హైదరాబాద్,జూలై19(నినాదం):**

రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని తరువాయి 2లో..



## ఇకనుంచి స్ట్రెయిట్ ఫైట్.. నో స్ట్రీట్ ఫైట్
12
- పదవుల కోసం పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా
- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు : ఎంపీ ఈటల రాజేందర్



## ఎస్సీల మేలుకు అన్ని శాఖలు పనిచేయాలి
- కార్పోరేషన్ పథకాలను లబ్ధిదారులకందించాలి
- అధికారులతో నేషనల్ కమిషన్ మెంబర్ రాంచందర్

**విశాఖపట్నం, జూలై 19(నినాదం):**

జిల్లాలోని 44 శాఖల అధికారులంతా ఎస్సీలకు మేలుజరిగే దిశగా పనిచేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ అన్ని శాఖల బాధ్యులు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు.శుక్రవారం ఆయన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ జాతీయ ఎస్సీ కమీషన్ సంచాలకులు డా.జీ.సునీల్ బాబు ల తో కలిసి జరిపిన సమావేశంలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు.ఎస్సీ, ఎస్టీ ల నుంచి అట్రాసిటీకి సంబంధించిన ఫిర్యాదులు వస్తే పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు.అదేవిధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉన్న ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు.రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల నిరుపేద ప్రజలకు అందించేలా కృషి చేయాలని సూచించారు.



## ఉరేసుకొని గురుకుల విద్యార్థి ఆత్మహత్య
స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి
2

## మూడేళ్లలో ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం




- ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- ఐసీఏఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ
- ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్
- అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం
- రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు
- ఐసీఏఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ్

7

## ఏపీలో కక్షపూరిత రాజకీయాలు
- మద్యం కేసులో ఆధారాలేవీ లేవు
- రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు
- వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి వెల్లడి
- మద్యం కేసులో సిట్ విచారణకు ఎంపీ



ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు.

7

## నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి
- స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి
- ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
- ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి
- క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి
- తిరుపతి స్వచ్ఛాంద్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు



రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం బాబు పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధప్రదేశ్‌గా మార్చాలని అన్నారు.

# పదేళ్లు నేనే సీఎం అని ఎలా అంటారు



**హైదరాబాద్, నినాదం:**

పదేళ్లూ నేనే సిఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించు కోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.



# బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ నింపండి

**నలగొండ ప్రతినిధి, జులై 19(నినాదం):**

బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ క్రింద లక్ష ఎకరాల ఆయకట్టుకు ఆగు నీరు అందించడమే నా రుణ సంకల్పం అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టునుశనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజర్వాయర్ లో రెండు పంపుల ద్వారా ఇప్పటి వరకు లిఫ్ట్ చేసిన నీటి నిల్వలపై అధికారులను ఆరా తీశారు. ఉదయ సముద్రం నుండి ఇప్పటి వరకు 0.20టీఎంసీ నీటిని లిఫ్ట్ చేశామని అధికారులు మంత్రికి వివరించారు. నాగార్జున సాగర్ లో నీటిమట్టం పెరుగుతున్నందున రెండు పంపుల ద్వారా ఒక్కో పంపు 460క్యూసెక్కుల కెపాసిటీ చొప్పున రోజుకు 920 క్యూసెక్కుల నీటిని ఉదయ సముద్రం నుండి లిఫ్ట్ చేసి రిజర్వాయర్ ఫుల్ లెవల్ 0.305టీఎంసీ వరకు నింపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.రిజర్వాయర్ కింద చెరువులు నింపి సాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసుకుంటున్న లెఫ్ట్,రైట్ కెనాల్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా 30చెరువులు, రైట్ మెయిన్ కెనాల్ ద్వారా 20చెరువులు నింపేందుకు వీలుగా వర్క్ ఏజెన్సీలు యుద్ధ ప్రాతిపదికన కెనాల్ పనులు పూర్తి చేయాలన్నారు. రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించే ఫీడర్ చానెల్ కెనాల్ తవ్వకానికి ఎస్టిమేట్స్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ మండలం దోమలపల్లి గ్రామ చెరువు అతి త్వరలో.. సుమారుగా 10రోజుల్లో నింపి సాగు నీరు అందించేందుకు నిర్విరామంగా పని చేయాలని కెనాల్స్ ఫినిషింగ్ వర్క్స్ వెంటనే పూర్తి చేయాలన్నారు.ప్రాజెక్ట్ కింద భూసేకరణ ద్వారా భూమి కోల్పోయిన రైతుల ఖాతాల్లో వెంటనే పరిహారం డబ్బులు జమ చేయాలని ఆర్డీవో,అడిషనల్ కలెక్టర్ ను ఫోన్లో ఆదేశించారు.గత డిసెంబర్ లో ప్రారంభించుకున్న ఈ రిజర్వాయర్ ద్వారా ఇప్పటి వరకు 15వేల ఎకరాలకు సాగు నీరు అందించామని,లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే తన ధృఢ సంకల్పమని మంత్రి పునరుద్ఘాటించారు.ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా నల్గొండ ఇరిగేష్ ఈ.ఈ శ్రీనివాస్ రెడ్డి, డి.ఈ విఠలేశ్వర్,డిప్యూటీ డి.ఈ పిచ్చయ్య,ఏ.ఈఈలు రాజశేఖర్,నవీన్,జితేందర్ తో పాటు మంత్రి వెంట పలువురు ఉన్నారు.

# ఉరేసుకొని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్, నినాదం:**

ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు-కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

# స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్, నినాదం:**

10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాద ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధుర నగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డాడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

**తెలంగాణలో పలుచోట్ల వర్షా లు**

**హైదరాబాద్, నినాదం:**

నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమోదైంది.



# అన్నారం బరాజ్‌కు ఇసుక మేటల ముప్పు

**అన్ని సిద్ధం చేసినా పనులు పెండింగ్‌లోనే**

ఇసుక మేటల తొలగింపుకు టీజీఎండిసి అధికారులు గోదావరి నదిలో సుమారు కోటి 50 లక్షల రూపాయలతో కాంటాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కాగా కాంట్రాక్టర్ మాత్రం ఇసుక లిఫ్టింగ్ కు మొగ్గు చూపక పోతుండటంతో గోదావరి నదిలో గేట్ల వద్ద ఇసుక పేరుకుపోయింది. ఎన్ డి ఎస్ ఏ ఇచ్చిన ఆదేశాలను ఇరిగేషన్, టీజీఎండిసి అధికారులు పట్టించుకోక పోవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నదిలో ఇసుక లిఫ్టింగ్ కోసం రోడ్లను సైతం వేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా నేటి వరకు బరాజ్‌లోకి నీరు రాలేదు. ఇంత పెద్ద సమస్య అధికారుల నిర్లక్ష్యం వల్ల బరాజ్‌కు ముప్పు కలగవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి బరాజ్ లో పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

**ఇసుక పాలసీ విధానంతోనే ఆలస్యమా...?**

రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీపై కఠిన చర్యలు తీసుకోవడంతో టీజీఎండిసి ద్వారా నిర్వహిస్తున్న ఇసుక పాలసీతో తమకు లాభం వచ్చేలా లేదని కాంట్రాక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఎక్స్ట్రా బకెట్, ఓవర్ లోడ్ , లోడింగ్ చార్జీల పేరిట విపరీతమైన దోపిడీ జరిగేది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక విధానంలో ఎలాంటి దోపిడీ జరగకుండా సీసీ కెమెరాలు, కాంటాలు పెట్టడంతో కాంట్రాక్టర్లు వెనకడుగు వేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్నారం బరాజ్‌లోని ఇసుక మేటలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.



# హైకోర్టు సీజేగా జస్టిస్ ఆపరేశ్ ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి**

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# వచ్చే ఏడాది నుంచి రైల్వేకోచ్‌ల ఉత్పత్తి

**మొదటిపేజీ తరువాయి**

ఇంజిన్లతో పాటు మెట్రో రైళ్ల తయారీ, డిజైన్ పనులు కూడా జరుగుతాయని ఆయన తెలిపారు. బహుళ రకాల రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ కార్యకలాపాలు ఇక్కడ కొనసాగుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... వరంగల్ జిల్లా ప్రజల తరపున, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున, ప్రధాని నరేంద్ర మోదీకి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, అలాగే పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోందని, వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా అందులో భాగమేనని ఆయన పేర్కొన్నారు. వరంగల్‌లో రింగ్‌రోడ్‌లో 50 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేసింది. టెక్స్‌టైల్ ఇండస్ట్రీని మంజూరు చేసింది. వెయ్యి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్ధరించడం జరిగింది. అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అవసరం ఎంతో ఉందని నేను గత బీఆర్ఎస్ పాలన సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు అనేకసార్లు లిఖితపూర్వకంగా విన్నవించాను. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఇదే విషయంపై విన్నవించాను. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని సేకరించి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీకి అప్పగిస్తే,



వరంగల్ ప్రజలకు విమాన రాకపోకల సౌకర్యం కలుగుతుంది.. మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు? బిజెపి ఏం తెచ్చింది? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అలాంటి వారు తమ కళ్లు తెరిచి చూడాలి, చెవులుంటే వినాలి. మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూడాలని నేను కోరుతున్నాను. కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గారు స్వయంగా కాజీపేటకు వచ్చి రైల్వే మాన్యుఫాక్చరింగ్ పనులను పర్యవేక్షించడం.. ఆయన రైల్వేల అభివృద్ధిపై చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం. వందేభారత్ రైళ్లు, రైల్వేస్టేషన్ల అభివృద్ధి, రైల్వేల విస్తరణ.. వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో అశ్వినీ వైష్ణవ్ తెలంగాణ రైల్వేల ముఖచిత్రాన్ని మారుస్తున్నారు.. అని కిషన్‌రెడ్డి అన్నారు.

# కులగణనతో బిసిల అభ్యున్నతి..సామాజిక న్యాయం



**మొదటిపేజీ తరువాయి**

నిపుణుల కమిటీ- ఎంసీహెచ్ఆర్డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుక బాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు- ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడిరది. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ- ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడిరది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వరాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# సిపిఐ నేత చందు కేసులో పురోగతి

**రియల్ గొడవలతోనే హత్య జరిగింది**

**మీడియాతో సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి**

**హైదరాబాద్, నినాదం:**

సీపీఐ నేత కేతావత్ చందునాయక్ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. రియల్ గొడవలతో తనను వెన్నంటి ఉన్న వ్యక్తి ఈ హత్యకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఈనెల 15న మలక్‌పేట పరిధిలోని శాలివాహననగర్ పార్కులో చందునాయక్‌ను దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఐదుగురిని ఇవాళ అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి మీడియాకు వెల్లడిరచారు. ఈ నెల 15న మలక్‌పేటలో ఉదయం 7.30 గంటల సమయంలో పార్కు వద్ద చందునాయక్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. కారం చల్లి, కాల్పులు జరిపి నిందితులు పరారయ్యారు. చందునాయక్ సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు. ఈ కేసులో మొత్తం ఆరుగురి ప్రయేయం ఉంది. దొంతి రాజేశ్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించాం. కాల్పులకు ముందురోజు నిందితులు రెక్కీ కూడా నిర్వహించారు. చందునాయక్‌కు రాజేశ్‌తో విభేదాలున్నాయి. ఇద్దరూ భూదాన్ భూముల్లో సీపీఐ తరఫున పేదలతో గుడిసెలు వేయించారు. ఆ తర్వాత వారికి పట్టాలు ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. రాజేశ్ కూడా తన తరఫున కొందరితో గుడిసెలు వేయించాలని భావించాడు. గుడిసెలు వేయించేందుకు రాజేశ్ 1300 మంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఈ విషయంలో చందునాయక్, రాజేశ్ మధ్య విభేదాలు తలెత్తాయి. వాళ్లిద్దరూ కలిసి కొన్ని స్థిరాస్తి వివాదాలు కూడా సెటిల్ చేశారు. ఒక బిల్డర్ వద్ద రూ.12 లక్షలు వసూలు చేశారు. సెటిల్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బు ఇవ్వలేదని, పార్టీకి దూరం చేశాడని కూడా రాజేశ్ కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో చందునాయక్ హత్యకు ఏపీకి చెందిన కొందరు నేరగాళ్లతో ప్లాన్ చేశాడు. రాజేశ్, ఐదుగురు ముఠా సభ్యులు కలిసి మలక్‌పేట పార్కు వద్దకు చేరుకున్నారు. తుపాకులతో పాటు- కారం, కత్తులు కూడా కారులో పెట్టుకొని వచ్చారు. తుపాకులు విఫలమైతే కత్తులతో నరికేయాలని ఏర్పాట్లు- చేసుకున్నారు. కాల్పుల తర్వాత ఉప్పల్ భగాయత్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి కోదాడకు వెళ్లారు. రాత్రి కావలి చెక్‌పోస్టు వద్ద కొందరు నిందితులను పట్టు-కున్నాం. మరికొందరు నిందితులను జనగామ చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నాం. నిందితుల నుంచి 2 నాటు- తుపాకులు, బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నమని డీసీపీ వెల్లడిరచారు.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రల తరలింపు

**ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే**

**ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి**



**హైదరాబాద్, నినాదం:**

ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.

సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర అభ్యాసంతోనే కృత్రిమ మేధపై పట్టు

## గీతం 16వ స్నాతకోత్సవంలో నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్నిక్

## 2002 మందికి పట్టాల ప్రదానం – 32 మందికి బంగారు పతకాలు – వంద మందికి పీహెచ్ డీలు

## డాక్టర్ బి.వెంకట్రామన్, అరుణాచలం మురుగనాథం, ఆర్.వెంకటేశ్వరరావులకు గౌరవ డాక్టరేట్లు






**జిన్నారం జూలై 19(నినాదం):** కృత్రిమ మేధస్సు యుగంలో నిరంతర అభ్యాసం అవశ్యమని, తద్వారా యువతకు దానిపై పట్టు సాధించే వీలుకలుగుతుందని నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కార్నిక్ ఉద్బోధించారు. హైదరాబాద్ ప్రాంగణంలో జూలై 19, 2025న (శనివారం) ఘనంగా నిర్వహించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టభద్రులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను స్వీకరించాలని, వేగంగా మారుతున్న వాతావరణానికి అనుగుణంగా మార్పులను అర్థం చేసుకుంటూ, అభివృద్ధి పథంలో సాగే మనస్తత్వాన్ని వృద్ధి చేసుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రపంచంలో మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం లేదని, ప్రభావవంతమైన నాయకత్వం, బృంద కృషికి భావోద్వేగ మేధస్సు, స్వీయ అవగాహన, సానుభూతి, ప్రేరణ, సంబంధాల నిర్వహణ నేటి యువతలో కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ, స్నాతకోత్తర పట్టాలను స్వీకరిస్తున్న వారంతా ఉన్నత లక్ష్యాలతో తమ కలలను నిజం చేసుకోవాలని, అదే సమయంలో సమాజానికి తిరిగి ఇచ్చే అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. అధునాతన ధోరణులను అర్థం చేసుకోవడం, వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధికి కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా మాట్లాడుతూ, సంక్లిష్టమైన ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తమ దృష్టి అనువాద పరిశోధన, అంతర్ విభాగ (ఇంటర్ డిసిప్లినరీ) అభ్యాసంపై ఉందని తెలిపారు. హైదరాబాదు ప్రాంగణంలోని ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్ విభాగాల నుంచి దాదాపు 2,002 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయగా, వీరిలో 1,638 మంది యూజీ, 264 మంది పీజీ విద్యార్థులు ఉన్నారు. పరిశోధన, ఆవిష్కరణలకు విశ్వవిద్యాలయం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా పెద్ద సంఖ్యలో 100 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లను ప్రదానం చేయడం విశేషం. ఈ స్నాతకోత్సవంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 32 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. సమాజ పురోగతికి, నైతికతపై రాజీపడకుండా దేశ పురోగతికి కట్టుబడి ఉంటామని పట్టభద్రులు ప్రతిజ్ఞ చేశారు. శాస్త్ర, సాంకేతికత, ఆవిష్కరణ, సామాజిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేసిన అత్యుత్తమ కృషికి గుర్తింపుగా ముగ్గురు విశిష్ట వ్యక్తులకు గీతం గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేసింది.

కల్పకంలోని ఇందిరా గాంధీ అణు పరిశోధనా కేంద్రం (ఐజీసీఏఆర్) పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, భారతదేశ రక్షణ, అంతరిక్ష సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో అణు ఇంజనీరింగ్, విధ్వంసక రహిత మూల్యాంకనంలో తన మార్గదర్శక కృషికి గాను డాక్టర్ ఆఫ్ సైన్స్ (డీ.ఎస్సీ)ని అందుకున్నారు. ప్రఖ్యాత సామాజిక వ్యవస్థాపకుడు, తక్కువ ఖర్చుతో కూడిన శానిటరీ ప్యాడ్ తయారీ యంత్రాన్ని కనుగొన్న ప్యాడ్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన అరుణాచలం మురుగనాథంకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డును ప్రదానం చేశారు. భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో మార్గదర్శక శక్తిగా నిలిచి, గ్రామీణ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ ఆర్.వీ.ఆర్.గా పేరొందిన ఆర్.వెంకటేశ్వరరావును డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డి.లిట్) అవార్డును ఇచ్చి సత్కరించారు. గీతం కార్యదర్శి ఎం.భరద్వాజ, గీతం అదనపు ఉప కులపతులు ప్రొఫెసర్ వై.గౌతంరావు, ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, పాలక మండలి సభ్యులు, కేవస్ పీపీ డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ తదితరులు పట్టభద్రులవుతున్న విద్యార్థులను అభినందించారు. అధిక శాతం మంది విద్యార్థులు అటు ప్రాంగణ నియామకాలలో రాణించి అత్యున్నత వేతనాలు అందుకోవడమే గాక, గీతం నుంచి బంగారు పతకాలు, స్నాతకోత్తర పట్టాలను స్వీకరించడంతో, వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

**వెల్గటూర్,జూలై19(నినాదం):**
వెల్గటూర్ మండల కేంద్రంలో కోటిలింగాల రోడ్డు లోని పాత వైన్స్ వెనకాల ఈ నెల 17 వ తేదీన యువకుడి దారుణ హత్య కేసులో నిందితులు నైనాల రాజిరెడ్డి,నైనాల మల్లా రెడ్డి,చింతల అశోక్ లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.ఈ హత్య ఘటనకు సంబంధించిన విషయాలను డీఎస్పీ రఘు చందర్,సిఐ రాం నర్సింహ రెడ్డి,స్థానిక ఎస్సై ఉమా సాగర్ లతో కలిసి వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. కిషన్ రావు పేట గ్రామానికి చెందిన నైనాల రాజిరెడ్డి అనే వ్యక్తి కూతుర్ని అదే గ్రామానికి చెందిన సల్లూరు మల్లేష్ (26) అనే యువకుడు గత కొంత కాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు.ఇట్టి విషయం పై గతంలోనే ఇరు వర్గాల మధ్య చాలా గొడవలు జరిగాయి.పరస్పర కేసులతో సదరు యువకుడి పై,యువతి కుటుంబీకుల పై పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా నమోదయ్యాయి.గత గురువారం ఉదయం సల్లూరు మల్లేష్ అనే యువకుడుయువతి తండ్రి రాజిరెడ్డి లేని సమయంలో యువతి ఇంటికి వెళ్లి వారితో



గొడవ పడ్డాడు.ఈ విషయం తెలిసిన యువతి తండ్రి రాజిరెడ్డి సదరు యువకుడు మల్లేష్ కోసం వెతకగా వెల్గటూర్ మండల కేంద్రంలోని పెద్ద వాగు వద్ద యువకుడు కనిపించడం తో తన సోదరుడు మల్లారెడ్డి,మిత్రుడు చింతల హరీష్ తో కలిసి బాధిత యువకుడి పై దాడి చేసి అక్కడినుండి కోటిలింగాల రోడ్డు లోని పాత వైన్స్ వెనకాల కు తీసుకెళ్లి కత్తితో పొడిచి అంతమొందించారని తెలిపారు.హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని పేర్కొన్నారు.సమావేశం లో సిబ్బంది ఏ ఎస్సై రాజేష్,హెడ్ కానిస్టేబుల్ అశోక్,రత్న సాగర్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్ లో బోనాల పండుగ వేడుకలు

**కరీంనగర్, జులై 19(నినాదం)** శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్, కరీంనగర్ లో విద్యార్థుల కోసం నో బ్యాగ్ డే నిర్వహించబడింది. పాఠశాలలో చక్కటి కార్యక్రమాలతో విద్యార్థులకు బోధనతో పాటు సృజనాత్మకతను పెంపొందించేలా పలు చక్కటి వినోదభరిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు పుస్తకాల భారం లేకుండా ఆనందంగా పాల్గొన్నారు. ప్రార్థనాభ్యాసం, క్విజ్, డ్రాయింగ్ క్రియేటివ్ రైటింగ్ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలు జోష్‌గా, సాంస్కృతిక రీతిలో జరుపుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ వేషభూషలతో పాల్గొని పండుగ శోభను రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం, సమూహ చింతన, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి దోహదపడింది అని ప్రిన్సిపాల్ రాజమౌళి తెలి




పారు. ఈ కార్యక్రమంలో అప్పిడి వకులాదేవి, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణా చారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India
A Government of India Undertaking
భగీరథ కాలనీ బ్రాంచ్ (SOL ID: 23311),
మహబూబ్‌నగర్ రీజియన్,
మొబైల్: 9912347640.
ఇ-మెయిల్ ఐడి: ubin0823317@unionbankofindia.bank

**వేలము ప్రకటన**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (బ్యాంక్) చే రుణ సహాయం కల్పించబడిన దిగువ వాహనం (లు) సంబంధిత ఎగవేతదారుగా ఉన్న **శ్రీమతి కొత్తపాక మంజుల** నుంచి స్వాధీనము చేసుకోబడినది అవి అమ్మకానికి లభిస్తాయి. వాహనాలను కొనుగోలు చేసుకోవాలనుకొనే ఆసక్తి గల వ్యక్తులు భౌతిక తనిఖీ కోసం మరియు వాహనాల వివరాల కోసం దిగువ సంతకముదారును సంప్రదించవచ్చును. **ఆసక్తి గల కొనుగోలుదారులు తమ ఆఫరు లెటరుతో పాటు వాహనానికి బయానాగా రూ. 88,000/- (రూపాయలు ఎనభై ఎనిమిది వేలు మాత్రమే) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరున మహబూబ్‌నగర్ వద్ద చెల్లుబాటు అయేటట్లు తీసిన, తిరిగి ఇవ్వబడే/సర్దుబాటు చేయగలిగే బ్యాంకర్స్ చెక్కును లేదా పే ఆర్డర్ జతపరచి తమ ఆఫర్లు దాఖలు చేయాలి. బయానాకు వడ్డీ చెల్లించబడదు.**
ఆసక్తి గల కొనుగోలుదారులు తమ ఆఫర్లు **సీల్డు ఎన్వలప్లలో** ఉంచి ఎన్వలప్‌పైన "వాహనము నెం. TS 06 ET 3410 కొనుగోలు కోసం కొటేషన్ అని వ్రాసి దాఖలు చేయాలి. **అది 02.08.2025న సా. 04.00 గం॥లలోగా దిగువ సంతకముదారకు చేరాలి. సీల్డు కొటేషన్లు 04.08.2025న సా. 04.00 గం॥లకు తెరవబడతాయి.** తమ ఆఫర్లు దాఖలు చేసిన కాగోరు కొనుగోలుదారులు ఆసమయములో హాజరు కావచ్చును.
గెలుపొందిన పాటదారులు **కొటేషన్ తెరచిన తేదీ నుంచి 10 (పది) పని రోజులలో లేదా బ్యాంకు పొడిగించిన అట్టి ఏ సమయములోపలనైన కోట్ చేసిన పూర్తి ధరను చెల్లించాలి.** లేనిచో బయానా స్వాధీనము చేసుకోబడి వాహనము(లు) వెంటనే విక్రయించబడతాయి. **వాహనాలు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే"** పద్ధతి మీద విక్రయించబడతాయి. అవి బ్యాంకు నిర్ణయించిన రిజర్వు ధరకన్న తక్కువకు విక్రయించబడవు. ఏకారణము చూపకుండా అన్ని లేదా ఏ ఆఫరు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు దిగువ సంతకముదారుకు హక్కు కలదు.

| క్ర.సం. | వాహన వివరణ | రిజిస్ట్రేషన్ నెం. | రిజర్వు ధర |
|---|---|---|---|
| 1. | **Model:** Self-Loading Concrete Mixer **Maker Name:** AJAX FIORI ENGG INDIA PVT LTD **Manufacture Year:** 12/2017 | TS 06 ET3410 | రూ. 8,80,000 |

తేది: 19.07.2025
ప్రదేశము: హైదరాబాద్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
భగీరథ కాలనీ బ్రాంచ్ (SOL ID: 23311)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, టీఎస్ఆర్టిసి కమ్యూటర్స్ పై అంతస్తు,అమెనిటీ సెంటర్, హైదరాబాద్-500095.

**స్థిరాస్తి అమ్మకం కోసం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద)
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన స్థిరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన 30.06.2023 తేదీ గల డిమాండ్ నోటీసును అనుసరించి రుణగ్రహీత/హామీదారు నుండి బకాయిలు రాబట్టుకొనుటకు సెక్యూర్డు ఆస్తిని 21.09.2023న స్వాధీనము చేసుకున్నారని తెలియజేయడమైనది.
ఈ ప్రచురణ తేదీ నుండి **30 రోజులలోగా** బకాయిలు తిరిగి చెల్లించని విషయంలో దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తిని **బహిరంగ ఇ-వేలం** ద్వారా విక్రయిస్తారని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
బ్యాంకుచే అయిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు మొత్తం బకాయిలు చెల్లించడం ద్వారా బహిరంగ వేలం లేదా కొటేషన్లు/టెండరు కోరడం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా **బహిరంగ వేలం కోసం నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఏదైన సమయంలో** సెక్యూర్డ్ ఆస్తి విడిపించుకొనుటకు తమ హక్కుకు సంబంధించి సదరు చట్టంలోని **సెక్షన్ 13(8)** నిబంధనలు రుణగ్రహీతలు/ హామీదారులు గమనించవలసిందిగా కోరడమైనది.
**ఖాతా/రుణగ్రహీత పేరు & చిరునామా: మెస్సర్స్ పుష్ప ట్రేడింగ్,** ప్రొప్రైటర్: శ్రీ అజయ్ దామని తండ్రి మధోదాస్ దామని, 3-2-728, రహ్మత్ బాగ్, చప్పల్ బజార్, కాచిగూడ, హైదరాబాద్-500027 ఇంకా ఇక్కడ కూడా మెస్సర్స్ పుష్ప ట్రేడింగ్, ప్రొప్రైటర్: శ్రీ అజయ్ దామని తండ్రి మధోదాస్ దామని, ఇం.నెం. 4-5-709, కుత్బిగూడ, బడిచౌడి, కాచిగూడ, హైదరాబాద్-500027. **యజమాని/భాగస్వాములు/హామీదారులు/ఆస్తి యజమాని పేరు మొదలైనవి:** శ్రీమతి పుష్పా దేవి దామని భర్త శ్రీ మధోదాస్ దామని, ఇం.నెం. 4-5-709, కుత్బిగూడ, బడిచౌడి, కాచిగూడ, హైదరాబాద్-500027.

**తనఖాపెట్టిన/చార్జ్ చేయబడిన ఆస్తి వివరణ**
శ్రీమతి పుష్పాదేవి దామని భర్త మధోదాస్ దామని పేరున రిజిస్టర్ చేయబడిన సేల్ డీడ్ నెం. 4202/1989 తేది: 25.11.1989న రిజిస్టర్ చేయబడి ఎస్ఆర్ఓ రెసిడెన్సీ బజార్ హైదరాబాద్, హైదరాబాద్-500027, కుత్బిగూడ వద్ద 198 చ॥గ॥ల విస్తీర్ణములోని భూమి మరియు దానిపై ఉన్న అన్ని నిర్మాణాలు గల మున్సిపల్ నెం. 4-5-709గా గల పాత ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్యాసేజ్, ఉత్తరం: ఇం.నెం. 4-5-708, పడమర: ప్రస్తుతమున్న ఇల్లు & దక్షిణం: ఇం.నెం. 4-5-710.
**బకాయి మొత్తం: 18.07.2025 నాటికి రూ. 4,76,02,041/- (రూపాయలు నాలుగు కోట్ల డెబ్బై ఆరు లక్షల రెండు వేల నలభై ఒక్కటి మాత్రమే)**

తేది: 18.07.2025
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా





# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లోగో ఆవిష్కరించిన మంత్రి గడ్డం వివేక్

**అల్వాల్, జూలై 19 (నినాదం):**
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు అయిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లోగోను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు. సోమాజిగూడ నివాసంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లోగోతో పాటు జాతీయస్థాయిలో పురోగమి పత్ర కార్ సంగ్ లోగోను కూడా ఆవిష్కరించారు . తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పట్టణ మరియు గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ అసోసియేషన్ పనిచేస్తుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అస శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి మసాడే లక్ష్మీనారాయణ తెలిపారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన కార్యాచరణనుప్రకటిస్తామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

# సుద్ద ముక్కపై మంగళ్ పాండే ప్రతిమ

**కోదాడ,జూలై 19(నినాదం):**
కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గలం నరేష్ చారి మంగళ్ పాండే జయంతి సందర్భంగా ఆయన ప్రతిమను సుద్దముక్కపై చెక్కి తన దేశభక్తిని చాటుకున్నాడు. నరేష్ చారి గతంలో సూక్ష్మ వస్తువులు బియ్యం, పప్పు గింజలు, పెన్సిల్ మొన, ఆకులపై సినీ, రాజకీయ ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల ప్రతిమలు చెక్కి పలువురి మన్నలను పొందాడు.




Muthoot Finance
**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**
GSTN - 36AABCT0343B1ZZ
Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

**మొదటి వేలం తేదీ : 26.07.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, BSR లక్ష్మి కాంప్లెక్స్, పోచమ్మ దేవాలయం దగ్గర, లింగోజిగూడ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500035. (శరూర్‌నగర్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 05.08.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-సరూర్నగర్(1468)- MSL- 27454, హైదరాబాద్-చంద్రయాన్ గుట్ట(2228)- MSL- 18160,

**మొదటి వేలం తేదీ : 30.07.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం 50, బ్లాక్-బి సై నెం 44/P, 1వ అంతస్తు, గుట్టల బేగంపేట్, కావూరి హిల్స్,, మెయిన్ రోడ్, మాదాపూర్, ఎదురుగా. మాదాపూర్ PS, హైదరాబాద్ జిల్లా, పై - 500033 తెలంగాణ రాష్ట్రం. (షేక్‌పేట్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా)**
హైదరాబాద్-మాదాపూర్(1174)- ZIP- 115, - MAL- 2733, - - 8075,

**మొదటి వేలం తేదీ : 28.07.2025, 05:30 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,#5-4-6/1 1వ అంతస్తు పద్మావతి హౌస్ j.n రోడ్ (నాంపల్లి తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-అబిడ్స్(1303)- MSL- 11058, హైదరాబాద్-సుల్తాన్ బజార్(2132)- MAL- 729, హైదరాబాద్-గోషామహల్(3167)- MSL- 3794,

**మొదటి వేలం తేదీ : 30.07.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.19-87/1 బ్లాక్ నెం.1,1వ అంతస్తు వేంకటేశ్వర కాలనీ Ph.08548-250145 (షాద్‌నగర్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 06.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం 30-127. మొదటి అంతస్తు. అమర్ కృష్ణ లోడ్జ్. ఎస్టీ రోడ్. జడ్చర్ల. 509301, మెహబూబ్‌నగర్, తెలంగాణ (మెహబూబ్‌నగర్ జిల్లా)**
షాద్‌నగర్(1037)- ZIP- 156, - MAL- 23361,

**మొదటి వేలం తేదీ : 29.07.2025, 02:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 8 5 11, మైలార్‌దేవ్‌పల్లి (రాజేంద్రనగర్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-అత్తాపూర్(2034)- ZIP- 85, - MAL- 8558, హైదర్ షాకోట్-సన్ సిటీ(2457)- MSL- 42869, - - 43457, - - 20562, - MAL- 4314,

**మొదటి వేలం తేదీ : 31.07.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సర్వే నెం- 217 & 218, ఇండియన్ బ్యాంక్ ఎదురుగా (కుత్బుల్లా పూర్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, రుక్మిణిపురి కాలనీ బ్రాంచ్ ఫ్లాట్ నెం. 14/A, మొదటి అంతస్తు, సురభి కాంప్లెక్స్, ఎదురుగా. ఫుడ్ వరల్డ్, రుక్మిణిపురి కాలనీ, A.S రావు నగర్ 500062 (మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా)**
హైదరాబాద్-నిజాంపేట్(2349)- MGL- 8, హైదరాబాద్ - గండిమైసమ్మ ఎక్స్ రోడ్(3574)- ZIP- 73, - MAL- 5668,

**మొదటి వేలం తేదీ : 26.07.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్. నెం.4 RTC కాలనీ NH-49, హైదరాబాద్ (హయత్‌నగర్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా)**
హైదరాబాద్-నాగోల్(3110)- MSL- 6871, - - 6400, హైదరాబాద్-మన్సూరాబాద్(2110)- ZIP- 70, - MAL- 4470,

**మొదటి వేలం తేదీ : 01.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 37-168/7 సాయి నగర్ మెయిన్ రోడ్ (ఘట్కేసర్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా)**
హైదరాబాద్-ఘట్‌కేసర్(2198)- MSL- 8822,

**మొదటి వేలం తేదీ : 01.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్-నెం5-6నాగార్జున సాగర్ రోడ్ దేవరకొండ (మండల్), నల్గొండ జిల్లా (కొండమల్లపల్లి తాలూక్)**
**2వ వేలం తేదీ : 06.08.2025, 12:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే ఇంటి పేరు - 133, మొదటి అంతస్తు 508245 (నల్గొండ జిల్లా)**
కొండమల్లపల్లె(4175)- ZIP- 86, - MAL- 12849,

**మొదటి వేలం తేదీ : 26.07.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం-17-1-197/6/2 ధోబీఘాట్ (సైదాబాద్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-సంతోష్ నగర్(2111)- MSL- 7469, - - 7448,

**మొదటి వేలం తేదీ : 28.07.2025, 05:30 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-4-910,912 నుండి 921,1వ అంతస్తు, వజ్ర నివాసం బకారం రోడ్ (ముషీరాబాద్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-ముషీరాబాద్(1293)- MAL- 6357,

**మొదటి వేలం తేదీ : 31.07.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, భవనం నెం.5-8 మొదటి అంతస్తు శ్రీ డిపిఎస్ ఆర్కేడ్ ఆదర్శ నగర్ (రంగారెడ్డి తాలూకా)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా)**
శేరిలింగంపల్లి(3217)- ZIP- 71, - MAL- 8580,

**మొదటి వేలం తేదీ : 28.07.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 12-2-835/1/B/2 AFM ప్లాజా 1వ అంతస్తు ఆసిఫ్ నగర్ రోడ్ (ఆసిఫ్ నగర్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-మెహదీపట్నం(331)- MAL- 238, - - 240, - - 236, - MHL- 3676,

**మొదటి వేలం తేదీ : 01.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు, పార్క్ వ్యూ, ఫ్లాట్ నెం.5, సర్వే నెం-6, కొండాపూర్ PO (సెర్లింగంపల్లి తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 01:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా)**
కొండాపూర్(4836)- ZIP- 29, - MAL- 972,

**మొదటి వేలం తేదీ : 29.07.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ఫ్లాట్ నెం. 14/A 1-19-71/5 ఫుడ్ వరల్డ్ ఎదురుగా మొదటి అంతస్తు (కాప్రా తాలూకా)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, రుక్మిణిపురి కాలనీ బ్రాంచ్ ఫ్లాట్ నెం. 14/A, మొదటి అంతస్తు, సురభి కాంప్లెక్స్, ఎదురుగా. ఫుడ్ వరల్డ్, రుక్మిణిపురి కాలనీ, A.S రావు నగర్ 500062 (మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా)**
హైదరాబాద్-కపరా-సాకేత్ రోడ్(2975)- MGL- 144,

**మొదటి వేలం తేదీ : 29.07.2025, 05:30 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 4-1-91/18, ఫ్లాట్ నెం. 16, మొదటి అంతస్తు, భవానీ నగర్, దగ్గర. పోలీస్ స్టేషన్, ఎదురుగా. విజయ్ సేల్స్, నాచారం, (ఉప్పల్ తాలూక్)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-రామంతపూర్-ప్రగతి నగర్(3141)- MAL- 5721,

**మొదటి వేలం తేదీ : 26.07.2025, 04:00 PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 16-2-677/2 మొదటి అంతస్తు 105 తిరుమల టవర్స్ జడ్జెస్ కాలనీ (అంబర్‌పేట్ తాలూకా)**
**2వ వేలం తేదీ : 05.08.2025, 10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-11-482/1 శివ జ్ఞగ కాలనీ సరూర్ నగర్ మండల్ 500074 (హైదరాబాద్ అర్బన్ జిల్లా)**
హైదరాబాద్-మూసరంబాఘ్(3244)- MSL- 3428,

గమనిక:- వేలం వేసే తేదీ (26.07.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : హైదరాబాద్
Date : 18.07.2025
For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62


## మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపును

# సద్వినియోగం చేసుకోండి

### శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణమాచార్యులు



**జమ్మికుంట, జూలై 19 (నినాదం)**
జై శ్రీమన్నారాయణ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో నేడు మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది ఈ అవకాశం జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత మహిళలు వినియోగించు కోవాలని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధానచార్యులు శ్రీ డింగరి హరికృష్ణమాచార్యులు తెలిపారు.(గర్భాశయ ముఖద్వారం మరియు రొమ్ము క్యాన్సర్ కు ఉచిత పరీక్షలు చేయబడును) వికాస తరంగిణి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వికాస్ కో ఆర్డినేటర్స్. ముక్క శివకుమార్ బచ్చు వీరలింగం అంతం రాజిరెడ్డి పుల్లూరి ప్రభాకర్ రావ్ వికాస తరంగిణి సభ్యులు పుల్లూరి శ్రీనివాస్,ఎదులాపురం వెంకటేష్,ఎలవేణి సమ్మయ్య మహిళలు కర్ర రజిత,తిరుమల, ఆశా జ్యోతి, పావని. మరియు భవాని పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బోనాలు

### న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి

### మట్టి కుండలో అమ్మవారికి బోనం సమర్పణ

### ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు




**జమ్మికుంట, జూలై 19 ( నినాదం) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మాత్రమే కాకుండా తెలంగాణ ఆత్మగౌరవ పతాకగా బోనాల పండుగను ప్రజలు జరుపుకుంటారని, ఈ పండుగకు చాలా విశిష్టత ఉందని న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగా శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి.. శ్రీనవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక మట్టి కుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి.. మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైన సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామం అని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ.. అమ్మవారికి బోనాలను సమర్పించి ఆప్యాయతలను చూపిస్తున్నారని అన్నారు. బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని, అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతని తిరుపతి రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు ప్రదర్శించి బోనాల పాటలపై నృత్యాలు అందరినీ ఆకర్షింపచేశాయి. విద్యార్థులు వివిధ సంప్రదాయ దుస్తుల్లో.. విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ రేణుక తిరుపతిరెడ్డి ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..





## కరీంనగర్ కోర్టు చరిత్రలో దళితునికి

# పిపిగా మొదటి అవకాశం

### పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్యాల ప్రతాప్

**మల్యాల, జులై 19 (నినాదం):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోర్టు చరిత్రలో దళిత వర్గానికి గత 20 సంవత్సరాలు నుండి పీపీగా ఏనాడైనా అవకాశం రాలేదని దీనికి నా నియమాకానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకరించారని సందర్భంగా మల్యాల ప్రతాప్ తెలిపారు .గత 15 రోజుల క్రితం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సందర్భంగా మల్యాల అంబేద్కర్ సంఘ నాయకులు , మల్యాల లో శనివారం శాలువాలతో సన్మానించారు. అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజం, ,మండల గౌడ సంఘం అధ్యక్షుడు మంద నాంపల్లి, మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి, బిజెపి నాయకుడు బొట్ల ప్రసాద్, దళిత సంఘ నాయకులు నలవాల సంజీవ్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, ఈశ్వర్ ,ముప్పారపు రామస్వామి , బొల్లారపు దేవయ్య తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### -కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరోజిని

**ఆళ్లపల్లి జూలై 19 నినాదం :** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, జూనియర్ కళాశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు ఆదివారం నుంచి రెండు రోజులపాటు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి. సరోజినీ తెలిపారు. సిఆర్ టీ ఫిజిక్స్, సిఆర్ టీ హిందీ పోస్టులు అదేవిధంగా పిజిసి ఆర్ టి పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కొత్తగూడెం జిల్లాకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## ఉద్యమకారుడి దశదినకర్మలో పాల్గొన్న సోయం వీరభద్రం..



**దమ్మపేట, జూలై 19(నినాదం):** మండల పరిధిలోని మొద్దులాగూడెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు శావిలి శివప్రసాద్ దశదినకర్మలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉద్యమకారుడు శాలివి శివప్రసాద్ మృతి బాధాకరమని విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, పర్వతనేని రామకృష్ణ, కేసిని నాని తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యునిగా న్యాయవాది మాణిక్ రాజు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం):** నిజామాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది బి.మాణిక్ రాజు ను జిల్లా కార్మిక శాఖ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్,కన్వీనర్ గా జిల్లా అదనపు కలెక్టర్,సభ్యులుగా పోలీస్ కమిషనర్, జిల్లా కార్మిక శాఖ అధికారి,జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి,జిల్లా గిరిజన శాఖ అధికారి లతో పాటు కొందరు సామాజిక సేవ కార్యకర్తలు ఉన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ తరపున న్యాయవాది మాణిక్ రాజు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించనున్నారు. భవన కార్మిక సంఘాలతో కలిసి పలు సంక్షేమ పథకాలు వారి దరికి చేరే విదంగా మాణిక్ రాజు కృషి చేశారు. కార్మికులకు కార్మిక చట్టాలు వాటి ప్రయోజనం గూర్చి న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయించారు. పదుల సంఖ్యలో కార్మికులకు తన స్వంత డబ్బుతో భీమా సౌకర్యం కల్పించారు. పలువురు న్యాయవాదులు రాజు కు అభినందనలు తెలియజేశారు.

## వైరా లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో మహిళలకు మంచినీటి సౌకర్యం



**వైరా జూలై 19 (నినాదం న్యూస్)** వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వైరా లోని వ్యవసాయ మార్కెట్లో ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో. పాల్గొన్న సుమారు 5000 మందికి మహిళలకు వాటర్ క్యాన్లు ద్వారా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. మంచి నీటి స్టాల్ ను స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నమెంట్ డాక్టర్ కాపామురళీకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. వైరా లయన్స్ క్లబ్బులు సమాజ సేవలో పాల్గొనటం పట్ల నిర్వాహకులను అభినందించారు. జాబ్ మేళాలో కూడా లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివని మేము అడిగిన వెంటనే డాక్టర్ కాపామురళీకృష్ణ ఇందిరా మహిళా శక్తి సంబరాలు పాల్గొన్న మహిళలకు మరియు డ్వాక్రా సంఘాల మహిళలకు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు, లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, మరికంటి రాంగోపాల్ లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిబాపూలే పాఠశాలను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 19 (నినాదం):** డిచ్ పల్లిమండలం ధర్మారం(బీ ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ, మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలని పాఠశాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఆఫీస్ రూంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశమై, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా, టెండర్ ప్రక్రియ పూర్తయిందా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. సిబ్బంది అటెండెన్స్, ఇతర రికార్డులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల రోజువారీ దినచర్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, డిచ్పల్లి తహసీల్దార్ సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### బాలికల కళాశాల ఆకస్మిక తనిఖీ

## చేసిన జిల్లా ఇంటర్ విద్యా అధికారి



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 :** నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమల పూడి రవికుమార్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతుల నిర్వహణ, అధ్యాపకుల పనితీరు ను స్వయంగా పరిశీలించారు. కళాశాల ఆవరణ లో స్వయంగా తిరుగుతూ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలలో జిల్లాలో నే అత్యధికంగా అడ్మిషన్లను చేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా వంద శాతం ఫలితాలను సాధించేందుకు ఇప్పటినుండే అన్ని సబ్జెక్ట్ ల అధ్యాపకులు సమన్వయంతో పని చేస్తూ అధ్యాపకులు బోధన తీరును మెరుగుపరుచుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ కళాశాల లో విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ సూచించిన టైం టేబుల్ ప్రకారము తరగతులను నిర్వహించాలని అన్నారు. కళాశాలలో అధ్యాపకేతర సిబ్బంది అడ్మిషన్ ల పనిని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థి యొక్క డేటాను కంప్యూటర్ల లలో నిక్షిప్తం చేయడంతో పాటు అపార్ నెంబర్లను, పెన్ నెంబర్ ల పని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో అవసరమైన మరమతులు, ఫర్నిచర్, విద్యుత్ మరమ్మతులు తదితర అవసరాలను తీర్చేందుకుగాను ఇంటర్ బోర్డు నిధులను కేటాయించిందని ఈ నిధుల ద్వారా కళాశాలలో సమస్యలు పరిష్కరించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కు సూచించారు. కళాశాలను అని రంగాలలో అభివృద్ధి పరుస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ప్రిన్సిపల్ బుద్దిరాజ్ ను జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ ఈ సందర్భంగా అభినందించారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం) :** నిజామాబాద్ నగరం లో ని సుభాష్ నగర్ నారాయణ పాఠశాల లో బోనాలు పండుగ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు బాల బాలికలందరూ సాంప్రదాయబదంగా దుస్తులను అలంకరించుకొని వచ్చారు. అందరూ కలసి అమావారికి పూజ చేసి అలంకరించిన బోనాలను ఎత్తుకొని దేవాలయం లో సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏజిఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ సంప్రదాయాల గురించి తెలియ చేసి ప్రతి ఒకరు దేవుడిని ఆరాధించాలని, మన సంప్రదాయాలను మనమే కాకుండా మన ముందు తరాలవారికి అందించాలి అని తెలిపారు. ఈ కారిక్రమంలో ప్రిన్సిపాల్ చందన, జోనల్ కోఆర్డినేటర్ రాకేష్, కల్పనా, వైస్ ప్రిన్సిపాల్ అక్షిత, తిరుమల, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విప్లవకారులు మృతదేహాలకు భయపడుతున్న బిజేపి

**హామీలు నెలవేర్చకుంటే పోరుబాటే**
**సమాజాన్ని కాపాడేది కమ్యూనిస్టులే**
**సిపిఐ జిల్లా మహాసభల్లో కూనంనేని**



**ఖమ్మం,జులై 19(నినాదం):** విప్లవకారుల మృతదేహాలకు బిజేపి నేతలు భయపడుతున్నారని, హతమార్చిన తర్వాత మృతదేహాలను కుటుంబీకులకు ఇచ్చేందుకు జంకుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు -తెలిపారు. మరణించిన తర్వాత కూడా విప్లకారులు ప్రజలను చైతన్యవంతులను చేస్తారనే భయంతో బిజేపినేతలు జంకుతున్నారని, విప్లకారులను లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ -మహాసభలు శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పోటు ప్రసాద్ నగర్ (రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభలకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు -ఎగురవేశారు. మృతవీరుల స్మారక స్థూపాన్ని రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బిజేపి నేతలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని చూస్తున్నారని, ఈ క్రమంలోనే మావోయిస్టులను తుదముట్టిస్తామని అమితా లాంటివారు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ప్రజలపక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం -విశ్వవ్యాపితమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ -మానవాళికి కొత్త వెలుగులునిచ్చారన్నారు. సమాజహితం కోరే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతోందని ఆయన తెలిపారు. ప్రపంచంలో సగం జనాభా కమ్యూనిస్టుల పాలనలోనే ఉన్నారని, దామాషా పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తే భారత దేశంలో కూడా ఘననీయమైన స్థానాలు దక్కుతాయని ఆయన తెలిపారు. బూర్జువా పార్టీల అంతిమ లక్ష్యం అధికారమేనని, కమ్యూనిస్టులకు మాత్రం ప్రజాభ్యుదయం సమాజమార్పు, ఆర్థిక అసమానతలులేని సమాజ నిర్మాణమే లక్ష్యం అన్నారు. -దోపిడీకి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే అనేక చట్టాలు రూపొందాయని, సంక్షేమం అమలవుతోందని, ఇప్పుడు బిజేపి ఆ చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని కూనంనేని తెలిపారు. ప్రజలపక్షాన కమ్యూనిస్టులు బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐఖ్యం కావాలని పిలుపునిచ్చారు. అప్పులున్నాయని రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసేందుకు జాప్యం చేస్తే సిపిఐ పోరుబాట పట్టక "తప్పదని ఆయన హెచ్చరించారు. మాజీ భారతప్రధాని మన్మోహన్ సింగ్ మాదిరి అప్పుల నుంచి బయటబడే మార్గాలను -అన్వేషించాని, సంక్షేమం, అభివృద్ధి విషయంలో నానిచివేత దోరణి మానుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో తమ బలానికి అనుగుణంగా పొత్తులు కుదిరితే కలిసిపోటీ చేస్తామని, లేదంటే ఒటరిపోరుతో తమ సత్తా చాటుతామన్నారు. పార్టీ సభల్లో -విప్లవ కార్యచరణతో ముందుకుసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటమి తర్వాత కొందరు నాయకులు వేరుదారులు -వెతుక్కుంటారని, అదే దారిలో బిఆర్ఎస్ కవిత పయణిస్తోందని ఆయన తెలిపారు. ప్రజల మధ్య ఉండే కమ్యూనిస్టుల -అవసరం పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ప్రజల పక్షాన నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు స్వాతంత్ర్యానంతరం అనేక చారిత్రకపోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంవహించిందని ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఉద్యమ కేంద్రంగా భాసిల్లిందని సిపిఐ రాష్ట్ర నాయకులు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. సిపిఐ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ నాడు సంపూర్ణ స్వాంత్ర్యానికి కమ్యూనిస్టులే పిలుపునిచ్చారన్నారు.

## ఆర్మూర్ నారాయణ పాఠశాలలో క్యాబినేట్ ప్రమాణ స్వీకార వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం):** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం ఘనంగా క్యాబినేట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ప్రతీ సంవత్సరం క్యాబినేట్ ఎన్నికలు నిర్వహించడం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం తో పాటు ప్రజాస్వామ్య పద్దతిలో ఎలా ఎన్నికలు జరుగుతాయో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిఎం గోపాల్ రెడ్డి, డిజిఎం రమణ రెడ్డి, ఏజీఎం శివాజీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజీఎం శివాజీ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ నాయకత్వ లక్షణాల గురించి వివరించారు. ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులందరికి అభినందనలు తెలపారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులందరికి అభినందించారు. హెడ్ బాయ్ గా 9వ తరగతి విద్యార్థి శివ కుమార్, హెడ్ గర్ల్ గా 9వ తరగతి విద్యార్థిని లక్ష్య, డిప్యూటీ హెడ్ బాయ్ గా మిథున్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా అధ్య శ్రీ, జూనియర్ హె డ్ బాయ్ గా శ్రీహాన్, జూనియర్ హెడ్ గర్ల్ గా నయనశ్రీ ని అభినందించారు. నారాయణ విద్యా సంస్థల మెరుగైన విద్యతో పాటు, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇందులో పాఠశాల జెడ్ సి ఓ రాకేష్, ఏ ఓ నవీన్, ఎలక్షన్ ఇంచార్జ్ రాజేశ్వర్, చిన్నరాజు , పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్ , మీనా లు పాల్గొన్నారు.

### అంకంపాలెంలో

## పర్యటించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జూలై 10(నినాదం):** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్ తో కలిసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం పర్యటించారు. ఈ క్రమంలో లంకాలపల్లి గ్రామంలో వగ్గెల ఊర్మిళకు మంజూరైనా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును వారి నివాసానికి వెళ్లి స్వయంగా అందించారు. పేద కుటుంబాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం చూపడంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం అంకంపాలెంలో గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కూరం గంగులు భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు నిర్మాణం నిలిపివేయాలని వినతి

**దమ్మపేట, జూలై19(నినాదం):**మండల కేంద్రంలోని గత నాలుగు దశాబ్దాలుగా ఉన్న బస్టాండ్ ఆవరణలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా పెట్రోల్ బంకు నిర్మాణం చేపడుతున్నారని దమ్మపేట బస్టాండ్ పరిరక్షణ కమిటీ సభ్యులు గత కొన్ని రోజుల నుండి అక్రమంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకును నిలిపివేయాలని రిలే నిరాహార దీక్షలు చేయడం అందరికీ తెలిసిన విషయమే. ఇట్టి విషయంపై శనివారం బస్టాండ్ పరిరక్షణ కమిటీ పెట్రోల్ బంకు నిర్మాణం నిలిపివేయాలని స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డి కి వినతిపత్రం అందించచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామసభ తీర్మానం లేకుండా పెట్రోల్ బంకు నిర్మాణం ఎలా చేపట్టారని, మీరు నిర్మించే పెట్రోల్ బంకు వల్ల ఎవరికి ఉపయోగకరమని గత నాలుగు కాలం నుండి బస్టాండ్ ప్రాంగణ ఆదాయం సుమారు 60000 నుండి 70000 వరకు ఉన్న కూడా దానిని నిర్వీర్యం చేసి కోట్ల విలువచేసే స్థలాన్ని కబ్జా చేసే విధంగాకొందరు గుత్తేదారులకు షాపింగ్ కాంప్లెక్స్ కట్టే ఆలోచనలో కూడా ఉన్నట్లు తెలిసింది.

### పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్

## విడుదల చేయాలి




**ఖమ్మం,జులై 19(నినాదం):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం ఉమెన్స్ కాలేజీ నుండి కాల్వ ఒడ్డు వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా %ాణూఖ% ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి %+%. మస్తాన్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఉద్యమిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ లేక విద్యార్థులు అరిగోస పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా వెంటనే పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా విద్యార్థులకు ఒరిగింది శూన్యమన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి జిల్లాకు సంబంధించిన వారు ఉన్న విద్యార్థులకు చిల్లి గవ్వ ఇవ్వలేదన్నారు. ఆంధ్ర ప్రాంత నాయకుడు విగ్రహాలకు, అందాల పోటీలకు తమ పార్టీ ప్రజా ప్రతినిధుల కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు ఇస్తూ విద్యార్థులను పట్టించుకోకపోవడం విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న బాధ్యత తెలియజేసిందన్నారు. టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ లేక విద్యారంగం నాశనం అవుతుందన్నారు. పేద విద్యార్థులకు చదువులు చెప్పేవారు కరువయ్యారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాలను గెస్ట్ లెక్చరర్లను కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి కానీ ఈ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి ఉండి విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ఉండటం చాలా చుట్టు చోటు తక్షణ విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యను పరిష్కరించిన యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే లక్ష్యం



**వైరా,జూలై 19(నినాదం న్యూస్):**మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. వైరా వ్యవసాయ మార్కెట్ నందు ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. వైరా నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన భీమ భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డులు, రేషన్ బియ్యం, వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రములో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని , ఏ పథకమైన మహాలక్ష్మిల చేతుల్లోనే అని ఆయన అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి కల్పించే విధంగా వారిని కోటేశ్వరరావు చేయాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు రుణాలు ఇస్తూ వారిని వ్యాపారవేత్తలుగా చేయాలని ఉద్దేశంతో అనేక వ్యాపారాలను మెప్మాలు ఐకేపీల ద్వారా డ్వాక్రా సంఘాలను అభివృద్ధి చేసే వారి యొక్క పురోగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మీ అందరి అభివృద్ధి కోసం వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మీ అందరికీ అండదండలుగా ఉంటానని అక్క చెల్లెమ్మలకు హామీ ఇస్తున్నానన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలకు పెట్రోల్ బంకులు స్వయం ఉపాధి యూనిట్లు అందించే వారి యొక్క ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం దోహదపడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళ శక్తి పథకంలో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తారని ఆయన అన్నారు. మహిళలందరూ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు గారు, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నాయుడు సత్యనారాయణ, వైరా, కొణిజర్ల సొసైటీ చైర్మన్లు బొర్రా రాజశేఖర్, చెరుమల్లి రవి, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఎస్ ఓ శైలజ, పిడి, మెప్మా సంఘాలు, అదే విధంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి గారు, కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు గారు, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు గారు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ గారు, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ గారు, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ గారు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాథ్ గారు, కొణిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు గారు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బొళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, పమ్మి అశోక్, కోసూరి శ్రీను, పణితి శ్రీను, పల్లపు కొండలు, దర్నా రాజశేఖర్, శీలం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారుల తీరుపై ఆగ్రహం



స్థానిక ఎంపీడీవో కు ఫిర్యాదు చేస్తున్న అక్షరమైన సంఘం దృశ్యం

**మణుగూరు జూలై 19 (నినాదం న్యూస్):** మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీలో సీజనల్ వ్యాధులు పట్ల పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై రేణుక చౌదరి మహిళా సంఘం తీవ్ర ఆగ్రహం చేశారు. శనివారం పత్రికలవారికి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపిస్తూ...... రాజీవ్ గాంధీ నగర్ లో రేషన్ షాప్ పక్కన ఖాళీగా ఉన్న స్థలంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి వర్షాకాలం మురుగునీరు కాలువ ద్వారా బయటికి వెళ్లే మార్గం లేక వ్యర్థ పదార్థాలతో నిండి ఉంది. ఈ వీధిలో చెత్తాచెదారం పేర్కొని పోయి పందులు కుక్కలు రోతలు చేసి దుర్వాసన వెదజల్లుతున్న పంచాయతీ అధికారులు స్పందించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీని మూలంగా ఈగలు దోమలు బెడద ఎక్కువగా ఉందని దీంతో అనేక మంది జ్వరాలను బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో చిత్తడి చిత్తడిగా ఉన్న బురద చెత్తాచెదారం మధ్యలో సర్పాలు క్రిమి కీటకాలు విపరీతంగా పెరిగిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఇదే విషయంపై స్థానిక తహసీల్దారికి, ఎంపీడీవో శ్రీనివాస్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక అధికారులు స్పందించకపోతే భద్రాచలం ఐటిడిపిఓకి జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవోకు అందించిన ఫిర్యాదు లో పొందుపరిచారు. ములుగు నీరు కాలువలు స్తంభించిపోయాయని దీని మూలంగా దోమలు ఈగలు విపరీతంగా పెరిగిపోయాయని ఫలితంగా చాలా మంది జ్వరాలను బారిన పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక చౌదరి అక్షర మహిళ అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా, పోరి శ్యామల, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య జనరల్ సెక్రెటరీ రెడ్డి బోయిన రేణుక, దేరంగుల సుజాత పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ పింగళి మాధవరావు, మహమ్మద్ నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి , కొప్పుల చంద్రశేఖర్



**ఖమ్మం:,జులై 19(నినాదం):** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 26 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులు మంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికపల్లి శ్రీను, కాంపాటి వెంకన్న, ఎయిర్ టెల్ నరసింహారావు, షేక్. మాజీద్, మెండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ శ్రీకృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, శ్రీ కృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు నర్సింహులు, కోశాధికారి చంద్ర శేఖర్, సంయుక్త కార్యదర్శి చిరంజీవి, బి.కురుమూర్తి, ఎన్.నరేందర్ నాయుడు, పి.నందు, బి.చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేశం, శేఖర్, శ్రీహరి గౌడ్, ప్రభాకర్, సుబ్రమణ్యం, అంజనేయులు, రాజు రెడ్డి, రాధాకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అతి భారీ వర్షం

**తార్నాక లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటీ మేయర్**



**హైదరాబాద్, జూలై 19 (నినాదం) :** నగరంలో కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాక డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. వర్షం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలుచోట్ల డ్రైనేజ్ నాళాల వద్ద భారీగా నీరు నిలిచిపోవడం, హైడ్రా, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలతో సమన్వయం చేసి, తక్షణమే స్పందించాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు స్పందిస్తూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షం ప్రారంభమైన వెంటనే రోడ్లపై ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రైన్లలో బ్లాకేజీని పరిశీలించి తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. తగిన యంత్రసామగ్రితో సమర్థంగా పనిచేయాలన్నారు.




**UNITY Small Finance Bank Limited**

కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, శాంతాక్రూజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. [illegible]

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు & రుణ ఖాతా సంఖ్య | డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం |
|---|---|
| 1. బోడ శ్రీకాంత్ గౌరెల్ల ఫామ్ 2. బోడ శ్రీకాంత్ 3. బోడ జబీ రుణ ఖాతా నెం. USFBWARLOAN000005011399, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 15.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.04.2025, బకాయి మొత్తం: 09/04/2025 నాటికి రూ.10,41,740.04/- (రూపాయలు [illegible] మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని వరంగల్ జిల్లా, నర్సంపేట్, చెన్నారావుపేట మండలం, గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 652.5 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 307.63 చ.గ.ల లేదా 257.21 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 3-189/5 వార్డు నెం.6లోని ఖాళీ ప్రదేశముతో ఆర్‌సిసి రూఫ్ గృహం గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): [illegible] పశ్చిమం: గ్రామపంచాయతీ రోడ్, ఉత్తరం: బోడ కిషన్ యొక్క ఇల్లు, దక్షిణం: బోడ భాగ్యమ్మ ఇల్లు. | |
| 1. ఎర్రమ దైరీ ఫామ్ 2. భుక్య దయాకర్ 3. భుక్య ఎల్లమ్మ 4. భుక్య సుధాకర్ రుణ ఖాతా నెం. USFB-WARMSME000000567, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 15.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 10/04/2025, బకాయి మొత్తం: 09/04/2025 నాటికి రూ.5,50,006.18/- (రూపాయలు [illegible] మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నర్సంపేట్ పరిధిలోని వరంగల్ జిల్లా, నర్సంపేట్, చెన్నారావుపేట, [illegible] గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 6-205 గల 372.83 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో 256.66 చ.గ.ల విస్తీర్ణము గల భూమి స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: భుక్య బాలు సింగ్ ఇల్లు. పశ్చిమం: జి.పి. రోడ్. ఉత్తరం: భుక్య మంగీలాల్ ఖాళీ భూమి, దక్షిణం: భుక్య హరిలాల్ ఇల్లు. | |
| 1. కెసిఆర్ ఫ్రూట్స్ షాప్, 2. మొహమ్మద్ మోహిన్ అలీ 3. మొహమ్మద్ హుస్సేన్ 4. ఫాతిమా బీగం రుణ ఖాతా నెం. USFB-HYDLOAN000005008989, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 15.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.04.2025, బకాయి మొత్తం: 09/04/2025 నాటికి రూ. 18,41,609.06/- (రూపాయలు [illegible] మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా తూప్రాన్, జెడ్.పి. మెదక్, ఎం.పి. తూప్రాన్, తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, తూప్రాన్ గ్రామం వద్ద ఉన్న 873.0 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఖాళీ నెం.7లో కవర్ చేయబడి ఉండి, 81.10 చ.మీ.లకు సమానమైన లేదా 97.0 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 7-47 గల టిన్ రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: జి.పి.రోడ్, దక్షిణం: జగం గోవింద్ ఇల్లు, తూర్పు: శేక్ సంధి, పశ్చిమం: ఎండి అబ్బాస్ అలీ ఇల్లు. | |
| 1. లక్ష్మీకాంత్ కిరాణా జనరల్ స్టోర్ 2. ఎన్‌కి. ఖజ్జల్ అలీ 3. షాబాజ్ బేగం రుణ ఖాతా నెం. CFSLHYD-LOAN000005001919, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 09.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.04.2025, బకాయి మొత్తం: 09/04/2025 నాటికి రూ. 9,35,086.38/- (రూపాయలు [illegible] మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి గ్రామ శివారు [illegible] వద్ద ఉన్న ఖాళీ నెం.15, వార్డు నెం.8లోని 450 చ.అ.ల ఆర్‌సిసి కట్టుబడి ప్రదేశముతో 50.0 చ.గ.ల విస్తీర్ణములో సర్వే నెం. 134/20బి ఖాళీ నెం. ఏ, నెం. 1739/2 (భాగము) గల ప్లాట్‌లోని ఇల్లు గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం. 1739/2 (భాగం), ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 1739/2 (భాగం). | |
| 1. మహాలక్ష్మి కలలు మరియు రెడీమేడ్ వసూలు 2. చెన్నై రాఘవ 3. చెన్నై శివాజీ రుణ ఖాతా నెం.: USFBHYD-LOAN000005014078, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 10.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 08.03.2025, బకాయి మొత్తం: తేదీ: 06.03.2025 నాటికి రూ. 21,20,427.10/- (రూపాయలు [illegible] మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని రంగారెడ్డి జిల్లా, దండుమైలారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం, దండుమైలారం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.87లోని 168.05 చ.మీ.లకు సమానమైన 201 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్ నెం. 669 (తూర్పు భాగం) (అసెస్మెంట్ నెం. 321008800192) యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 670 యొక్క భాగం. దక్షిణం: 40' వెడల్పు రోడ్డు. తూర్పు: 33' వెడల్పు రోడ్డు. పశ్చిమం: ప్లాట్ నెం. 669 యొక్క భాగం. | |
| 1. గీతా మెన్స్ బ్యూటీ పార్లర్ 2. రాధికాంత్ భూబంది 3. రాధికాంత్ చంద్రమౌళి రుణ ఖాతా నెం.: USFBWAR-LOAN000005012191, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 09.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 05.02.2025, బకాయి మొత్తం: 03.02.2025 నాటికి రూ. 11,36,178/- (రూపాయలు [illegible] మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్.ఓ) అధికార పరిధిలోని హనుమకొండ సిటీ, పోచమ్మకుంట వద్ద ఉన్న 216.00 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో కవర్ చేయబడి ఉండి 97.63 చ.మీ.లకు సమానమైన 116.77 చ.గ.ల విస్తీర్ణము గల లస్కర్ సింగం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 72లో జిడబ్ల్యుఎంసి ఇం.నెం. 5-11-1071/1 గల ఖాళీ ప్రదేశముతో నివాస గృహం యొక్క స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: సి.సి. రోడ్, పశ్చిమం: చంద్రమౌళి యొక్క ఇల్లు, ఉత్తరం : ఐలయ్య యొక్క ఇల్లు, దక్షిణం : లింగయ్య గృహం. | |
| 1. రాజు ఎలక్ట్రీషియన్ వర్క్ 2. బి రాజు 3. బద్దెట్ అంజమ్మ రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005002278, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 10.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 08.03.2025, బకాయి మొత్తం: 06.03.2025 నాటికి రూ.14,44,781.50/- (రూపాయలు పద్నాలుగు లక్షల నలభై నాలుగు వేల ఏడు వందల ఎనభై ఒకటి మరియు పైసలు యాభై మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: తెలంగాణ- 501505, రంగారెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తరమతిపేట్ గ్రామం, ఇం.నెం. 3-57 గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు: (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: రోడ్ పశ్చిమం: బి భవానీ యొక్క ఖాళీ భూమి, ఉత్తరం: బి నరసింహ యొక్క ఖాళీ భూమి, దక్షిణం: రోడ్. | |
| 1. శ్రీ కృష్ణ అర్జున ట్రాన్స్‌పోర్ట్ అండ్ ట్రావెల్ సర్వీసెస్, 2. గుజ్జంటి విజయ్ కుమార్ 3. గుజ్జంటి గీత రుణ ఖాతా నెం.: USFBHYD-LOAN000005014717, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 14.07.2025 | డిమాండ్ నోటీసు తేది: 15.04.2025, బకాయి మొత్తం: 09/04/2025 నాటికి రూ.52,71,055.22/- (రూపాయలు యాభై రెండు లక్షల డెబ్బై ఒక వేల యాభై ఐదు మరియు పైసలు ఇరవై రెండు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, సంగారెడ్డి వద్ద జెడ్‌పిపి, పటాన్‌చెరు వద్ద ఎంపిపి, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి పటాన్‌చెరు క్రింద, పటాన్‌చెరు టౌన్ మరియు మండలంతో కవర్ చేయబడిన రూఫ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 396 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 113.16 చ.మీ.లకు సమానమైన 135.37 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 3-13 (పిటిఐఎన్ నెం. 1131200752) గల గృహం యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 17' వెడల్పు రోడ్డు. దక్షిణం: ఇల్లు నెం.13-14. తూర్పు: 30' వెడల్పు రోడ్డు. పశ్చిమం: ఇల్లు నం.13-12/3. | |
| 1. శ్రీ కృష్ణ డైరీ ఫార్మ్ 2. బాలగోని కేతమ్మ 3. బాలగోని కృష్ణ యాదవ్ రుణ ఖాతా నెం.: CFSLHYDLOAN000005002311, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 09.07.2025 | డిమాండ్ నోటీస్ తేదీ: 15.04.2025, బకాయి మొత్తం: 09.04.2025 నాటికి రూ. 9,81,882.32/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల ఎనభై రెండు మరియు పైసలు ముప్పై రెండు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద, ఉప్పల్ గ్రామం, భరత్ నగర్, గ్రామకంఠం వద్ద ఉన్న 650 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 120 చ.గ.లు లేదా 100.32 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 2-6-91 భాగము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: శ్రీ ఇ. నరసింహ ఇల్లు, పశ్చిమం: ఇంటి నం. 2-6-91లోని భాగం, ఉత్తరం: శ్రీ ఎ. పాపి రెడ్డి యొక్క ఇల్లు, దక్షిణం: 10' వెడల్పు రోడ్డు. | |
| 1. శ్రీ శ్రీ సేవాలాల్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ 2. ముదవత్ చందు 3. ముదవత్ లాలు 4. ముదవత్ రూపలి రుణ ఖాతా నెం.: USF-BHYDLOAN000005014025, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 15.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 15.04.2025 బకాయి మొత్తం: 09/04/2025 నాటికి రూ. 15,72,490.12/- (రూపాయలు పదిహేను లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల తొంభై మరియు పైసలు పన్నెండు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, వెంకటాపూర్ తాండ గ్రామ పంచాయతీ మరియు పడకల్ రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న ఎ.సి.సి. 675.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశము కలిగిన 553.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి, ఇం.నెం. 15-96 (పిటిఐఎన్ నెం.328175801402) గల గృహం యావదాస్తి. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ఎం. మేఘ్యా ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు రోడ్డు: పశ్చిమం: గోబ్యా ఇల్లు. | |
| 1. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్స్ 2. బోడ లక్ష్మి 3. బోడ సోనీ, 4. బోడ సాగర్ రుణ ఖాతా నెం.: USFBWAR-LOAN000005012510, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 10.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.02.2025 బకాయి మొత్తం: తేది: 03.02.2025 నాటికి రూ. 10,37,204.32/- (రూపాయలు పది లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల నాలుగు మరియు పైసలు ముప్పై రెండు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: జాయింట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నర్సంపేట్ అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో వరంగల్ జిల్లా, చెన్నరావుపేట మండలం, చెరువుకొమ్ముతాండ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 587.12 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 624.44 చ.గ.లు లేదా 522.10 చ.మీ.ల విస్తీర్ణము గల వార్డు నెం.6లోని ఇం.నెం. 6-27 గల ఖాళీ ప్రదేశముతో ఎం.జి.టి. రూఫ్ గృహం గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: బొడ్డ బద్దు నాయక్ యొక్క ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, పశ్చిమం: గరంపంచాయితి రోడ్ ఉత్తరం: బోడ సాగర్ నాయక్ యొక్క ఇల్లు మరియు ఓపెన్ ప్లేస్, దక్షిణం: గ్రామపంచాయితి రోడ్. | |
| 1. శ్రీనివాసులు డైరీ ఫామ్ 2. సి శ్రీనివాసులు 3. ఎస్ ప్రసన్న రుణ ఖాతా నెం.: USFBHYDLOAN000005011913, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 15.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 15.04.2025. బకాయి మొత్తం: 09/04/2025 నాటికి రూ.25,64,216/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల పదహారు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కడ్తల్ మండలం, రావిచెడ్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 592/లోని 200 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.18 స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: 20-0" వెడల్పు రోడ్. దక్షిణం: ప్లాట్ నెం.19, తూర్పు: రవిచేడ్ గ్రామ సరిహద్దు, పశ్చిమం: 20'-0" వెడల్పు రోడ్డు. | |
| 1. అల్ మార్స్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ 2. మొహమ్మద్ అఖీల్ అహ్మద్ 3. ఫర్హీన్ ఫర్హీన్ రుణ ఖాతా నెం.: USFBHYD-LOAN000005006746, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 08.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.04.2025. బకాయి మొత్తం: తేది: 09.04.2025 నాటికి రూ.79,09,190.67/- (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల తొమ్మిది వేల నూట తొంభై మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: టి.ఎస్., హైదరాబాద్, షేక్‌పేట్, సమత కాలనీ వద్ద ఉన్న 168.00 చ.మీ.లకు సమానమైన లేదా 200 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.122లోని మున్సిపల్ నెం.8-1-40/ఏ/122/1, (పిటిఐఎన్ నెం.1100864998) గల ఇల్లు యావదాస్తి.సరిహద్దులు:- సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం.121లో పొరుగువారి ఇల్లు. దక్షిణం: ప్లాట్ నెం.122/1లో పొరుగువారి ఇల్లు. తూర్పు: రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం.127లో పొరుగువారి ఇల్లు. | |
| 1. పూజిత క్లాత్ స్టోర్ అండ్ టైలరింగ్ 2.. భూదతి బేబీ 3. భూదతి సుబ్బారావు రుణ ఖాతా నెం.: USFBWAR-LOAN000005009995, స్వాధీనత రకం & తేదీ: లాంఛనప్రాయ స్వాధీనత & తేదీ: 11.07.2025 | డిమాండ్ నోటీసు తేదీ 05.02.2025, బకాయి మొత్తం: 03/02/2025 నాటికి రూ.36,71,159.14/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల డెబ్బై ఒక వేల నూట యాభై తొమ్మిది మరియు పైసలు పద్నాలుగు మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు. |
| తనఖా పెట్టిన ఆస్తులు/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: జిల్లా రిజిస్ట్రార్ ములుగు, సబ్ రిజిస్ట్రార్ ములుగు కార్యాలయ పరిధిలోని ములుగు జిల్లా మరియు గోవిందరావుపేట మండలం, పసరనగరం గ్రామం వద్ద ఉన్న 842.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి ఇం.నెం. 3-26/1 గల 228.72 చ.గ.ల విస్తీర్ణము గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): ఉత్తరం: బి.సందీప్ ఇల్లు, దక్షిణం: పి సాంబ శివరావు ఇల్లు. తూర్పు: సి.సి. రోడ్. పశ్చిమం: రోడ్ (మేదారం వరకు). | |

తేదీ: 20/07/2025. ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి- యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా డీడబ్ల్యూఓ మల్లీశ్వరి**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా, స్త్రీ, శిశు వయోవృద్ధుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి అన్నారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఆదేశాల మేరకు శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ పథకాల పై విద్యార్థులకు వన్ డే వర్క్ షాప్ ఫ్లాగ్స్ షిఫ్ స్కీమ్స్ ప్రోగ్రాం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలపై అవగాహన ఉంటే ఉపాధి అవకాశాలతో పాటు జీవనోపాధికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మేరా యువ భారత్ సూపరింటెండెంట్ దేవి లాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకుంటే నేటి యువతకు ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని తెలిపారు. వరంగల్ జిల్లా నేషనల్ యూత్ అవార్డు మండల పరిషత్ రాములు విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన సదస్సు ద్వారా ముద్ర యోజన పీఎంఈజీపి, ఉపాధి హామీ సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలపై వివరిస్తూ అవగాహన కల్పించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ రమణ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిడిపిఓ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు రామచంద్ర, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల పండుగ సంబురాలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 19 (నినాదం) :** సూర్యాపేట పట్టణంలోని ఎస్ఎల్ కే పాఠశాలలో బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశెట్టి శ్రీలక్ష్మి మాట్లాడుతూ బోనాల పండుగ ప్రకృతి వ్యవసాయానికి సంబంధించినదని ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు పోతరాజు వేషంలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకై కార్డన్ సెర్చ్

**డీఎస్పీ శ్రీధర్ రెడ్డి**



**కోదాడ,జూలై 19(నినాదం):** శాంతి భద్రతల పరిరక్షణకై కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి సార్జింగ్ పేట లో కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో నివాసాలు,వాహనాలు, దుకాణాలు పోలీసులు పరిశీలించారు. సరైన అనుమతి పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు 4 ఆటోలను సీజ్ చేశారు. అనంతరం ప్రభుత్వ స్కూల్ లో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం ఏర్పాటు చేసి డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు కోదాడ డివిజన్ నందు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలని పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువై నేరాలను అరికట్టడం పోలీసుల ఉద్దేశ్యం అన్నారు. గొడవలు పడి జీవితం జైలు పాలు చేసుకోవద్దన్నారు. యువత గ్రూపులుగా ఏర్పడి వివాదాలు పెట్టుకుని దాడులు చేసుకుని కేసుల్లో చిక్కుకోవద్దని సమస్యలు ఉంటే పోలీసులను ఆశ్రయించాలి,చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. పట్టణ సీఐ శివశంకర్ ఎస్ఐ లు సుధీర్ కుమార్, హనుమా నాయక్, ఏఎస్ఎలు ఖయ్యూం, సి.ఎస్.రావు, 30 మంది సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

## సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో
# ఘనంగా బోనాల పండుగ

**ఆకట్టుకున్న విద్యార్థుల నాట్య ప్రదర్శనలు**



**చేవెళ్ల జులై 19(నినాదం):** చెవెళ్లలోని శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ లో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ లాంఛనాలతో బోనాలను అలంకరించి, రంగురంగుల వస్త్రాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత నాట్య ప్రదర్శనలు, బోనాల ఊరేగింపు, నాటిక, జానపద గీతాలు వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు బోనాలను తయారుచేసి అమ్మవారి ఆశీర్వాదాలను కోరుకున్నారు. ఈ సంబరాలలో విద్యార్థులు పోతురాజులుగా వేషధారణ చేసి విశేష ఆకర్షణగా నిలిచారు. ఈ సంబరాల ద్వారా పిల్లలకు తెలుగు జానపద సంప్రదాయాలపై అవగాహన కలుగుతోంది అని భవిష్యత్తు తరాలకు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని అందించడమే మా లక్ష్యం అని పాఠశాల ప్రిన్సిపాల్ డా.అరుణ్ మోని, స్నేహలత అన్నారు. ఈ ఉత్సవాలలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్**




**నల్గొండ ప్రతినిధి జులై 19 (నినాదం) :** రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ అన్నారు. శనివారం ఆయన నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండనియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, అలాంటిది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇస్తున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని అన్నారు. రేషన్ కార్డులు రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని చెప్పారు. కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు . సన్న బియ్యం దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు రాని వారందరూ రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా నల్గొండ నియోజకవర్గంలో శనివారం వరకు 10,001 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. అంతేకాక 12733 మందిని రేషన్ కార్డులలో నమోదు చేయడం జరిగింది. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం కింద 204 మందికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనమహోత్సవం కింద ఎమ్మెల్సీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆర్డీవో, సిబ్బందితో సహా ఆర్ డి ఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ నాటికి నగరికల్ నూతన ఏరియా హాస్పిటల్ నిర్మాణాన్నిపూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి, జులై19 (నినాదం ) :** నవంబర్ నాటికి నకిరేకల్ నూతన ఏరియా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేసి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు .శనివారం ఆమె నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు . కాంట్రాక్టర్, వైద్యాధికారి శోభారాణి తో మాట్లాడుతూ త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ,నవంబర్ లోగా నిర్మాణం పూర్తయితే నవంబర్ నుండి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రస్తుత ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, అనస్తీసియా డాక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బైక్‌ని ఢీ కొట్టిన ఇసుక లారీ

**వ్యక్తికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం వ్యవసాయ శాఖ మార్కెట్ సమీపంలో శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని శంకరంపల్లి గ్రామానికి చెందిన పోత రమేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కాటారం వైపు వెళ్తుండగా వెనక నుండి ఇసుక లారీ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో రమేష్ అదుపు తప్పి లారీ వెనక టైర్ కింద పడ్డాడు. ఈ ఘటనలో రమేష్ కాలు పూర్తిగా విరిగి నుజ్జు నుజ్జయ్యింది. రోడ్డుపై కొట్టుమిట్టాడుతుండగా వాహనదారులు గమనించి వెంటనే 108 కు సమాచారం ఇచ్చారు. దీంతో రమేష్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి తెలియాల్సి ఉంది.

# అంబరాన్నంటిన బోనాల సంబురాలు

**మల్లాపూర్, జులై 19 (నినాదం) :** తెలంగాణ ప్రతికైన బోనాల పండుగ మల్లాపూర్ మండలం లోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నప్పటి నుంచి సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోనీ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పేర్కొన్నారు. కొత్త దాంరాజ్ పల్లి పాఠశాలలో శనివారం చిన్నారులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల పండగ నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారు, పోతరాజు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజయ్య, గంగాధర్, పరమేశ్వర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మాయమవుతున్న మానవ విలువలు !




మాయమవుతున్నదమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అత్యాచారాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అత్యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తున్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఇంటర్‌కు వెళ్లిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లి హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు..; భర్తలను చంపే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజులో చంపేవాళ్లు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నతమ్ముళ్లమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్న చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కిడతేరు స్తున్నారు. ఇక అత్యాచార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతురు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహత్య చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కత్తాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారనీ వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతు న్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థి నులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు-అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణ శిక్షలకు సైతం వెనకాడరాదు. మన కుటుంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

ఎడిటోరియల్

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

**ఐసిఎఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ**
**ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్**
**రానున్న మూడేళ్లలో ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం**
**అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం**
**రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు**
**ఐసిఎఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ్**




**గుంటూరు, (నినాదం):** ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఏ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఏ ప్రాధాన్యత తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ-హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప....

రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్య జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు-రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభి వృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు. నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సీఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిర్ణయించని వారిని మెల్లొల్లండి, దేశాన్ని మెల్లొల్లండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థను నిర్మించే గుండెకాయ. సీఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి



భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. మా కుటుంబ వ్యాపారాల్లో సీఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించ బడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని సూచించారు. భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం అనీ, ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ- వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఏలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఏ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌం-టె-ంట్లు- గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు ఈఆలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటు-తున్నారు. సిఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం అన్నారు. సిఏ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుందన్నారు. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు- సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు- కీలకపాత్ర వహించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎస్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

## పదేళ్లు దోపిడీ చేసిన వారికి మాట్లాడే హక్కు లేదు

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**



**హనుమకొండ,(నినాదం):** బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటీఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్దిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతా నని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు.పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్..కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్‌ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముం దు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొ చ్చారు. బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చ రించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపిం చారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాం హౌస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.

# మోడీ ఛరిష్మాతోనే బిజెపికి మహర్దశ

## 2047 వరకు మోడీయే ప్రధానిగా ఉండాలి: బిజెపి ఎంపి నిశికాంత్ దూబే



**న్యూఢిల్లీ,(నినాదం):** ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మాతోనే బిజెపికి ప్రజలు ఓట్లు వేస్తున్నారని బిజెపి ఎంపి నిశికాంత్ దూబే పేర్కొన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత బిజెపి ముఖ చిత్రం మారిపోయిందని ప్రశంసించారు. వరుసగా మూడు సార్లు లోక్ సభ ఎన్నికలలో, అనేక రాష్ట్రాల్లో మోడీ నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తోందని కొనియాడారు. బిజెపిలో మోడీ లేకుంటే లోక్ సభ ఎన్నికలలో 150 సీట్లు గెలుచుకోవడం కష్టం అని దూబే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి లేని రాష్ట్రాలలో కూడా ఈ రోజు పాలన కొనసాగడానికి కారణం మోడీనేనని మెచ్చుకున్నారు. 75 ఏళ్ల తరువాత బిజెపి నేతలు పదవీ విరమణ చేస్తారనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై నిశికాంత్ స్పందించారు. మోడీ శరీరం సహకరించినం తవరకు, అంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతే.. మోడీ లక్ష్యమని గుర్తు చేశారు. ఆ లక్ష్యం చేరేవరకు మోడీ అవసరం భారత్ కు ఉందన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత పేదల్లో ఎక్కువ మందికి బిజెపిపై నమ్మకం ఏర్పడిందని, తమ పార్టీ నచ్చినవాళ్లు కూడా ఉన్నారని, అందరికీ నచ్చాలని ఏమీ లేదన్నారు. మోడీ లేకపోతే బిజెపి బలంగా ఉండేది కాదని తాను కార్యకర్తగా నమ్ముతున్నానని దూబే కుండబద్దలు కొట్టారు.

## జగన్ మాట తీరు మార్చుకోవాలి

**అజ్ఞానరహితంగా మాట్లాడితే సహించం**
**బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఘాటు హెచ్చరిక**



**రాజమండ్రి,(నినాదం):** వైకాపా అధినేత జగన్ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని.. లేకపోతే తాము తగిన సమాధానం చెబుతామని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు హెచ్చరించారు. ఏపీలో తాము మళ్లీ అధికారంలోకి వస్తాం.. అధికారుల అంతం చూస్తామంటూ జగన్ అజ్ఞానరహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను జగన్ ఏమీ చేయలేరని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైలుకి వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవా(శనివారం) రాజమండ్రిలోని బీజేపీ కార్యాలయంలో సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులకు ఆరోగ్యాలు పాడైపోయాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.420కి నెయ్యి కొని తిరుపతిలో లడ్డూ తయారు చేశారని సోము వీర్రాజు ఆరోపించారు. అధికారంలోకి జగన్ మళ్లీ వస్తే నెయ్యి రూ.320కి కొంటారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనలోని వైఫల్యాలనే తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు జైలుకి వెళ్తున్నారో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వైసీపీ పరిపాలన లోని లోపాలు ఆ పార్టీ నేతలకి అర్థం కావటం లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేయించారో.. ఒకసారి రికార్డులు వెనక్కి తీయిస్తే వారు చేసిన అరాచకాలు బయటపడుతాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రతిపక్ష నేతగా కూటమి ప్రభుత్వాన్ని బెదిరిస్తే ప్రజలు మిమ్మల్ని నమ్మరని.. మళ్లీ మీరు అధికారంలోకి రావడం కళే అని విమర్శించారు సోము వీర్రాజు.2029లో కూడా మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుందని సోము వీర్రాజు జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గొయ్యి కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నించారు. జగన్ పాలనలో రమ్మీలు ఆడించారని ఆరోపించారు. గతంలో తనను గుడివాడ కూడా వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. తనకు రామతీర్థం నుంచి కపిలం తీర్థం వెళ్లటానికి కూడా జగన్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. అప్పులు చేయటం జగన్‌కే బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో అప్పటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రోజూ ఢిల్లీలో ఎందుకు ఉండేవారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్న గౌరవమే తెలంగాణపైనా ఉందని స్పష్టం చేశారు. ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

**ఒక తీపి అనుభూతికి అంకితమైన దినోత్సవం**

# జాతీయ ఐస్‌క్రీమ్ దినం

వేసవి ఎండల్లో చల్లదనం కోరుకునే ప్రతి మనిషి హృదయంలో ఒకే ఒక్క మధురమైన ఆలోచన మెల్లగా ప్రవేశిస్తుంది ు ఐస్‌క్రీమ్. అది కేవలం రుచి కాదు%ౌ% ఒక జ్ఞాపకం, ఒక చిరునవ్వు, ఒక తీపి అనుభూతి. చిన్నారుల కళ్లు మెరిపించే తీయదనం, యువత మధ్య మైత్రిని పెంపొందించే ఆహ్లాదకరమైన సందర్భం, కుటుంబాలలో ఒక అప్రతిమ బంధాన్ని నిర్మించే ఉత్సాహాన్నీ ఇది కలిగిస్తుంది. ఈ విశిష్టతకు గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై మూడవ ఆదివారం జాతీయ ఐస్‌క్రీమ్ దినోత్సవం ఘనంగా నిర్వహించ బడుతోంది. ఈ సంవత్సరం అది జూలై 20, 2025 న జరుపు కుంటున్నారు.

ఐస్‌క్రీమ్ చరిత్రకు మనం గమనించే ప్రతి అడుగు విశేషమైనదే. క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దం నుంచే చైనాలో మంచుతో కలిపిన పండ్ల రసాన్ని ఆస్వాదించే సాంప్రదాయం ఉందని చరిత్ర చెబుతుంది. రోమన్ సామ్రాజ్యం లోనూ, పర్షియన్ రాజరికంలోనూ మంచుతో తీపి పదార్థాలను ఉపయోగించే వారట. అయితే ఆధునిక ఐస్‌క్రీమ్‌కు శాస్త్రీయ రూపం 16వ శతాబ్దం ఇటలీ నుంచే ఆవిర్భవించింది. చైనా నుంచి వచ్చిన తయారీ పద్ధతులను మార్కో పోలో ఇటలీకి పరిచయం చేశాడు. అక్కడి నుండి ఐస్‌క్రీమ్ రుచులు ఫ్రాన్స్, ఇంగ్లండ్ మీదుగా 18వ శతాబ్దంలో అమెరికా భూభాగంలోకి అడుగు పెట్టాయి.

అమెరికాలో మొదటిసారిగా 1744లో ఐస్‌క్రీమ్ ప్రస్తావన లభించింది. 1790 నాటికి జార్జ్ వాషింగ్టన్ విందుల్లో దీన్ని ఉపయోగించాడన్న ఆధారాలు ఉన్నాయి. అయితే 1851లో జాకబ్ ఫస్సెల్ అనే వ్యాపారి వాణిజ్య పరంగా ఐస్‌క్రీమ్ తయారీ ప్రారంభించడంతో ఇది సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చింది. అప్పటివరకు రాజ కుటుంబాలకు మాత్రమే పరిమితమైన ఈ తీయదనం, ప్రజల జీవితాల్లో ఒక భాగంగా మారిపోయింది. ఈ నేపథ్యంతో, 1984లో అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రేగన్ జూలై మాసాన్ని "నేషనల్ ఐస్‌క్రీమ్ మంత్"గా ప్రకటించడమే కాదు, జూలై మూడవ ఆదివారం రోజున "నేషనల్ ఐస్‌క్రీమ్ డే"గా అధికారికంగా గుర్తింపు ఇచ్చారు. ఐస్‌క్రీమ్‌ను అమెరికన్ ప్రజల జీవనశైలిలో భాగమైన "సాంస్కృతిక మధురత"గా అభివర్ణించారు. ప్రస్తుతం ఈ దినోత్సవాన్ని అమెరికాతో పాటు అనేక దేశాలలో, భారత దేశంలో కూడా ఎంతో ఉత్సాహంగా జరుపు కుంటున్నారు. ప్రముఖ బ్రాండ్లు ప్రత్యేక రుచులు, ఆఫర్లు, "బయ్ వన్ గెట్ వన్", "రూ.1 లో స్కూప్", "ఫ్లేవర్ సర్‌ప్రైజ్" వంటి ఆఫర్లతో వినియోగ దారులను ఆకర్షిస్తున్నాయి. సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్‌తో వేలాది మంది తమ అనుభవాలను పంచు కుంటున్నారు. ఇండియాలో ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2023 నాటికి భారత ఐస్‌క్రీమ్ మార్కెట్ ?6,200 కోట్లను దాటి పోయింది. 5,000కి పైగా బ్రాండ్లు ు అమూల్, మదర్ డైరీ, నాచురల్స్, క్రీమ్‌బెల్ల, హెవెన్స్, హావ్‌మోర్ వంటివి విస్తృత



స్థాయిలో వ్యాపారాన్ని చేస్తున్నారు. ఇప్పుడు ఐస్‌క్రీమ్‌ను కేవలం వేసవిలో కాకుండా, పండుగల, వేడుకల భాగంగా, లేదా రోజువారీ డెజర్ట్‌గా కూడా తీసు కుంటున్నారు. పుట్టిన రోజులు, పెళ్లిళ్లు, ఫ్యామిలీ గేదరింగ్స్, పబ్లిక్ ఈవెంట్స్ ు ఏ సందర్భమైనా ఐస్‌క్రీమ్ లేకుండా పూర్తికాలేదు. ఇది చిన్నపిల్లల ముచ్చట్లలో ఆవిరైపోయే ఓ మజిలీ, ప్రేమికుల మధ్య పంచుకునే మధురత, వృద్ధుల నోట గుర్తొచ్చే బాల్యానుభూతి. ఒక్క స్కూప్ చల్లదనం మనసు లోనూ ఒక వెచ్చదనాన్ని కలిగించ గలదు. ఈ దినోత్సవాన్ని ప్రత్యేకంగా చేయడానికి మనం ఇంట్లోనే ఐస్‌క్రీమ్ తయారు చేయవచ్చు. పిల్లలతో కలిసి తీయదనాన్ని సృష్టించడం ద్వారా వారి మనో వైకల్యాలనూ పెంపొందించవచ్చు. స్వచ్ఛమైన పదార్థాలతో తయారైన ఐస్‌క్రీమ్‌లు ఆరోగ్యకరమై ఉంటాయి. యువత ఈ రంగంలో నూతన వ్యాపార అవకాశాలను పరిశీలించవచ్చు. ఈ నేపథ్యంలో చెప్పదగ్గ విషయం ఒక్కటే ు ఐస్‌క్రీమ్ అనేది కేవలం తీపి పదార్థం కాదుబీ అది ఒక అనుభూతి, ఒక జీవనశైలి, ఒక బంధాన్ని, ఒక నవ్వును, ఒక జ్ఞాపకాన్ని కలిగించే మధురత. మన జీవితాల్లోని చిన్న ఆనందాలను గుర్తు చేస్తూ, వాటిని గౌరవించు కోవడం అనేది ఈ దినోత్సవం ద్వారా మనం నేర్చుకోవాల్సిన ముఖ్యమైన సందేశం. ఈ జూలై 20న ు మనం చిన్నపిల్లలా నవ్వుతూ, కుటుంబంతో కలిసి ఒక స్కూప్ ఐస్‌క్రీమ్ తింటూ ు జీవితాన్ని మళ్లీ ఒకసారి తీపిగా ఆస్వాదిద్దాం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్ 9440595494**

# చందమామ ఘన చరిత్రను ఆవిష్కరించాలి !

అమెరికాకు చెందిన నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) సాధించిన అద్భుత విజయ చరిత్రగా 20 జూలై 1969 నిలుస్తున్నది. ఇదే రోజు నాసా ప్రయోగించిన "అపోలో 11" అంతరిక్ష నౌకలో "నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్" చందమామ ఉపరితలంపై తొలి మానవ కాలు మోపడం జరిగింది. ఈ అపూర్వ ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 20 జూలై రోజున "అంతర్జాతీయ చందమామ దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ మూన్ డే" నిర్వహించాలని నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ చేసిన ప్రతిపాదనతో 1975 నుంచి పాటించడం కొనసాగుతున్నది. అపోలో 11 చంద్రుడి ఉపరితలంపై దిగిన ఆరు గంటల తర్వాత బయటకు వచ్చి చంద్రుడి ఉపరితలంపై కాలు మోపి రెండున్నర గంటల పాటు తిరుగుతూ అధ్యయనం చేయడం విశేషం. అదే అంతరిక్ష నౌకలో ఉన్న బజ్ ఆల్డ్రిన్ అనే వ్యోమగామి చందమామపై కాలు మోపిన రెండవ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు. వీరిరువురు కలిసి చంద్ర మండలంపై కలియ తిరుగుతూ, 47.5 పౌండ్ల పదార్థాలను పరిశోధనల నిమిత్తం సేకరించడం జరిగింది. అపోలో 11లో ప్రయాణించిన మూడో వ్యక్తి పైలెట్ మైఖేల్ కోలిన్స్ చంద్రమండలంపైకి దిగకుండా ఆ ఇరువురు వచ్చేంతవరకు నౌకలోనే వేచి ఉన్నారు. ఈ అంతరిక్ష అద్భుత ఘటనను అమెరికన్లు, ప్రపంచ మానవాళి తమ తమ టీవీల్లో చూసి ఆశ్చర్యచకితులు కావడం జరిగింది.

**నాటి ఓ చిన్న అడుగు, నేటి ఓ భారీ ముందడుగు:**

చందమామ ఉపరితలంపై ప్రథమ అడుగు వేసిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ వెంటనే మాట్లాడుతూ "నేడు మనిషి వేసిన ఓ చిన్న అడుగు, రేపటి తరం మానవాళికి భారీ ముందడుగు" అంటూ అభివర్ణించడం సముచితంగా ఉన్నది. 1969 - 72 మధ్య ఆరు అంతరిక్ష వ్యోమనౌకలు అపోలో 11తో పాటు అపోలో 12, 14, 15, 16, 17ల ద్వారా 12 మంది వ్యోమగాములు చంద్రమండల ఉపరితలంపై కాలు మోపడం జరిగింది. అంతర్జాతీయ చందమామ దినం-2025 ఇతివృత్తంగా "వన్ మూన్, వన్ విజన్, వన్ ఫ్యూచర్ (ఒకే చంద్రుడు, ఒకే లక్ష్యం, ఒకే భవిష్యత్తు)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది.

**చందమామ పుట్టుక, మనుగడ:**

స్వయం ప్రకాశిత అతి భారీ అంతరిక్ష గోళాలను నక్షత్రాలు అని, సూర్యుడి లాంటి నక్షత్రం చుట్టు తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను గ్రహాలు అని, గ్రహాల చుట్టూ తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను ఉప గ్రహాలు అని పిలుస్తున్నాం. శాస్త్రీయ పరికల్పన ప్రకారం, 4.6 బిలియన్ సంవత్సరాల క్రితం భూమి, అంగారక గ్రహం ఢీకొనడం ఫలితంగా చంద్రుడు అనే శాశ్వత ఉపగ్రహం ఏర్పడింది. భూమితో పోల్చితే నాలుగు రెట్లు చిన్నదైన చందమామ వ్యాసార్థం 3,479 కిమీలు, ద్రవ్యరాశి భూమి కన్న 80 రెట్లు తక్కువగా ఉంటూ, సాంద్రత ఘనపు మీటర్‌కు 3,340 కేజీలు ఉంటుంది. భూమి నుండి 2.39 లక్షల కిమీ దూరంలో ఉన్న చంద్రుడి ఉపరితలంపై సగటు ఉష్ణోగ్రత 107 డిగ్రీల సెల్సియస్, రాత్రి పూట -153 డిగ్రీలతో ఉంటూ, 27.3 రోజులకు ఒకసారి భూమి చుట్టు తిరుగుతుంది. చందమామ స్వయం ప్రకాశితం కానప్పటికీ సూర్యుడి కిరణాలు చంద్రుడిపై పడి పరావర్తనం చెందడంలో రాత్రి వేళల్లో చల్లని వెన్నెలల వర్షాలు కురిసినట్లు చక్కటి అనుభూతి పొందుతాం. సౌర మండలంలో 5వ అతి పెద్ద ఉపగ్రహమైన చందమామ, భూమి చుట్టూ తిరిగే అతి పెద్ద సహజ ఉపగ్రహంగా పేరుగాంచింది. భూకంపాలను పోలిన చంద్ర కంపనాల్లో పలు వాయువులు విడుదల అవుతాయని గమనించారు.

**ఇస్రో చంద్రయాన్ ప్రయాణ ప్రయోగాలు:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అయిన ఇస్రో తలపెట్టిన చంద్రయాన్-1 వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలో 22 అక్టోబర్ 2008 నుంచి 28 ఆగష్టు 2009 వరకు పరిశోధించడం జరిగింది. చంద్రయాన్-2 ప్రయోగంలో 20 ఆగస్టు 2019 రోజున చంద్రుడి కక్ష్యలోకి విజయవంతంగా చేరిన తర్వాత హార్డ్ ల్యాండింగ్ కారణంగా ప్రయోగం పూర్తి కానప్పటికీ 98 శాతం వరకు ప్రయోగ లక్ష్యలను చేరుకుందని ఇస్రో తెలపడం గమనార్హం. 23 ఆగష్టు 2023న చంద్రయాన్-3 వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా చేరడం గమనించాం. రానున్న రోజుల్లో చంద్రయాన్-4, చంద్రయాన్-5 అంతరిక్ష ప్రయోగాలను కూడా చేయాలని ఇస్రో ఆసక్తిగా సిద్ధం అవుతున్నది. అంతర్జాతీయ చందమామ దినం వేదికగా ప్లానిటోరియమ్‌ల సందర్శనలు, అంతరిక్ష అద్భుతాల ఆవిష్కరణలు చేయడం, ఖగోళ - అంతరిక్ష శాస్త్రాల వైపు యువతను ఆకర్షించడం, విద్యాలయాల్లో ఖగోళ క్లబ్బులు ఏర్పాటు చేయడం, బైనాక్యులర్స్ లేదా టెలిస్కోప్ వంటి ఉపకరణాల సహాయంతో సూర్య, చంద్రులను గ్రహణాలను చూడడం, మానవాళి శ్రేయస్సుకు ఉపయోగపడే పరిశోధనల మాలాలను అర్థం చేసుకోవడం లాంటి అంశాలను నిర్వహించవచ్చు. ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలను వృత్తిగా నేర్చుకొని అంతరిక్ష అద్భుతాలను ఆవిష్కరించే ప్రయత్నాలకు నేటి యువత పూనుకోవాలని ఆశిద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలను అభినందిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## 'జీవ'నది

జన జీవన ప్రయాణం..
నదీ జలాల ప్రవాహమే
నది సకల జలచరాల నెలవు
సమాజం జనాల సమ్మిళితం !

జీవకోటి గొంతు తడిపేది జీవనది..
పర హితమైనదే అసలైన జీవితం
సత్యధర్మాల పల్లాల వైపు కదలాలి..
జ(ల)న ప్రవాహం పరుగులు !

నదిలోని సుడిగుండాలు..
జీవన పోరాటంలో కష్టనష్టాలు
వేగవంతమైన నది పరుగులు
యాంత్రిక జీవన ఎత్తుపల్లాలు !

నదీ జల బిందురాసులు..
ప్రాణికోటికి అవే ఆదరువులు
జీవనదులు ఎండిపోతే..
జీవకోటి కదుపులు మాడు !

నదీ స్వచ్ఛ జలాల పరుగులే..
మానవ జీవన విలువల ప్రస్థానాలు
నది లక్ష్యం సముద్రం చేరడమే..
మనిషి గమ్యం ముక్తిని కోరడమే !

**మధుపాలీ**
**9949700037**

## పచ్చి వెల్లుల్లి తింటున్నారా..?

### అయితే జాగ్రత్త..



మసాలా దినుసైన వెల్లుల్లిలో ఎన్నో పోషకాలతోపాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి. ముఖ్యంగా ఆయుర్వేదంలో వెల్లుల్లికి ప్రత్యేక స్థానం ఉంది.. దీనిని పలు చికిత్సలలో ఉపయోగిస్తారు..వెల్లుల్లి.. పలు రకాల సమస్యలకు దివ్యఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి మన ఆహారానికి రుచిని పెంచుతుంది. అలాగే.. పలు సమస్యలకు ఇంటి నివారణిగా పనిచేస్తుంది. అయితే.. ఎన్నో ఔషధ గుణాలు దాగున్న వెల్లుల్లిలో ప్రతికూలతలు కూడా దాగున్నాయని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు.. మీరు కూడా వెల్లుల్లిని ఎక్కువగా ఉపయోగిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందే.. హెల్త్‌లైన్ నివేదిక ప్రకారం.. వెల్లుల్లిని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల కూడా రక్తం పలుచబడటం లాంటి సమస్య ఏర్పడుతుంది. వెల్లుల్లిని అతిగా తినడం వల్ల కలిగే నష్టాలు ఏంటో ఈ కథనంలో తెలుసుకోండి..

లోబీపీ: అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పచ్చి వెల్లుల్లి తినడం మేలు చేస్తుంది. కానీ రోజూ ఎక్కువగా తింటే రక్తపోటు తగ్గి.. లోబీపీకి కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల కళ్లు తిరగడం వంటి సమస్యలు వస్తాయి..


జీర్ణక్రియ సమస్యలు: ఆయుర్వేదం ప్రకారం.. వెల్లుల్లి వేడి స్వభావం కలిగి ఉంటుంది. అందుకే.. ఎక్కువ మోతాదులో తినడం వల్ల జీర్ణ సమస్యలు మొదలవుతాయి.. మలబద్ధకం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని.. తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

గుండెలో మంట: వెల్లుల్లిని ఎక్కువగా తినడం వల్ల కడుపులో ఎసిడిటీ సమస్య పెరుగుతుంది. ఇది కాకుండా, ఇప్పటికే గ్యాస్ సమస్యలు ఉన్నవారు వెల్లుల్లి తినకూడదు. దీని కారణంగా, గుండెలో మంట సమస్య ఏర్పడుతుంది.

రక్తం పలుచబడటం: పచ్చి వెల్లుల్లిని ఎక్కువగా తింటే.. రక్తం పలుచబడుతుంది. దీనిలో రక్తాన్ని పలుచగా చేసే అంశాలు ఉంటాయి. ఇంకా కొన్ని మందులు వాడుతున్నట్లయితే, పచ్చి వెల్లుల్లిని తినకపోవడమే మంచిది.

ఎంత మోతాదులో వెల్లుల్లి తినాలంటే..: రోజూ ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎక్కువగా వెల్లుల్లి తినడం మీ ఆరోగ్యానికి హానికరం.. అని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.





# మీ కళ్లు ఎర్రగా మారుతున్నాయా

# కారణం ఏంటి?

చలికాలంలో కళ్లు తరచుగా ఎర్రగా మారుతాయి. చలికాలంలో కళ్లు ఎరుపెక్కడం ప్రధానంగా పొడి కళ్లు వల్ల వస్తుంది. శీతాకాలపు చల్లని గాలులు చర్మం, కళ్ళ నుండి తేమను చాలా త్వరగా గ్రహిస్తాయి.దీని కారణంగా కళ్ళు పొడిగా, ఎర్రగా మారుతాయి. అంతే కాకుండా దుమ్ము, కాలుష్యం, జలుబు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ వల్ల కూడా కళ్లు ఎర్రబడతాయని నిపుణులు చెబుతున్నారు. కొన్నిసార్లు కండ్లకలక, బ్లెఫారిటిస్ వంటి తీవ్రమైన వ్యాధులు కూడా కారణం కావచ్చు. నిపుణుల ప్రకారం దీని కోసం ఏమి చేయాలో తెలుసుకుందాం.

కళ్లలో కృత్రిమ కన్నీళ్లు పెట్టుకోండి..

కళ్లలోని తేమను కాపాడుకోవడానికి కృత్రిమ కన్నీరు ఉపయోగపడుతుంది. శీతాకాలంలో మన కళ్ళ నుండి తేమ చాలా త్వరగా తొలగిపోతుంది. దీని వల్ల కళ్లు ఎండిపోయి ఎర్రగా మారతాయి. కృత్రిమ కన్నీళ్లు నిజానికి స్వచ్ఛమైన బాతు కొవ్వుతో తయారైన కృత్రిమ కన్నీళ్లు. ఇవి కళ్ల ఉపరితలంపై ఒక పొరను ఏర్పరుస్తాయి. ఇది తేమ బయటకు రాకుండా చేస్తుంది. ఇది కళ్లను తేమగా, తాజాగా ఉంచుతుంది. శీతాకాలంలో కళ్లలో 2 నుంచి 3 చుక్కల కృత్రిమ కన్నీరు వేసుకోండి. ఇది కళ్ళను హైడ్రేట్ గా ఉంచడం ద్వారా ఎరుపు, చికాకు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

**మీ కళ్లను కప్పి ఉంచడం:**
చలికాలంలో బయటకు వెళ్లేటప్పుడు మీ కళ్లను కప్పి ఉంచడం చాలా ముఖ్యం. చల్లని గాలి, బలమైన సూర్యకాంతి కళ్ల నుండి తేమను చాలా వేగంగా గ్రహిస్తుంది. దీని కారణంగా కళ్ళు పొడిగా, ఎర్రగా మారుతాయి. బయటికి వెళ్లేటప్పుడు నాణ్యమైన సన్ గ్లాసెస్ ధరించడం వల్ల కళ్లు చలి, కాలుష్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు.

**తగినంత నిద్ర:**
కంటి ఆరోగ్యానికి తగినంత నిద్ర చాలా ముఖ్యం. ప్రతి రాత్రి 7-8 గంటల గాఢ నిద్రను తీసుకోవాలని, తద్వారా కళ్ళు విశ్రాంతి పొందుతాయి.. కణజాలం మరమ్మత్తు అయ్యే అవకాశం ఉంటుంద నిపుణులు చెబుతున్నారు.

**హైడ్రేటెడ్ గా ఉండండి:**
చలికాలంలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇది కళ్ళతో సహా మొత్తం శరీరం తేమను నిర్వహిస్తుంది. చలికాలపు చల్లని గాలులు మన శరీరంలోని తేమను గ్రహిస్తాయి. ముఖ్యంగా కళ్లు సులభంగా ప్రభావితమవుతాయి. ప్రతిరోజూ కనీసం 8-10 గ్లాసుల నీరు తాగాలి. ఇది శరీరాన్ని, ముఖ్యంగా కళ్ళను హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది.

# పనస పండు తింటే లాభాలా..?

పనస తొనలతో డైజెషన్ బాగుంటుంది. శక్తిని పెంచే నేచురల్ ఫుడ్ పనస పండు. పనస వలన చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పనసలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల మంచి ఆరోగ్యాన్నిస్తుంది.ఈ పండులో 'ఎ','సి' విటమిన్లు స్వల్పంగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం మెండుగా ఉండి ఆరోగ్యానికి బాగా సహాయపడతాయి. పనసపండులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ శక్తిని మెరుగు పరుస్తుంది. అజీర్తి, అల్సర్లను కూడా నయం చేస్తుంది.పనస పండు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. రక్తహీనతను తగ్గించడంలో కూడా ఎంతగానో సహాయం చేస్తుంది. అంతేకాదు.. చర్మానికి మంచి నిగారింపు తీసుకొస్తాయి. కేశసౌందర్యానికి కూడా మేలు చేస్తుంది. జుట్టు వృద్ధికి బాగా ఉపయోగపడతాయి. ఎముకల బలానికి పనస తొనలు బెస్ట్ ఫుడ్ అంటున్నారు నిపుణులు. పనస తొనలు తినటం వల్ల మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రశాంతతను కూడా కలిగిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.పనస పండులో సహజసిద్ధ చక్కెర్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. డయాబెటిక్ బాధితుల్లో రక్తంలోని చక్కెర స్థాయిలను పనస స్థిరంగా ఉంచుతుంది. అలాగే, మధుమేహం రాకుండా నియంత్రిస్తుంది. పనసలో యాంటీ-యాక్సిడెంట్లు, విటమిన్-పనసలో విటమిన్-పుష్కలంగా ఉంటాయి. ఆస్తమాను తొలగించి, ఎముకలకు బలాన్నిస్తుంది. అనీమియాను దూరం చేస్తుంది. పనసలోని విటమిన్- మెదడు నరాలను బలపరుస్తుంది.



## ఫిట్‌గా ఉండాలా.? ఈ 5 సూపర్ ఫుడ్స్ డైట్‌లో యాడ్ చెయ్యండి



**గుడ్లు:** ఫిట్‌నెస్ కోసం గుడ్లు మీ ఆహారంలో చేర్చండి. గుడ్లు, ప్రకృతి ప్రసాదించిన మల్టీ-విటమిన్. గుడ్లు దాదాపు ప్రతి ముఖ్యమైన విటమిన్, ఖనిజాలతో నిండి ఉంటాయి.ముఖ్యంగా పచ్చసొనలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. గుడ్లు ప్రతిరోజూ తినడం మంచిది.

**బ్లూబెర్రీస్:** ఇవి మెదడుకు ఇంధనం. ఈ చిన్న పవర్‌హౌస్‌లు ఫ్లేవనాయిడ్లు, ఆంథోసైనిన్‌లతో నిండి ఉంటాయి. అవి మెదడును రక్షించడంలో జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవి రుచికరంగా కూడా ఉంటాయి.

**సాల్మన్ చేపలు:** సాల్మన్ చేపలు కండరాలను విస్పరర్ చేసేవి. అధిక-నాణ్యత ప్రోటీన్ ప్లస్ ఒమేగా త్రీస్ మీకు నొప్పిని తగ్గించడంలో కోలుకోవడాన్ని మెరుగుపరచడంలో, లెగ్ డే తర్వాత మీరు కొంచెం తక్కువగా కుంటుతూ ఉండటానికి సహాయపడతాయి.

**కివీ:** కివీ పండ్లు మీ నిద్రను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. వాటిలో సెరోటోనిన్ అధికంగా ఉంటుంది. సహజంగా మెలటోనిన్‌ను పెంచుతుంది. నిద్రపోయే ముందు రెండు కివీ పండ్లు తినడం వల్ల మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రాథమికంగా అవి ప్రకృతి మెలటోనిన్ లాగా ఉంటాయి. కానీ ఆరోగ్యకరమైనవి.

**బ్రోకలీ:** బ్రోకలీ మీ శోథ నిరోధక శరీర సంరక్షకుడు. అవి యాంటీఆక్సిడెంట్లు, సల్ఫోరాఫేన్, క్వెర్సెటిన్‌లతో నిండి ఉంటాయి. ఈ ఆకుపచ్చ కూరగాయ మీ శరీరంలో విషాన్ని తొలగించి, నిపుణుడిలా రక్షిస్తుంది. రోగనిరోధక శక్తికి మద్దతు, దీర్ఘాయువు మరియు తక్కువ అనారోగ్య రోజుల కోసం దీనిని తినండి.





టిటిడిలో

## అన్యమతస్థుల తొలగింపు

**నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన టిటిడి**

**తిరుపతి,జూలై19(నినాదం):** నలుగురు అన్యమత ఉద్యోగులని తిరుమల తిరుపతి దేవస్థానం సస్పెండ్ చేసింది. ఈ మేరకు శనివారం టీటీడీ ప్రకటన విడుదల చేసింది. టీటీడీలో పనిచేస్తున్న బి.ఎలిజర్, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (క్వాలిటీ-కంట్రోల్), ఎస్. రోసి, స్టాఫ్‌నర్స్(బర్డ్ ఆస్పత్రి), ఎం.ప్రేమావతి, గ్రేడ్ -1 ఫార్మసిస్ట్ (బర్డ్ ఆస్పత్రి), అదేవిధంగా డా.జి.అసుంత. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీల్లో విధులు నిర్వహిస్తున్న ఈ నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. సదరు నలుగురు ఉద్యోగులు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారని.. అందుకు సంబంధించిన ఆధారాలు, వీరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. వీరు టీటీడీ ప్రవర్తనా నియమావళిని పాటించలేదని అన్నారు. హిందూ ధార్మిక సంస్థకు ప్రాతినిధ్యం వహించే ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించారని చెప్పారు. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ విభాగం సమర్పించిన నివేదికను, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సదరు నలుగురు ఉద్యోగులను తక్షణమే సస్పెండ్ చేశామని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

**జియో యూజర్లకు గుడ్‌న్యూస్..**

## 3 నెలలు ఉచిత జియోఫైబర్

ముఖేష్ అంబానీ కంపెనీ జియో 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అద్భుతమైన ఫలితాల తర్వాత తన కోట్లాది మంది కస్టమర్లకు శుభవార్తను అందించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ అద్భుతంగా పనిచేసింది. రూ.7,110 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం కంటే 24.8 శాతం ఎక్కువ. దీనితో పాటు, జియో కొత్త 'అన్‌లిమిటెడ్ ఆఫర్'ను పొడిగించింది. దీనిలో కస్టమర్లు 90 రోజులు ఉచిత ఇంటర్నెట్ ట్రయల్ కోసం ఉచిత సదుపాయాన్ని పొందుతారు.

**జియో త్రైమాసిక ఫలితాలు:**
అద్భుతమైన పనితీరు జియో ప్లాట్‌ఫారమ్స్ జూన్ 2025తో ముగిసిన త్రైమాసికంలో 23.9 శాతం వృద్ధితో రూ. 18,135 కోట్లని నివేదించింది. ఈ కాలంలో కంపెనీ 99 లక్షల మంది కొత్త వినియోగదారులను జోడించుకుంది. దాని మొత్తం సబ్‌స్క్రైబర్ బేస్ 49.8 కోట్లకు (498.1 మిలియన్లు) పెరిగింది.

**వినియోగదారులు:**
ఇప్పుడు 21.2 కోట్లు.
స్థిర బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు: దాదాపు 2 కోట్లు. 74 లక్షల మంది వినియోగదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్‌సేవగా అవతరించింది.
జియో సగటు వినియోగదారు ఆదాయం రూ. 208.7 కి చేరుకుంది. ప్రతి వినియోగదారుడు నెలకు సగటున 37 డేటాను ఉపయోగిస్తున్నారు. మొత్తం డేటా ట్రాఫిక్ సంవత్సరానికి 24 శాతం పెరిగింది.

# ఏపీలో కక్షపూరిత రాజకీయాలు

**మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు**

**రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు**

**వైసిపి ఎంపి మిథున్ రెడ్డి వెల్లడి**




**న్యూఢిల్లీ, జూలై19(నినాదం):** ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్లు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరేముందు వీరీడియాతో మాట్లాడారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవని అందుకే కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు వీరికు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారని మండుపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు. నోటి మాటలతో ప్రకటనలు ఇప్పించి కేసు నడుపుతున్నారు. ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్ గా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు వారి టార్గెట్ కాదు. తమకు నచ్చని వారిని వేధించేందుకు రకరకాల కథలు అల్లుతున్నారు.. ఇదేమి కొత్తది కాదు. 2014-19 లోను నాపై తప్పుడు కేసులు పెట్టారు. నేనేదో దాడి చేశానని నాడు టీడీపీ హయాంలో కేసు పెట్టారు. నేను తప్పు చేయలేదని ఎంత చెప్పినా వినకుండా జైల్లో పెట్టారు. అప్పుడు తప్పుడు సాక్షాలు చెప్పిన వారంతా.. మళ్లీ కోర్టుకు వచ్చి అదంతా తప్పు అని చెప్పారు. దాంతో కోర్టు ఆ కేసును కొట్టివేసింది. మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అరెస్టు చేస్తున్నారు. వీటన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఎవరినైనా అరెస్టు చేయాలనుకుంటే ముందుగా ఎల్లో వీరీడియాలో.. మాస్టర్ మైండ్ అని కట్టుకథలు అల్లుతున్నారు. గతంలో ఇతరులను మాస్టర్ మైండ్ అన్నారు.. ఇప్పుడు నన్ను మాస్టర్ మైండ్ అంటున్నారు.. రేపు ఇంకొకరిని పట్టుకొచ్చి అతన్ని మాస్టర్ మైండ్ అంటారు. ఏదోరకంగా మాపై బురద జల్లాలని చూస్తున్నారు. కొద్దిమంది అధికారులను తీసుకొచ్చి భయపెట్టి.. ఒప్పుకోకపోతే జైల్లో పెడతామని ప్రకటనలు తీసుకుంటున్నారు. మేము ఎక్కడ కలిశామో ఆధారాలు చూపండి. నోటి మాటతో కేసు పెడతారా?రేపు రాబోయే రోజుల్లో ఇదే అధికారులను బెదిరించి చెప్పించారని కోర్టులో చెబుతారు.. కేసు కొట్టివేస్తారు. గతంలో కూడా ఇలాగే నాపై తప్పుడు కేసు పెడితే కోర్టు కొట్టేసింది. ఈ కేసులో రేపు జరగబోయేది కూడా ఇదేనన్నారు. మద్యం కేసులో మొదట్లో 50వేల కోట్లు అన్నారు. ఆ తర్వాత 30,000 కోట్లు-.. అటు- తర్వాత 3000 కోట్లు- అని అంటున్నారు. 3000 కోట్లు ఎక్కడ అంటే.. ఎలక్షన్‌లో ఖర్చు పెట్టారని చెబుతున్నారు. సిట్ చెప్పే కట్టు కథలు నమ్మదగినవి కాదు. ఎక్కడ్కెనా డబ్బును సీజ్ చేశారా?. పెట్టి-బడులు పెట్టారా?. ఇవన్నీ లేకుండా కేవలం నోటి మాటతో కథలు చెబుతున్నారు. అరెస్టు చేసి ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతోనే ఈ కేసులు పెట్టారు.. ఈ కేసు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఒక ఎంపీగా నా పాత్ర పార్లమెంటు- నియోజకవర్గం వరకే పరిమితం. మద్యం విధానాల్లో నేను జోక్యం చేసుకోలేదు. పార్లమెంటు-లో చట్టాల రూపకల్పనలో చర్చల్లో పాల్గొనడమే మా పని. మరెక్కడ కూడా నేను జోక్యం చేసుకోలేదు. కేవలం కక్ష సాధింపులో భాగంగానే కేసులు బనాయించారు. ఈ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అన్నింటికీ మేము రెడీగా ఉన్నాం. తప్పు చేయనంతవరకు భయపడాల్సిన పనిలేదని మిథున్ రెడ్డి అన్నారు.

మద్యం కేసులో సిట్ విచారణకు మిథున్ రెడ్డి

ఏపీ మద్యం కుంభకోణం కేసులో భాగంగా వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి విజయవాడలో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న ఆయన శనివారం నేరుగా సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన ఈ కేసులో ఏ4గా ఉన్నారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. మిథున్‌రెడ్డి రాక నేపథ్యంలో సిట్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రించారు. మిథున్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయడంతో ఆయనపై అరెస్టు వారంట్ జారీ కోసం సిట్ అధికారులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో వేశారు. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించి పూర్తి వివరాల్ని దానికి అనుబంధంగా సమర్పించాలని ఆదేశిస్తూ న్యాయాధికారి ఆ మెమో రిటర్న్ చేయటంతో.. వాటిని ఆగమేఘాలపై సమర్పించారు.

## ఆధార్ ఉన్న వారికి అలర్ట్..
## అప్‌డేట్ చేయకపోతే ఇబ్బందులే



ఆధార్ కార్డు భారతీయుల ప్రధాన గుర్తింపు కార్డులలో ఒకటి. కానీ ఆధార్ పౌరసత్వానికి రుజువు కాదు. ఆధార్ కార్డుతో పాటు పౌరసత్వ అంశాన్ని కూడా పరిగణించాలని సుప్రీంకోర్టు ఇప్పటికే ఎన్నికల సంఘాన్ని కోరింది.పిల్లలకు ఏడు సంవత్సరాలు నిండినప్పుడు ఆధార్ కార్డులను అప్‌డేట్ చేయాలని సూచించింది. అప్‌డేట్ కాని పిల్లలు తమ బయోమెట్రిక్‌లను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.ఆధార్ కార్డు అప్‌డేట్ చేయాలంటే ఇంట్లో చేసుకోలేని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ చెబుతోంది. మీ ఆధార్‌ను అప్‌డేట్ చేయడానికి మీరు ఏదైనా ఆధార్ సేవా కేంద్రాన్ని సందర్శించాలని సూచిస్తోంది. అందుకే ఆధార్ అప్‌డేట్ చేయాలంటే తప్పనిసరిగా ఆధార్ కేంద్రాన్ని సందర్శించే చేసుకోవాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అయితే ఆధార్ అప్‌డేట్ చేయకపోతే ఇబ్బందులు వస్తాయని యూఐడీఏఐ సూచిస్తోంది. వివరాలు అప్‌డేట్ చేసుకోవడం వల్ల మోసాలను నివారించవచ్చుని చెబుతోంది.అయితే, మీ ఇంటికి సమీపంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ లేదా ఆధార్ సర్వీస్ సెంటర్ ఎక్కడ ఉందో చూడటానికి, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ని సందర్శించండి. అక్కడ, 'లొకేట్ ఎన్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్' ఆప్షన్‌కి వెళ్లి, ఆధార్ సెంటర్ ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి మీ రాష్ట్రం, నగరం పేరును నమోదు చేయండి. ఈ విధంగా మీరు మీ ఆధార్ బయోమెట్రిక్‌లను అప్‌డేట్ చేసుకోవచ్చు.

# స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ కావాలి

**ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం**

**-ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి**

**-తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు**



**తిరుపతి,జూలై19(నినాదం):** రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండిరగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఐని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సల్కైట్లు- నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

## బోడుప్పల్‌లో పర్యటించిన
# అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిది, జులై18,(నినాదం) :** ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనలో భాగంగా శనివారం మేడ్చల్ నియోజకవర్గం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 27,28 డివిజన్ లో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పర్యటించారు. బోడుప్పల్ మునిసిపాలిటీ కార్యాలయంలోని ఇందిరమ్మ ఇండ్లు, (మురికివాడ గుర్తింపు), ఉచిత వైద్య (కంటి తనిఖీ) శిబిరం , మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. ఈ పర్యటనలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు ఆరోగ్య రక్షణ సీఎంఆర్ఎఫ్

**ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై18,(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నరని సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేసిన సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిలుక శైలజకు 60 వేలు, శివరాత్రి నరేష్ 47 వేలు, పూజల ప్రతాప్ 60 వేలు, ముదిగొండ సుభద్ర 60 వేలు కే వెంకటేష్ 55 వేలు, ఎం వి ముత్తు 60 వేలు, పింకీ దేవి 39 వేలు, తిరుపతి రాధిక 36 వేలు కే అప్పారావు 60 వేలు, చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్దిదారులకు అందచేశారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకా రం లక్ష్మణ్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు జి విజయకుమార్ ,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్, కొంపల్లి బాల రాజ్, ఆకిటి ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, లూకాస్, గరిక సుధాకర్, అశోక్,భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మహేష్ యాదవ్,లింగం, రాజన్న,బోడిగా మల్లేష్, ప్రశాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనలో ఆదర్శవంతమైన
# నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం) :** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ బీహార్ గల్లీ – సీసల బస్తి ప్రధాన రహదారి, సోమయ్య నగర్ బస్తీలలో 30 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అబి వృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలలో మౌలిక వసతులు కల్పించడం ప్రజా ప్రతినిధులుగా మా బాధ్యత అని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామన్నారు. రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంత మైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం సోమయ్య నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు జైహింద్, అజం, విటల్, సాజిద్, ముంతాజ్, నాని, మహమూద్, ఖాయూమ్, సన్నీ, సంతోష్, లక్ష్మీ నాయక్, హాజీ, వెంకటేష్, లక్ష్మయ్య, జయ కృష్ణ, సీతమ్మ, బీహార్ బస్తీ అధ్యక్షులు ముఖేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సంక్షేమ సంఘం సభ్యులు, సోమయ్య నగర్ అధ్యక్షులు తోక యాదగిరి, బస్తీ వాసులు గిరి, మనోజ్, విటల్, నరసింహ రెడ్డి, నాగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం విషయంలో
# అలసత్వం పనికిరాదు

**జేఎంసీ పీహెచ్ సీ డాక్టర్ శ్రీదేవి**



**జవహర్ నగర్, జూలై19 (నినాదం):** ఆరోగ్య విషయంలో అలసత్వం పనికిరాదని వర్షాకాలం సీజన్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పిఓ డాక్టర్ శ్రీదేవి అన్నారు. ఆరోగ్యం విషయంలో కొంతమంది పగలు రాత్రి దగ్గుతున్నప్పటికీ అశ్రద్ధ చేస్తుంటారని అలా ఎట్టి పరిస్థితుల్లో అలసత్వం చేయవద్దని డాక్టర్ శ్రీదేవి సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబి సంబంధిత యూనిట్ పని విధానం డాక్టర్ శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్లకు పలు సూచనలు చేశారు.

# టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా బోనాల సబురాలు





**కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ ఎస్ ఆర్ నాయక్ నగర్ సత్యవాణి విద్యా నికేతన్, అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హై స్కూల్ ల్లో పివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ టి అరుణ కుమరి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. తెలంగాణ అనగానే గుర్తొచ్చే పండుగ బోనాల పండుగ అని, బోనాల పండుగ వేడుకలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకత సంతరించుకున్నది. బోనాల వేడుకల సందర్భంగా పివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్, కరస్పాండెంట్ టి అరుణకుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో వచ్చే బోనాల జాతర కు ఒక ప్రత్యేకత సంతరించుకున్నది అన్నారు. వేసవి తర్వాత వచ్చే వర్షా కాల వాతావరణంలో పచ్చని చెట్లు చిగురించి వాతావరణంలో కలిగే మార్పులు, వర్షపు నీటితో వచ్చే మార్పులు, చిన్నారులకు పెద్దలకు ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా అమ్మవార్లను వేడుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక భోజనం వండి మట్టి కుండలో నైవేద్యం పెట్టి అమ్మవార్లను పూజిస్తారు.బోనం గొప్పతనం ప్రత్యేకతలను చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు తెలిపే విధంగా పండగను జరిపి వివరించడం టివిఆర్ గ్రూపు ఆఫ్ స్కూల్స్ ప్రత్యేకత అని తెలిపారు. ప్రస్తుతం ఈ పండగలకు వేపాకు ప్రత్యేకత చాలా గొప్పదన్నారు. చలువ నిచ్చే చక్కని గాలి ఆకులోని చేదు గుణం రోగనిరోధక శక్తిని ఇచ్చి ఆరోగ్యాన్ని కాపాడే గొప్ప ఔషధ గుణాలు వేప వృక్షాలకే ఉంటుందన్నారు. అందుకే వేపాకును అంతగా ఆరాధిస్తారని వివరించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కోటిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ కే జి, యూకేజీ చిన్నారులు ప్రిన్సిపల్ జయరాజ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్



**నాచారం, జులై19 (నినాదం) :** భారీ వర్షానికి నాచారంలోని కొన్ని ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని ప్రాంతాల్లో కూడా వాన తగ్గిన కాసేపట్లో నీళ్లు వెళ్లిపోయాయి కానీ జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద అలాగే వీరారెడ్డి నగర్ కాలనీ రెండు ప్రాంతాల్లో మాత్రం సమస్య ఉండడంతో వర్షపు నీరు చాలాసేపు వరకు నిలిచి ఉండడం జరిగింది. ఇదే విషయమై అధికారులతో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ముంపు ప్రాంతాలలో పర్యటించడం జరిగింది. ప్రధానంగా భవాని నగర్ రోడ్డుపై నాచారం పెద్దనాలపై నిర్మించిన వంతెన నిండుకుండల ప్రవహించింది. తార్నాక నుండి పెద్ద ఎత్తున వర్షపు నీరు భవాని నగర్ గుండా వచ్చి ఈ నాలాలోకి చేరుతుంది. కొత్తగా నిర్మించిన వంతెన వల్ల కాస్త ఇబ్బంది జరిగింది అధికారులతో ఈ సమస్య పునరావృతం కాకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. వీరారెడ్డి నగర్ కాలనీలో కొత్తగా నిర్మించిన వర్షపునీటి డ్రైన్ పూర్తిగా పూడిక చేరడంతో వర్షపు నీరు చాలా సేపు వరకు వెళ్లలేదు కావున తక్షణమే పూడిక తీత పనులు చేపట్టాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, మోహన్ రెడ్డి యాకి, శివ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సందర్భంగా
# మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**అల్వాల్, జులై 19 (నినాదం) :** మల్కాజిగిరి మహంకాళీ దేవాలయం లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ నాయకులు మల్కాజిగిరి ఇంచార్జీ లక్ష్మీ కాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,చంద్ర శేఖర్,గుండా నిరంజన్,రాందాస్ సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి జి డి సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, మహేందర్ గౌడ్, నాగేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి డి చరణ్ జిత్ గౌడ్,ఇందిరా ప్రియదర్శిని,ప్రభా,కనక లక్ష్మీ, శారద, సనాది శంకర్,కుట్టి శ్రీనివాస్,సందీప్ గౌడ్, వెంకటేశ్వర్ రావు, బ్రహ్మయ్య, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు

# సామాజిక బాధ్యతగా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

**అడిషనల్ డీసీపీ వెంకటరమణ**
**సందడిగా లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ ప్రమాణ స్వీకారోత్సవం**



**కాప్రా జూలై 19( నినాదం) :** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని రాచకొండ పోలీస్ కమిషనరేట్ మల్కాజ్గిరి అడిషనల్ డిసిపి వెంకటరమణ పేర్కొన్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ శ్రీ విజయ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ సమీపంలోని శ్రీ విద్యారణ్య సదన్ లో ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ 2025- 26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సమాజంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ లు మరింత సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి, ప్రధాన కార్యదర్శిగా విష్ణు సాయి ప్రసాద్, కోశాధికారిగా మేకల యాదగిరిలను ఇన్స్టాలేషన్ అధికారిగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320సి మొదటి డిస్టిక్ గవర్నర్ కల్యం కృష్ణారెడ్డి సభ్యులతో ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన శ్రేయస్సును వదిలేసి దేశ స్వాతంత్రానికి కృషి చేసిన కరంచంద్ గాంధీ చేసిన సేవలకు గాను మహాత్ముడయ్యాడని, రతన్ టాటా లాంటి గొప్ప వ్యక్తులు తన సంపాదనను సమాజ శ్రేయస్సుకు వెచ్చించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఇలాంటి వారి స్ఫూర్తితోనే లయన్స్ క్లబ్ లు సేవలను మరింత విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ అధ్యక్షురాలు లయన్ రమాదేవి బాధ్యతలను నూతన అధ్యక్షుడు లయన్ జ్యోతిర్మయాచారి కి ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు. మానవ జన్మ సార్ధకత విలువల గురించి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి పద్య రూపేన వివరించారు. సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మండా సురేష్ అతిథులను సన్మానించడంతోపాటు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి సుజాత, లైనింగ్ గైడ్ విజయ్ కుమార్, హనుమంతరావు, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ రవికుమార్, మాస్టర్ శర్మని లయన్ శ్రీనివాస్ రెడ్డి కేసరి, ఇన్స్టాలేషన్ ఆఫీసర్స్ లైన్ కలకొండ బిక్షపతి చారి, మిట్టపల్లి విజయ్ గౌడ్, సీనియర్ డిస్టిక్ లైన్స్ లైన్ నాగన్న, లయన్ మునిరత్నం మాణిక్యరెడ్డి, శ్రీదేవి,రమాదేవి, శేఖర్ రెడ్డి, సునీల్ చారి, కలకొండ మధుసూదన్, పెంటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకాన్ని సాధించిన గీతం విద్యార్థిని సాహితి

**పథకాన్ని అందజేసిన గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావు**
**సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు**
**తల్లిదండ్రుల కల నెరవేర్చాలనే దిశగా సాహితి ప్రయత్నం**




**జిన్నారం జూలై 19 (నినాదం) :** మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కన్న కలలు నెరవేర్చాలని సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు సాగుతుంది ఓ యువతి. దీనిలో భాగంగానే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు సమీపంలోని గీతం విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పొలిటికల్ సైన్స్ విభాగంలో సాహితీ బంగారు పతకాన్ని సాధించింది. దీన్ని గీతం చైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావుల చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకుంది. జనగాం జిల్లా ఓబుల్ కేశ్వాపూర్ కు చెందిన రాఘవరెడ్డి టీవీ9 ఛానల్ లో పటాన్ చెరు నియోజకవర్గం స్టింగర్ గా పని చేస్తున్నారు. భార్య లక్ష్మి అంగన్వాడీ టీచర్ గా సేవలందిస్తుంది. వీరికి ఉన్న ఇద్దరు పిల్లల్లో సాహితీ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఉన్నతంగా ఎదగాలని కృషి చేస్తుంది. దీనిలో భాగంగానే తాను చదివిన బ్యాచిలర్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశం ప్రేరణతో ప్రజలకు సేవలు అందించేందుకు సివిల్ సర్వీస్ ను ఎంపిక చేసుకుని దానికి తర్ఫీదు పొందుతుంది. సివిల్స్ కోసం మరింత కష్టపడి తల్లిదండ్రుల ఆశను నెరవేర్చి పేద ప్రజలందరికీ సేవలందిస్తానని సాహితి చెబుతోంది.

# శంకర్‌పల్లిలో ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలి


**కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతి పత్రం అందజేసిన, ఎమ్మెల్యే కాలే యాదయ్య,బీజేపీ నాయకులు**



**చేవెళ్ల జులై 19(నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఎక్స్ప్రెస్ రైళ్లను నిలపాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీజేపీ నాయకులు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతి పత్రాలు అందజేశారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి రైల్వే స్టేషన్‌ను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. శంకర్పల్లి రైల్వే స్టేషన్లో బీజేపీ నాయకులు ఆయనకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నియోజకవర్గంలోని పలు రైల్వే స్టేషన్ల సమస్యల గురించి కొత్త వంతెనల గురించి రైల్వే స్టేషన్లలో ఎక్స్ప్రెస్ రైలు నిలపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. హుబ్లీ జంక్షన్ నుంచి హైదరాబాద్( రైలు నంబర్ 17 3 1 9 ) ఎక్స్ప్రెస్ రైలు, ముంబై ఎల్టిటి నుండి విశాఖపట్నం జంక్షన్ రైలు ( రైలు నెంబర్ 18 5 20) ఎక్స్ప్రెస్ రైలు, హైదరాబాద్ నుంచి హుబ్లీ జంక్షన్ రైలు ( 17 320 ) విశాఖపట్నం జంక్షన్ నుంచి ముంబై రైలు( రైలు నెంబర్ 18 5 1 9 ) మచిలీపట్నం నుంచి బీదర్ వెళ్లే రైలు ( రైలు నెంబర్ 12 7 4 9 ) శంకర్పల్లిలో నెలపాలని చేవెళ్ల నియోజకవర్గంలో రైల్వే ఆర్ యు బి లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రత్యేక రైలులో కాజీపేట వెళ్లారు. ఈ కార్యక్రమంలోల్వే కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్
# వైస్ చైర్మన్‌గా యాదిరెడ్డి నియామకం

**శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాదులు**



**చెవెళ్ల, జూలై 19(నినాదం):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా అడ్వొకేట్ బి యాది రెడ్డి నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాదులు అడ్వొకేట్ నరేన్ రాజా అడ్వొకేట్ పట్లోళ్ల జగన్ మోహన్ రెడ్డి అడ్వొకేట్ రఘునందన్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అడ్వొకేట్ ఎన్ రాంచందర్ రావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి లీగల్ నోటీసు పంపించడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. రాజకీయంగా విమర్శలు ప్రతిని విమర్శలు, చేయొచ్చు గాని ప్రతిదానికి లీగల్ నోటీసులు పంపడం సరైనది కాదని అన్నారు. టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా నియమించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ లీగల్ వ్యవస్థను బలోపేతం చేయడంలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని ఆకాంక్షించారు. నూతన టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా నియమితులైన యాదిరెడ్డికి విజయం కలగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కన్వీనర్ అడ్వకేట్ జగన్ మోహన్ రెడ్డి, అడ్వకేట్ నరేన్ రాజా, రఘునందన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి ప్రాంతాల్లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన





**అల్వాల్, జూలై 19 (నినాదం) :** భారీ వర్షాల వల్ల మల్కాజ్గిరి లో పలు చోట్ల వర్షపు నీరు నిలవడం తో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆయా ప్రాంతాలల్లో పర్యటించారు.మాన్ సూన్ ఎమర్జెన్సీ టీంలను హైడ్రా వారికీ బదిలీ చెయ్యడం తో హైడ్రా కమీసినర్ రంగనాథ్ పిఎ కు ఫోన్ చేసి వెంటనే రెస్క్యూ టీం లను పంపించాలని కోరడం జరిగింది.దాంతో ఎస్ ఎఫ్ ఓ చంద్రశేఖర్ తదితరులు మల్కాజ్గిరి చేరుకొని నీటిని తొలగించడం జరిగింది.మల్కాజ్గిరి డివిజన్ కు అదనపు టీం లను కేటాయించాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు.అదే విధంగా సర్దార్ పటేల్ నగర్ లో వేసిన నూతనపైప్ లైన్ విజయవంతంగా వరద నీరు తరలించడం తో మిగతా సందులలో కూడా ఈ పనులు చెప్పటాలని జిహెచ్ఎంసి ఏఈ నవీన్ కు శ్రవణ్ సూచించారు.ఈ కార్యక్రమం నవీన్ ఏఈ రమేష్, హైడ్రా సిఐ చంద్రశేఖర్ మరియు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్లో భారీ వర్షం

**కార్పొరేషన్ పరిధిలోని రోడ్లన్నీ జలమయం**







**జవహర్ నగర్, జులై19 (నినాదం) :** జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కురిసిన భారీ వర్షానికి రోడ్లన్ని జలమయం అయ్యియి. శనివారం. ఏకాధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల కాలనీలు నీటితో చెరువులను తలపించాయి. న్యూ వెంకటేశ్వర కాలనీ, అంబేద్కర్ నగర్, కెఎన్ఆర్ కాలనీ, ప్రగతి నగర్, గబ్బిలాల పేట, సుక్కమ్మ కుంట, బి జె ఆర్ నగర్, దేవేందర్ నగర్, బాలాజీనగర్ ప్రధాన రహదారిలో వర్షపునీటితో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. మున్సిపల్ సిబ్బంది. సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. వర్షాల పట్ల కార్పొరేషన్ లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులు సూచించారు.

# బీసీలపై దాడులు చేస్తే సహించం



**అల్వాల్, జూలై 19 (నినాదం) :** అల్వాల్ లో బోనాలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులకు జరిపిన దాడిలో గాయపడిన బిఆర్ఎస్ నాయకులను పరామర్శించడానికి బీఆర్ఎస్ పార్టీ బిసి ఎమ్మెల్యేలు నేతలు మల్కాజిగిరి విచ్చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల చేసిన దాడిలో గాయపడ్డ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ భర్త రాము యాదవ్ , మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , బీఆర్ఎస్ నాయకుడు చిన్నా యాదవ్ మారియో వెంకన్న ను ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్ , పద్మారావు గౌడ్ , గంగుల కమలాకర్ , మధుసూదనాచారి , కాలేరు వెంకటేష్ , ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మర్రి రాజశేఖర్ రెడ్డి మరియుఇతనాయకులు పరామర్శించారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించుకున్నారు.బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమం దేశంలో ఎక్కడాలేదని, బోనాల పండుగలు జరుపుకునేవారు చందాలు వసూలు చేయవద్దని బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎవ్వరికైనా ప్రోటోకాల్ అనేది ఒక గౌరవ పదమైనదన్నారు.ప్రోటోకాల్ పాటిచాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెప్పారని.అయినా ఇవ్వకుండా మేము ఓడిపోయామని వీళ్లమీద దాడులు చేసి చంపేసే ప్రయత్నం చేస్తామంటే ఊరుకునే సమస్య లేదన్నారు.కొట్లాడుకొనుడు, కొట్లాటనే పరిష్కారమంటె బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. హైద్రాబాద్ లో ఇలాంటి సంఘటనలు జరగటం కారణంగా దేశం లోని తెలంగాణ కు చెడ్డపేరు వస్తుందని తద్వారా నగరానికి పెట్టుబడులు రావని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో నివసించే పేద మధ్యతరగతి ప్రజలపై మైనంపల్లి హనుమంతరావు తన కుమారుడు ఇద్దరు కలిసి రౌడీయిజం చలాయిస్తున్నారని ఇదే కాంగ్రెస్ పాలనలో ప్రజలకు జరిగే న్యాయమని వ్యాఖ్యానించారు. ఇంత గుడ్ నైజాం జరుగుతున్నా కూడా పోలీసులు సౌజన్యం చూస్తున్నారని దెబ్బలు తిన్న బిఆర్ఎస్ కార్యకర్తల పైనే కేసులు నమోదు చేయడం విడ్డూరమని తెలిపారు.మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి మాట్లాడుతూమల్కాజిగిరి ఘటన లో టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేయడం సరికాదు.. ఇలాగే దాడులు చేస్తేచూస్తూ ఊరుకోంప్రజాస్వామ్య లో దాడులకు తావు లేదుదాడులకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలిపోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే గుర్తు పెట్టుకోవాలి. ఎమ్మెల్సీ శ్రావణ్ మాట్లాడుతూహైదరాబాద్ నగరం లో రౌడీయిజం కు అడ్డు అదుపు లేదుమరో నయీం లాగ మైనంపల్లి వ్యవహరిస్తున్నారు కార్యకర్త పై దాడులను పోలీసులు పట్టించుకోవడం లేదు అన్నారు.డీజీపీ అసలు ఏం చేస్తున్నారు.రౌడీల పాలన. ప్రజా పాలన పోలీసులు దాడులు జరుగుతుంటే ప్రేక్షక పాత్ర హిస్తున్నారుకాంగ్రెస్ పాలనలో బ్రాండ్ హైద్రాబాద్ సర్వనాశనం అయింది.కేసీఆర్, కేటీఆర్ ను ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు.దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందిమైనంపల్లి మల్కాజిగిరి లో గుండా రాజకీయం చేస్తున్నారు మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ బీసీల పై దాడులను సహించబీసీలు తిరగబడితే సహిం చరు మా కార్యకర్తల పై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం..తీవ్రపరిణాలు ఉంటాయని హెచ్చరించారు

## ప్రభుత్వ ఆసుపత్రికి బోరు మంజూరు

**కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆసుపత్రి సూపరిండెంట్**



**జమ్మికుంట, జూలై 19 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బోర్ వెల్ పంపు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి అవసరాలు తీర్చేందుకు బోర్ పంపును మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలాసత్పతికి ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి బోర్వెల్ మంజూరు చేయగా శనివారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బోర్వెల్ వేయడం జరిగింది. బోర్ పంపు మంజూరు చేయడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా వైద్య సేవలు అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నుండి జనరల్ సర్జరీలు ప్రారంభించడం జరిగిందని శుక్రవారం 13 మందికి సర్జరీలు చేసి విజయవంతం చేశామని పేర్కొన్నారు.

### డీఎస్పీ మహేష్ భౌతికకాయానికి
## నివాళులర్పించిన సీపీ గౌస్ ఆలం



**కరీంనగర్, జులై 19(నినాదం):** గుండెపోటుతో శుక్రవారం మరణించిన డీఎస్పీ మహేష్ అంత్యక్రియలు శనివారం కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ స్మశాన వాటికలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొని, డీఎస్పీ మహేష్ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, డీఎస్పీ మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. డీఎస్పీ మహేష్ సేవలను కొనియాడారు. కమిషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ అడ్మిన్ వెంకటరమణ, అడిషనల్ డీసీపీ ఏఆర్ భీం రావుతో పాటు కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది డీఎస్పీ మహేష్ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



**కరీంనగర్, జులై 19(నినాదం):** స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగ ఉత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.హన్మంత రావు అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేశాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు చప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ, అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులని మంత్ర ముగ్ధులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు ఆషాడమాస బోనాల చరిత్ర, విశిష్టత ను గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్ళే విధానం పట్ల ఆనందం వెల్లుబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు, శ్రేయోభిలాషులకు పాఠశాల చైర్మన్ దాఇనుగంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు రశ్మిత, వినోదరావు, టియస్.వి. రమణ, వియుఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి
## కరాటే పోటీలో బంగారు పతకం

**కరీంనగర్, జులై 19(నినాదం):** క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు తరగతి గదిలో ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రీడల



వలన విద్యార్థులకు ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. క్రీడల యొక్క విశిష్టతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు క్రీడల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ పోటీ లను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక దశలో పాఠశాల స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నిర్వహించినటువంటి కరాటే ఓపెన్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అశ్వాన్ కృష్ణ యాదవ్ మూడో తరగతి రాష్ట్రస్థాయిలో ఘన విజయాన్ని నమో దు చేశాడని హర్షం వ్యక్తం చేశారు.బంగారు పతకంతో పాటు మొదటి స్థానా న్ని కేటాయించడం జరిగిందని తెలిపారు, అపూర్వ విజయం సాధించడం పట్ల విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### సంకల్పం, ఆత్మవిశ్వాసంతో
# మహిళలు ముందుకు సాగాలి

**ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి**

**కరీంనగర్ జిల్లా మహిళా శక్తికి నిదర్శనం కావాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జులై 19(నినాదం):** ప్రభుత్వం మహిళల కోసం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతూ ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో కళాభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆ దిశగా మహిళలకు ఉపాధి మార్గం చూపడంలో జిల్లా ముందు వరుసలో నిలుస్తోందని తెలిపారు. గతంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 42 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా గత యాసంగిలో 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విషయాన్ని గుర్తు చేశారు. 342 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనను గ్రూపు సభ్యులకు అప్పగించి తద్వారా వారు కోటి యాభై లక్షల రూపాయల ఆదాయం పొందేలా చేశామని వివరించారు. మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. త్వరలో పెట్రోల్ బంక్, సోలార్ విద్యుత్ వంటి వ్యాపారాలు మహిళలకు అప్పగిస్తామని అన్నారు. ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందని, రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎక్కువమంది మహిళలే లబ్ధి పొందాలని వివరించారు. సుమారు 78 వేల కొత్త రేషన్ కార్డులు జిల్లాలో మంజూరు చేస్తున్నామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడంలోనూ, లోన్ రికవరీ లోను జిల్లా ముందంజలో ఉందని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్ లో చేరాలని, పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని కోరారు. మహిళల కోసం జిల్లాలో ప్రవేశపెట్టిన శుక్రవారం సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు, లోన్ బీమా, ఆర్టీసీ అద్దె బస్సుల నుండి వచ్చిన ఆదాయం, యూనిఫామ్ కుట్టు చార్జీలు సంబంధించిన చెక్కులను అందజేశారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ లాభాలు గడిచిన 12 మంది సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డిఆర్డిఓ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో చొక్కా రావు పేరు చిరస్మరణీయం

**నివాళులు అర్పించిన రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్, జులై 19(నినాదం):** మాజీ మంత్రి చొక్కారావు జయంతి సందర్భంగా నగరంలోని వన్ టౌన్ కూడలి వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఏర్పాటు, చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ తదితరుల తో కలిసి చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పిం చడం జరిగింది.ఈ సందర్భంగా వారితో ఉన్న స్మృతులను గుర్తుకు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చొక్కారావు చిరస్మరణీయం.జిల్లా పరిషత్ చైర్మన్ గా రాజకీయాల్లో ఆదర్శంగా తీసుకోవాల్సిన నేత నీతికి నిజాయితీకి మారుపేరుగా చొక్కరావు జిల్లా రాజకీయాల్లో చిరస్థాయి గా నిలిచిన వ్యక్తి,చొక్కా రావు 1957 ప్రాంతం లో రవాణా శాఖ మంత్రి గా పనిచేసినారు, నేను వారి శిష్యుడిగా రాజకీయాల్లో ఇప్పుడు రవాణా శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నాను ఎల్ఎండిలో ఉన్న రవాణా శాఖ కార్యాలయంలో అక్కడ ఉన్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ కి వారి పేరు పెట్టుకోవ దం జరిగింది. రాజకీయాల్లో ఒక నితిబద్ధత కలిగిన చొక్కారావు దగ్గర రాజకీయం నేర్చుకోవడం గర్వంగా భావిస్తున్నాం.ఈనాటి యువత చొక్కా రావు లాంటి రాజకీయ నాయకుల చరిత్ర తెలుసుకొని ప్రజా సమస్యల పై ఏవిధంగా లీనమై నాయకులుగా ఎదగాలో వారి జీవిత చరిత్ర చూ స్తే అర్థం అవుతుంది రాజకీయాలు ఆర్భాటానికి పరిమితమైన పరిస్థితి ఉంది.త్వరగా ఉన్నత పదవులకు వెళ్లాలని రాజకీయాలు జరుగుతున్నాయి. కానీ దీర్ఘకాలిక రాజకీయాలు చేయాలంటే చొక్కా రావు ను చూసి నేర్చుకోవాలన్నారు. నేటి యువత కు వారి ఆశీర్వాదం. ఆలోచన విధానం ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, శ్రీమతి కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, మహమ్మద్ తాజుద్దీన్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, బోనాల శ్రీనివాస్, అహ్మద్ అలీ, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, చాడగొండ బుచ్చిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్, ముక్క భాస్కర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, సాయిని తిరుపతి, జాఫర్ నిహాల్, మాదాసు శ్రీనివాస్, బొమ్మరాది సాయి కృష్ణ, మల్లికార్జున రాజేందర్, పడిశెట్టి భూమ య్య, గంగుల దిలీప్, దీకొండ శేఖర్, పిట్టల శ్రీను, గంట కళ్యాణి శ్రీనివాస్, మెండి మార్షల్, ఆకుల నరసయ్య, మూల జయపాల్ పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు మోడీ చిరు కానుక

**టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి**

**సమయపాలన పాటించి మంచి ఉత్తీర్ణత సాధించాలి : మండల విద్యాధికారి హేమలత**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**



**జమ్మికుంట, జూలై 19 (నినాదం):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంటలో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశల వారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాలేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్ల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ దామెర సుధాకర్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం మరియు టీచర్స్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కోరే రవిందర్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, బుచ్చు శివకుమార్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, దొంతరవేన రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, పొనగంటి రవి, కురిమిల్ల అశోక్, ఎనమండ్ల రామస్వామి, ఆకులపోచయ్య, బోనగిరిప్రణీత్, సిరియాలవిజయ్ పాల్గొన్నారు

# ఆద్యంతం అంబరాన్నంటిన ఫ్రెషర్స్ డే వేడుకలు



**కరీంనగర్,జులై 19(నినాదం):** నారాయణ జూనియర్ కళాశాల, తమ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన నూతన విద్యార్థులకు స్వాగతం పలికేందుకు కె.ఎస్.ఎల్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించింది. సరికొత్త ఆశలు, ఉత్సాహంతో కళాశాలలో అడుగుపెట్టిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇది ఒక మధురానుభూతిని పంచింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డిఐఈఓ వి. గంగాధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని, అధ్యాపకులు బోధించే ప్రతి విషయాన్ని శ్రద్ధగా అవగాహన చేసుకొని, మంచి నడవడికతో మెలగాలని సూచించారు. తల్లి దండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే, జిల్లా ఇంటర్ ఉత్తీర్ణతలో ప్రస్తుతం ఆరవ స్థానంలో ఉందని, దీనిని మొదటి స్థానానికి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పరీక్షల్లో నారాయణ విద్యార్థులు సాధించిన రాష్ట్ర ర్యాంకులను ప్రశంసించారు. కల్చరల్ ఆక్టివిటీస్ లో కూడా పిల్లలు బాగా పర్ఫామెన్స్ ఇచ్చారని పొగిడారు. పా త రోజుల గుర్తుకొచ్చాయని అన్నారు. ఈ సంద ర్భంగా, కళాశాల ఏజీఎం తిరుపతి, అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు, అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్టపడాలని, తద్వారా మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు హిత బోధ చేశారు.కార్యక్రమంలో భాగంగా, ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులలో జేఈఈ అడ్వాన్స్డ్, మెయిన్స్, ఎంసెట్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని, అలాగే ప్రథమ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఇది నూతన విద్యార్థులకు స్ఫూర్తిని నింపింది. అనంతరం, ముఖ్యఅతిథి డిఐ ఈఓ వి. గంగాధర్ ను శాలువాతో సత్కరించారు. చివరగా, విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఫ్రెషర్స్ డే వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి నృత్యాలు, పాటలు, నాటికలతో కెఎస్ఎల్ ఫంక్షన్ హాల్ మార్మోగిపోయింది. ఈ కార్యక్రమం నూతన విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపి, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసింది. ఈ కార్యక్రమంలో డిఐఈఓ శ్రీ వి. గంగాధర్ , ఏజీఎం తిరుపతి , అసోసియేట్ డీన్ రమేష్ రెడ్డి , అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నారాయణ జూనియర్ కళాశాలలో సరికొత్త విద్యా సంవత్సరానికి ఘనమైన ఆరంభాన్ని సూచిస్తూ ఈ ఫ్రెషర్స్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

### తెలంగాణ సంప్రదాయానికి
## సంస్కృతికి ప్రతీక బోనాలు

**మండల విద్యాధికారి మంతెన హేమలత**

**కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు**



**జమ్మికుంట, జూలై 20 (నినాదం):** తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ అని మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. శనివారం జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా బోనాల పండుగ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేటువంటి విధంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెత్తిన బోనాలు పెట్టుకుని నైవేద్యాలు సమర్పించారు. మండల విద్యాధికారి హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు చేసిన బోనాన్ని నెత్తిన పెట్టుకొని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి సంబరాలలో పాల్గొ న్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దబ్బెట రవీందర్ బలరాం విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, వాలంటీర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి హైస్కూల్లో ముందస్తు బోనాల జాతర

**విద్యార్థుల్లో అంబరాన్నింటిన సంబరాలు**



**జమ్మికుంట, జూలై 20 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులు ముందస్తు బోనాల జాతర ఉత్సవాలను ను ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల సహకారముతో బోనాలను వండి పక్కనే ఉన్న అమ్మవారి ఆలయంలో బోనాల నివేదనము చేశారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం మొదటి సారని, చాలా సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులు తెలిపారు. అనం తరం పాఠశాల ఆవరణములో జరిగిన సంబరాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే పాటలతో కోలాటం కార్య క్రమం నిర్వహించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమని,తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి తెలంగాణ సంస్కృతిని తెలుసుకోవడానికి ఇటువంటి పండుగలు ఎంతో దోహదం చేస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమ్ విద్యార్థులకు వివరించారు. మధ్యాహ్న భోజనములో మధ్యాహ్న భోజనముతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ మిఠాయిలను అందించారు. అనంతరము మెహందీ సెలబ్రేషన్ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణములో నిర్వహించగా విద్యార్థినీలు ఆ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతియేట ఆషాడ మాసములో తెలుగింటి ఆడపడుచులందరు గోరింటాకు పెట్టు కోడం అనవాయితీగా వస్తుందని ఈ కాలములో వర్షాలు బాగా కురువడం వలన స్త్రీల కాళ్ళల్లో రోగకారక క్రిములు చేరి అనారోగ్యాన్ని కలిగిస్తాయని అటివంటి క్రిములు దరిచేరకుండా గోరింట పనిచేస్తుందని, అంటే ఇందులో ఆరోగ్య సూత్రాలు కూడా దాగి ఉన్నాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్,సంతోష్ కుమార్, అవినాష్,స్రవంతి,రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### మినీ లేదర్ పార్క్ చర్మ కార్మికుల
## సంఘం నూతన కమిటీ ఎన్నిక

**జమ్మికుంట,జూలై 19 (నినాదం):** జమ్మికుంట:జమ్మికుంట మినీ లెదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాత కమిటీని రద్దు చేస్తూ



నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు గౌరవ అధ్యక్షులుగా మొలుగూ రాజు, జన్న కొండయ్య అధ్యక్షులుగా రామంచ రాజారాం ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రమేష్ ఉపాధ్యక్షులుగా మారేపల్లి పోశెట్టి గాదపాక భూమయ్య సముద్రాల రవి పులి వీరస్వామి సంయుక్త కార్యదర్శిగా ఈదునూరి సరోజన మంద రాధ మడిపల్లి లక్ష్మి ప్రచార కార్యదర్శిగా ఈదునూరి కిషోర్ కోశాధికారిగా చిట్యాల మొగిలి ముఖ్య సలహాదారులుగా రాచపల్లి మనేష్ శనిగరపు సంపత్ మారెపల్లి ఎమ్మెలా కార్యవర్గ సభ్యులుగా మడి పల్లి రాజేంద్రప్రసాద్ సదిరపు రమేష్ ఇల్లందుల రాజేందర్ మారపల్లి శ్యామ్ రామంచ అనిల్ మారపల్లి శారద కుమ్మరి కల గుల్లి రామయ్య వడ్లూరి రమేష్ మొలుగురి శ్రీనివాస్ వడ్లూరు సతీష్ మొలుగు మల్లయ్య తో పాటు పాల్గొన్నారు

## సన్రైజ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్, జులై 19(నినాదం)** మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ప్రతి ఒక్కరికి సేవ చేయాలని సంకల్పంతో సన్రైజ్ హాస్పిటల్స్, ఒల్లలా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోచమ్మవాడలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత రక్త పరీక్షలు బిపి,షుగర్, ఈసీజీ, తదితర పరీక్షలను చేసి ప్రతి ఒక్కరికి ఉచితంగా 50 వేల రూపాయల మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డావెంకటేష్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీధర్,క్యాంప్ ఇంచార్జ రాజేందర్,కోఆర్డినేటర్ సతీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను చేపట్టిన వోల్లాల శ్రీనివాస్ గౌడ్ ను వారి స్నేహితులను ప్రతి ఒక్కరూ అభినందించారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు అనేకం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమం లో కిషన్ రావు, కేంసారపు తిరుపతి, దాసరి అశోక్, ఆర్ సంపత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరీ

**చరిత్రలో నిలిచేలా పేదలకు సన్నబియ్యం పంపిణీ**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం గోరి కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం సంవత్సరం కాలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, కార్డుల్లో నూతన పేర్లు జత చేయడం చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 5967 నూతన రేషన్ కార్డులు, 10349 అదనపు కుటుంబ సభ్యులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్డులు మంజూరుతో 33,017 మంది సభ్యులు లబ్ది పొందుతున్నారని, అదనంగా 200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ, కుటుంబ సభ్యులు నమోదు చేయు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇంకనూ అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీ చేయడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో అవసరమని వీటి ద్వారా వివిధ రకాలైన ధ్రువీకరణ పత్రాలు జారీ, ఉచిత వైద్య సేవలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 8993 నూతన రేషన్ కార్డులు, 14949 మంది అదనపు కుటుంబ సభ్యులు నమోదు జరిగిందని తెలిపారు. ఈ మంజూరు ద్వారా 48,524 మంది సభ్యులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇందుకు గాను మొత్తం 300 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 6 కిలోలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత మేరకు కార్డులు మంజూరు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసిన వారందరికీ సమగ్ర విచారణ అనంతరం రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ప్రజలకు చాలా ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు గృహాల వద్ద మొక్కలు పెంచాలి



**కమలాపూర్ జులై 19 (నినాదం) :** మండలంలోని గునిపర్తి, ఉప్పల్ పల్లి ,ఉప్పల్ గ్రామాలలో గల నర్సరీలు, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పంచాయతీలు నిర్వహించే రికార్డులను శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి బాబు పరిశీలించారు. అదేవిధంగా ఉప్పల్ గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు పూలు,పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గల మహిళా సంఘాల సభ్యులు ఆయా గ్రామాల నర్సరీల నుండి 6 కంటే ఎక్కువ మొక్కలు తీసుకుని వారి గృహముల వద్ద పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యక్రమ అధికారి రమేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్‌కు ఎన్ఓసీ తీసుకోవాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ జులై 19( నినాదం) :** పట్టణ పరిధిలోని ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషన్ చేయాలంటే ఎన్ఓసి తీసుకోవాలని మిర్యాలగూడసబ్-కలెక్టర్ నారాయణ్ అమిత్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు మిర్యాలగూడ పట్టణ పరిధిలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పరిశీలించడం జరిగింది. రికార్డులను తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ కు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఎప్పటికప్పుడు రికార్డు రూములో భద్రపరిచి, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి అందించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు వారి వెంట సిబ్బంది రిజిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు అలాగే రిజిస్ట్రేషన్ కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సిబ్బందిని సూచించడం జరిగింది.

## యూరియా కొరత డీలర్ల సృష్టి




**నర్సంపేట, జులై 19(నినాదం) :** గత సంహోత్సరం కన్నా అధికంగా యూరియా ఉందని, కొరత డీలర్ ల సృష్టి అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార,రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని, రైతులు ఆందోళన చెందొద్దని తెలియజేశారు. సహకార సంఘం, వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలన్నారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకా కుండా ప్రతిపక్షాలు అల్ప సంతోషంతో రైతులను రెచ్చగొడుతూ పత్రికల్లో ప్రకటన కోసం హడావుడి చేస్తున్నారన్నారు. రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని,అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని ఎమ్మెల్యే మాధవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## కుక్కలు పందుల షెల్టర్ జోన్‌గా బీసీ వసతిగృహం

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్**





**మహదేవపూర్, జులై19(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని బీసీ విద్యార్థుల వసతి గృహం కుక్కలు పందులకు షెల్టర్ జోన్ గా మారిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు. శనివారం బీసీ వసతి గృహం సందర్శనకు వెళ్లిన ఆయన వసతి గృహాన్ని చూసి నివ్వెర పోయానని అన్నారు. వసతి గృహంలో విద్యార్థులతో పాటు కుక్కలు సహజీవనం చేస్తున్నాయని, వసతి గృహం చుట్టుపక్కల పందులు స్వైర విహారం చేస్తున్నాయని వసతి గృహం పూర్తిగా అపరిశుభ్రంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం కరెక్ట్ గా అందించడం లేదని ఈ వసతి గృహం పై అధికారుల పర్యవేక్షణ కరువైందని అన్నారు. వార్డెన్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అసలే వ్యాధులు ప్రభలే కాలం కావడం విద్యార్థుల కు కనీస సౌకర్యాలు లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యపు వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ ఉన్నారు.

## ఆధ్యాత్మిక క్షేత్రాలకు బస్సులు నడపబడుతున్నాయి




**డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి**

**మిర్యాలగూడ జులై 19 ( నినాదం) :** మిర్యాలగూడ డిపో నుంచి ఆధ్యాత్మిక క్షేత్రాలకు బస్ లు నడపబడుతున్నాయని డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డిపో నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం లకు సూపర్ లగ్జరీ బస్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నవరం, ద్రాక్షారామం, అంతర్వేది, పెనుగొండ, ర్యాలీ, ద్వారకాతిరుమల మొదలగు క్షేత్రాలు చూపించడం జరుగుతుంది. ఈనెల 25న శుక్రవారం బయలుదేరి, 27న ఆదివారం సాయంత్రం మిర్యాలగూడ తిరిగి వచ్చును..వివరాలకు... 9298 00 8888 సంప్రదించాలని కోరారు.

## విద్యార్థుల హాజరు ఎఫ్ఆర్ఎస్ ద్వారా పక్కాగా నమోదు చేయాలి

**ఎలుకతుర్తి మోడల్ స్కూల్ ఆకస్మిక తనఖీ చేసిన జిల్లా విద్యాధికారి డీ.వాసంతి**



**ఎల్కతుర్తి.జులై19(నినాదం):** విద్యార్థుల హాజరు ఎఫ్ ఆర్ ఎస్ పక్కాగా నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి డి. వాసంతి తెలిపారు. ఎల్కతుర్తి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా విద్యాధికారి డి. వాసంతి ఆక స్మికంగా తనఖీ చేశారు. విద్యార్థుల్లో హాజరు ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి డి. వాసంతి తెలిపారు. పాఠ శాలలోని లైబ్రరీని, సైన్స్ ప్రయోగ శాలను, జిల్లా విద్యాధికారి డి. వాసంతి పరిశీంచారు. ఉపాధ్యాయులు లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ ను ఉపయోగించి విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, సైన్స్ దృక్పథాలను అలవర్చాలని సూచించారు. ఉపాధ్యాయులబోధన తీరును, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలను డి.ఈ.ఓ వాసం తి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావే శం నిర్వహించి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింతగా పెంచేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ప్రిన్సిపాల్, జీ సీ డి ఓ సునీత,యం ఈ ఓ సత్యనారాయణ, సీఆర్పీ పీ. రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం ఆశ్రమంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సీడీపీవో మమత**



**మిర్యాలగూడ జులై19 (నినాదం) :** వృద్ధాశ్ర మంలో మౌలిక సదుపాయాలను కల్పించాలని సీడీపీఓ మమత అన్నారు శనివారం గురు సాయి వెల్ఫేర్ అసోసియేషన్" అవంతిపురం వృద్ధాశ్రమం ను మరియు " సంరక్ష ఓల్డేజ్ హోమ్బాపూజీ నగర్, మిర్యాలగూడ వృద్ధాశ్రమం ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నందు ఉన్న మౌలిక వసతులు అయిన భోజనం, రూమ్స్, మంచి నీటి సదుపాయం,టాయిలెట్స్,వంటగది పరిశుభ్రత తదితరుల వసతులను ప్రత్యేకంగా పరిశీలిం చడం జరిగింది. అదేవిధంగా వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసు కుని, వారికి అవసరమైన మెడిసిన్ మరియు మీడికల్ కిట్స్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అవంతిపురం అత్యవసర ఆరోగ్య పరిస్థితులు ఉన్నప్పుడు, సమీప పీహెచ్ డాక్టర్ యొక్క సేవలను వినియోగించుకోవాలని తెలప డం జరిగింది. అవంతిపురం ఆశ్రమ నిర్వా హకులు మోహన్ రెడ్డి గబాపూజీ నగర్ ఆశ్రమ నిర్వాహకులు రమేష్ సూపర్వైజర్ రాధిక ,బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రత వ్యాధుల పట్ల అవగాహన



**నూతనకల్, జులై19 (నినాదం) :** మండల కేంద్రంలోని బీసీ,ఎస్సీ బాలిక,బాలుర హాస్టల్లో సీహెచ్ చరణ్ ఆధ్వర్యంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు విద్యార్థులకు వచ్చే సీజనల్ వ్యాధు లపై ముందస్తు జాగ్రత్తలు చెప్పారు. వ్యాధుల బారిన పడినట్లు సమాచారం వచ్చిన వెంటనే రంగంలోకి దిగి చికిత్స అందిస్తామని ఈగలు,పరిశుభ్రత, నిల్వ నీరు, మురుగునీరు, దోమకాటుతో అతిసారా, కామెర్లు, టైఫాయిడ్,మలేరియా,కలరా డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నాయని విద్యార్థి, విద్యార్థులు అప్రమత్తం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ అంజయ్య, జ్యోతి,రాజు వైద్య సిబ్బంది నగేష్,పుష్ప, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



**కోదాడ,జులై 19(నినాదం):** ఎస్ఎస్సి పరీక్షల్లో జిల్లాస్థాయి ప్రధాన ర్యాంకుతో పాటు ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన పేద విద్యార్థులకు కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ ఆధ్వర్యంలో గత ఎస్ఎస్సి పరీక్షలలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించి ట్రిపుల్ ఐటీ సీట్లు పొందిన తాళ్లూరి రేఖశ్రీ కి 5000 రూపాయలు, అలాగే ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన నరేంద్రకు 5000 రూపాయలు చొప్పున మొత్తం పదివేల రూపాయలను వారికి క్యాష్ బహుమతి అందించడం జరిగింది. జిల్లాస్థాయి ర్యాంకు , ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించటం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని సంఘ నాయకులు అభినందించారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, ఎర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరు హనుమంతరావు, రావెళ్ళ కృష్ణారావు, వేమూరు విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్ వేమూరు రామయ్య ఉపాధ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనను సక్సెస్ చేయాలి

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 21న రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఘోరి కొత్తపల్లిలో కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం, గణపురంలో పోలీస్ సర్కిల్ కార్యాలయం, చెల్పూర్ బస్ స్టాండ్, గ్రంథాలయ భవనం, టాస్క్ ఆధ్వర్యంలో యూత్ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవాలు జరగనున్నాయని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే, లబ్ధిదారులకు ఇందిరమ్మ రెండు పడకగదుల ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు

**కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని**



**వరంగల్ బ్యూరో (నినాదం) :** ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు. శనివారం రోజున కాజీపేట మండలానికి సంబంధించిన 42 మంది లబ్ధిదా రులకు రూ. 42,04,842 ల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులు ఎటువంటి దళారులకు నమ్మవద్దని తెలిపారు. పెళ్లి చేసిన ఇంటికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్ బదిలీ చేసే విషయంలో డీటీడీఓ తాత్సారం

**మిర్యాలగూడ జులై 19 ( నినాదం) :** నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి చత్రు నాయక్ గిరిజన బాలుర హాస్టల్ ను బదిలీ చేసే విషయంలో తాత్సారం చేస్తున్న కాలయాపన చేస్తున్నరని మాజీ జడ్పీటీసీ భారతి భాస్కర్ నాయక్,మాజీ సర్పంచ్ లు సైదయ్య,రాజు,గౌతమి,పాండు నాయక్ ఆరోపించారు. నియోజక వర్గంలోని ఒక మండలంలో ఎక్కువ హాస్టల్ వుండి విద్యార్దులు లేకపోవడంతో ఖాళీగా ఉన్న హాస్టల్ ను అదే నియోజక వర్గంలోని గిరిజన విద్యార్దులు ఎక్కువగా మరో మండలం చెన్నైపాలెం గ్రామానికి బదిలీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిని కోరగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సదురు అధికారి కోరి నెల రోజులు దాటుతున్న అదిగో, ఇదిగో అంటూ కాలం గడుపుతున్నారని చెప్పారు. ఇప్పటికే రెండు సార్లు పాఠశాలలో వచ్చి వసతులు చూసుకొని వెళ్లిన సదరు అధికారి ఎందుకు తాత్సారం చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మళ్ళీ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తామని,నల్గొండ కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్తామని వారు చెప్పారు.

## ఛలో గన్ పార్క్ విజయవంతం చేయాలి

**ఉద్యమకారుల ఫోరం నాయకులు రవీందర్‌రెడ్డి**

**భూపాలపల్లి జులై 19, (నినాదం):** కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 22న హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద చేపట్టిన యాత్రకు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు మందల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యమకారున్ని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలని, ఉద్యమకారునికి 250 గజాల స్థలం ఇవ్వాలని, పెన్షన్స్ సౌకర్యం, ఉచిత రైల్వే, బస్సు సౌకర్యం, పదివేల కోట్ల ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై ఈనెల 22న తలపెట్టిన ఛలో గన్‌పార్క్ ఉద్యమకారుల యాత్రలో ఉద్యమకారు లు పాల్గొనాలని ఈసందర్భంగా కోరారు.

## శీతల తండాలో ఘనంగా తీజ్ పండుగ



**హుజూర్ నగర్,గరిడేపల్లి జులై 19 (నినాదం) :** గరిడేపల్లి మండల కేంద్రంలోని శీతల తండా గ్రామంలో గిరిజనుల శనివారం తీజ్ పండుగ ఘనంగా నిర్వహించారు తీజ్ పండుగను గిరిజన సంస్కృతిలో ఒక ముఖ్యమైన పండుగగా జరుపుకుంటారు తీజ్ సంస్కృతిని ఆరాధించే పండుగ తీజ్ పండుగ. బతుకమ్మ పండుగను పోలి ఉంటుంది ఈ పండుగ గిరిజన శక్తి హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు అంజి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోధుమ లను తొమ్మిది రోజులు బుట్టలలో నానబెట్టి బుట్ట వద్ద ప్రతిరోజు సాయంత్రం సాంప్రదాయంగా పూజలు నిర్వహించి సంతోషంగా నృత్యాలు చేస్తారు తొమ్మిది రోజులు పూర్తయ్యక మొక్కలలో కొన్నిటిని గిరిజనులు పెద్దల తలపాకలో ఎత్తుకొని వాటిని సమీక్షంలోని చెరువులలో వదిలారు అనంతరం బుట్టలను ఎత్తుకొని వచ్చిన యువతులు వాళ్ళు సోదరుల కాళ్ళు కడిగి ఆశీస్సులు తీసుకుంటారు బంజారా మహిళలు సాంప్రదాయ దుస్తులతో ఆటపాటలతో నృత్యాలు చేస్తూ డప్పు సప్పుల్ల మధ్య ఊరిగింపు గా వస్తారు భక్తి భావంతో తొమ్మిది రోజులు పాటు ఉపవాసలు ఉండి ఉత్సవాలు నిర్వహించారు వర్షాలు మంచిగా కురవాలని పాడిపంటలు పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకూడదని గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ మొక్కులు తీసుకున్నారు.

## 24 జాబ్ మేళా నిర్వహణ

**-జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు**

**పెద్దపల్లి,జూలై(నినాదం):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 24న గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెం.225 పైన నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్ సంస్థలో (67) ఇట్టి పోస్టులకు గాను విద్యా అర్హత పదవ తరగతి.ఇంటర్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, ఎంబిఎ మరియు ఆపై చదివిన వారు అర్హులని, వీరి వయస్సు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. ఇట్టి పోస్టులకు యువతీ, యువకులకు అర్హత కలదు. ఆసక్తి ఉన్నవారు జూలై 24న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెం.225 పైన గల జిల్లా ఉపాధి కార్యాలయం, వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరా లకు 9391420932, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు



**నస్పూర్, జులై 19(నినాదం):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అని ఎయిమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మైదం రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ లోని ఎయిమ్స్ హై స్కూల్ లో బోనాల పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్ళు, నాట్యాలతో పాఠశాల నుంచి స్థానిక పోచమ్మ గుడికి వెళ్లి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగా కురువాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.


## 26న మందకృష్ణ రాక

**ఆసిఫాబాద్, జూలై 19 ( నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని కోయపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మా ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాను మాదిగ ఇన్చార్జ్ నిట్టూరి శ్రీశైలం అధ్యరంలో శనివారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 26న కాగాజ్ నగర్ పట్టణంలో మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు చెప్పారు.



# స్వామిపై మమకారం...





### ఆలయ అభివృద్ధిలో సహకారం

- దేవుడికి సేవ చేయాలనే సంకల్పం
- సొంత ఖర్చులతో మునుపెన్నడు లేనివిధంగా అభివృద్ధి
- ఆలయ చైర్మన్ పల్ల మురళి
- సకల కోరికలు నెరవేర్చే వేణుగోపాలస్వామివందల ఏళ్ల చరిత్ర
- కలిగిన వేణుగోపాలస్వామి దేవాలయం

**సుల్తానాబాద్, జూలై 19(నినాదం):**

**వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్గా పదవీ బా ధ్యతలు స్వీకరించినప్పటి నుండి దశలవారీగా పలు అభివృద్ధి పనులు చేశామని, తమ తాతల తండ్రుల కాలం నుండి వేణుగోపాల స్వామిని ఆ రాధిస్తున్నట్టు చైర్మన్ మురళి అన్నారు. దేవుడికి సేవ చేయాలనే సంకల్పంతో వేణుగోపాలస్వామి ఆలయంలో తన సొంత ఖర్చులతో పాటు భక్తుల సహకారంతో ఆలయాన్ని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పరిచారు. ఆలయ అభివృద్ధి లక్ష్యంగా దృఢ సంకల్పం ఏర్పాటు చేసుకొని అ భివృద్ధి పనులకు ఎనిమిది లక్షల రూపాయల సొంత డబ్బులు బ్యాంకులో డిపాజిట్ చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకున్నా ఆలయాన్ని అభివృద్ధి పరచడంలో వెనుకడుగు వేయలేదు. బాధ్యతలు స్వీకరించడమే ప్రథమం దేవాలయం పేరుపై ఉన్న విద్యుత్ పాత బకాయి లను 15వేల రూపాయలను పూర్తిగా చెల్లించా రు.వేణుగోపాలస్వామి గర్భాలయంలో 15000 రూపాయలతో మార్పులు ఏర్పాటు చేశారు.**

వం దేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం, శివాలయం పైన గల స్లాపు పూర్తిగా దెబ్బతిని వర్షానికి ఉర వడం వలన ఇరువు ఆలయాలకు దాదాపు లక్ష రూపాయల వ్యయంతో స్లాపును పునర్నిర్మించా రు. వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్గా పదవీ బా ధ్యతలు స్వీకరించినప్పటి నుండి దశలవారీగా పలు అభివృద్ధి పనులు చేశామని, తమ తాతల తండ్రుల కాలం నుండి వేణుగోపాల స్వామిని ఆ రాధిస్తున్నట్టు చైర్మన్ మురళి అన్నారు. దేవుడికి సేవ చేయాలనే సంకల్పంతో వేణుగోపాలస్వామి ఆలయంలో తన సొంత ఖర్చులతో పాటు భక్తుల సహకారంతో ఆలయాన్ని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పరిచారు. ఆలయ అభివృద్ధి లక్ష్యంగా దృఢ సంకల్పం ఏర్పాటు చేసుకొని అ భివృద్ధి పనులకు ఎనిమిది లక్షల రూపాయల సొంత డబ్బులు బ్యాంకులో డిపాజిట్ చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకున్నా ఆలయాన్ని అభివృద్ధి పరచడంలో వెనుకడుగు వేయలేదు. బాధ్యతలు స్వీకరించడమే ప్రథమం దేవాలయం పేరుపై ఉన్న విద్యుత్ పాత బకాయి లను 15వేల రూపాయలను పూర్తిగా చెల్లించా రు.వేణుగోపాలస్వామి గర్భాలయంలో 15000 రూపాయలతో మార్పులు ఏర్పాటు చేశారు. వం దేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం, శివాలయం పైన గల స్లాపు పూర్తిగా దెబ్బతిని వర్షానికి ఉర వడం వలన ఇరువు ఆలయాలకు దాదాపు లక్ష రూపాయల వ్యయంతో స్లాపును పునర్నిర్మించా రు. ఆలయంలో శాశ్వత నీటి సరఫరకు బోర్వెల్ నుండి ఆలయం మొత్తం కు 40 వేల రూపాయ లతో పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లు చైర్మన్ తెలిపా రు. దీంతోపాటు వేణుగోపాలస్వామి ఆలయంలో ఇన్వర్టర్ ఏర్పాటు కోసం 35000 వెచ్చించినట్లు, పూర్తిస్థాయిలో ధ్వంసమై ఉన్న విద్యుత్ లైన్లను నలభై వేల రూపాయలతో తిరిగి ఏర్పాటు చేశా రు. నిరంతరం ఎల్లవేళలా భక్తులు ఎప్పుడు వచ్చి నా దైవ దర్శనం కలిగే విధంగా శివాలయానికి నూతనంగా ఐరన్ డోర్స్ సైతం ఏర్పాటు చేశారు. ఆలయాలు అభివృద్ధి చెందాలంటే దానికి ప్రధాన వ్యక్తులు పూజారులని గ్రహించి వారికి శాశ్వత వేతనం చెల్లించడం కొరకై అహర్నిశలు శ్రమించి పెద్దపల్లి, కోరుట్ల తదితర పట్టణాల అనేకసార్లు తిరిగి అప్పటి దేవదాయ శాఖ మంత్రి రత్నాకర్ రావు కు విన్నవించి పూజారులకు వేతనం ఇప్పిం చేందుకు కృషి చేశారు. ఆలయ ప్రాంగణం లో ఉత్సవ మూర్తుల సేవకై 14వేల రూపాయలతో చిన్నపల్లెకిని ఏర్పాటు చేశామన్నారు. గత రెండు సంవత్సరాల నుండి కనివిని ఎరగని రీతిలో బ్ర హ్మోత్సవాలను తానే సొంతంగా మూడు లక్షల రూపాయలు వెచ్చించి అంగరంగ వైభవంగా నిర్వ హించారు. దీనితోపాటు ధ్వజస్తంభాలకు గ్రానైట్ వేయుట, సుల్తానాబాద్ పట్టణానికి చెందిన తమ పళ్ళ వంశస్తుల సహకారంతో ఉమ్మడి జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఆలయానికి బ్రహ్మాండమైన ప్రతాన్ని మూడు లక్షల వ్యయంతో ఏర్పాటు చేశా రు. కోతుల బెడదతో కరెంట్ సర్వీస్ వైర్లు తెగిపో వడంతో తిరిగి ఏర్పాటు చేశారు. శివాలయం గర్భ గుడి అభిషేకం నీరు బయటకు వెళ్ళుటకు ఎన్ని గుడుగుంతా ఏర్పాటు చేయడం, ఇరువు ఆల యాలకు వచ్చే కరెంటు బిల్లు సుమారు ?1000 తానే స్వయంగా చెల్లించడం ఇలాంటివి చేస్తూ ఉన్నారు. తాను స్వయంగా ఆలయాన్ని అభివృద్ధి పరుస్తూ భక్తుల సహకారంతో రెండు ఆలయాల ధ్వజ స్తంభాలు పూర్తిగా పాడవడంతో వాటిని కూ డా నిర్మించారు. వీటితోపాటు లక్ష్మీ అమ్మవార్ల గు డికి స్టాబ్ గ్రిల్ డోర్స్ మర్రిచెట్టు కింద నాగేంద్రుడు ప్రతిష్ట నవగ్రహాల ప్రతిష్ట శివాలయంలో సుబ్రహ్మ ణ్యస్వామి ప్రతిష్ట లను చేసినట్టు తెలిపారు. ఆల యానికి ఒక స్థిర ఆదాయం వచ్చేందుకు సమాలో చనచేసి రహదారి వెంబడి రూములను నిర్మించి వాటిని వర్తక వ్యాపారులకు అద్దెకిచ్చా అన్నారు. ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తులకు గుడి వెన కాల 15 లక్షల రూపాయలతో కాలక్షేప మండపం నిర్మించడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ వారు ఆల యానికి సంబంధించిన రూమ్ కూల్చివేయడంతో దేవాలయం సామాగ్రిని భద్రపరిచేందుకు కాలక్షేప మ మండలం వద్ద ప్రత్యేకమైన రూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లక్ష 50 వేల రూపాయ లతో యాగశాల నిర్మాణం బోర్వెల్ నిర్మాణం వేణు గోపాల స్వామి ఆలయంలో చోరీకి గురికాబడిన విద్యుత్ పరికరాలు 20వేలతో తిరిగి ఏర్పాటు చే యడం జరిగిందని అన్నారు. చైర్మన్ అనే పదవితో సంబంధం లేకుండా నిరంతరం దేవుడికి సేవ చే యాలనే ఒకే ఒక్క ఆలోచనతో ఆలే అని అభి వృద్ధి పరచడం జరుగుతుంది అని అన్నారు. తా ను చైర్మన్ కాకముందే సుల్తానాబాద్ లో గల ఇ తర ఆలయాలకు అనేక సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు.

## ఛలో గన్ పార్క్ విజయవంతం చేయాలి

**మంథని జూలై 19 (నినాదం):** ఛలో గన్ పార్క్ కార్యక్రమం విజయవంతం చేయా లని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యమకారున్ని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలని, ఉద్యమకారునికి 250 గజాల స్థలం ఇవ్వాలని, పెన్షన్స్ సౌకర్యం, ఉచిత రైల్వే, బస్సు సౌకర్యం, 100 కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. సమస్యల సాధనకై ఈనెల 22న చేపట్టే ఛలో గన్ పార్క్



ఉద్యమకారుల యాత్రను చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, అసెంబ్లీ కన్వీనర్ బత్తుల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, రామగిరి మండల అధ్యక్షులు శ్రీనివాసచారి, పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు

**మంథని టౌన్ జూలై 19 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రసిద్ధిగాంచిన బోనాల జాతర మహోత్సవాన్ని మంథని పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు బోనాల పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురువాలనీ, పాడిపంటలు అధికంగా పండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు .అనంతరం పాఠశాల నుండి బోనాలను ఊరేగింపుగా స్థానికంగా ఉన్న



గ్రామ దేవాలయం పోచమ్మ గుడి వరకు విద్యార్థిని, విద్యార్థులు ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు .ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. జాఫర్, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

**పెద్దపల్లి,జూలై 19(నినాదం):** సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారని గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.శనివారం శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ ఫలితాలలో బీకాం,బీఎస్సీ మరియు బీబీఏ విభాగం నుండి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులు ఆకుల శ్రీలేఖ 9.28,వాసాల సింధుజ 9.18, భూతగడ్డ మహేశ్వరి 9.13, భీముని కీర్తన 9.02, బాతుల స్వప్న 9.01, గోనె మధుమిత 9,బొడ్డుపల్లి శాలిని 9, సాత్విక వేమూసాని 9,జమ్మికుంట సాయి మేఘన 9,కల్లేపల్లి అక్షిత 8.85, సనా 8.85,మెండే వందన 8.82, ఎస్జీపీఏ సాధించడం జరిగిందనీ 8.0 పైగా ఎస్జీపీఏ 86 మంది విద్యార్థులు సాధించారని, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను



కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ అభినందిస్తూ ప్రతి సెమిస్టర్ లాగానే ఈ సెమిస్టర్ లో కూడా చక్కటి ఫలితాలు సాధించాలని కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉన్నతమైన స్థానంలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ జె.రవీందర్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## పాఠశాలలో బోనాల సంబురాలు



**నస్పూర్, జులై 19(నినాదం):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అని ఎయిమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మైదం రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ లోని ఎయిమ్స్ హై స్కూల్ లో బోనాల పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్ళు, నాట్యాలతో పాఠశాల నుంచి స్థానిక పోచమ్మ గుడికి వెళ్లి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగా కురువాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు రమణారెడ్డి, రాజు పాల్గొన్నారు.

## 23న మినీ జాబ్ మేళా

**మంచిర్యాల ప్రతినిధి జులై 19(నినాదం):** జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు ఈ నెల 23వ తేదీన ఉదయం 10.30 గంటలకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. టాటా స్ట్రైవ్ (25 పోస్టులు-హైదరాబాద్లో), ఎల్అండ్ టీ ఫైనాన్స్ (20 పోస్టులు-మంచిర్యాలలో), ఆర్.బి.ఎల్. బ్యాంక్ (50 పోస్టులు-హైదరాబాద్లో), హెచ్.డి.బి. ఫైనాన్షియల్ సర్వీసెస్ (50 పోస్టులు-హైదరాబాద్లో), పాక్స్వే (15 పోస్టులు-హైదరాబాద్లో), హాప్పీ మొబైల్స్ (20 పోస్టులు-మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో), సీతారాం స్పిన్నర్స్ ప్రై.లి. (100 పోస్టులు-మేడ్చల్లో), బిగ్-సి మొబైల్స్ (10 పోస్టులు-మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ లలో) సంస్థలలో అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా వివిధ విభాగాలలో పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాల కోసం 9502786438, 7702284181, 9963452486, 9110368501 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## వర్షాకాలం బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల ప్రతినిధి, జూలై 19(నినాదం):** వర్షాకాలంలో ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అధికారులతో కలిసి ఉత్పత్తి ఉత్పాదకత రక్షణ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు ఉత్పత్తి మరియు ఉత్పాదకత రవాణా వీలైనంత ఎక్కువ చేయాలని అలాగే ఉపరితల గనులలో నిర్దేశిత ఓబి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలని



పేర్కొన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు ఆయా గనుల విభాగాల అధికారులు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ మెహతా , ఎస్ ఓ టు జీఎం సత్యనారాయణ, వివిధ గనుల మేనేజర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల వినూత్న ఆలోచనలకు తోడుగా మేముంటాం

**మంథని జూలై 19 (నినాదం):** విద్యార్థుల వినూత్న ఆలోచనలకు ప్రేరణగా, తోడుగా మేముంటామని డ్రీమ్స్ స్టార్ట్ నిర్వాహకులు రాకేష్ పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణంలోని ప్రభుత్వ



గిరిజన గురుకుల, మైనార్టీ గురుకుల (బాలికలు) పాఠశాల/కళాశాల తోపాటు ఎక్లాస్ పూర్ హైస్కూల్లో డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్వర్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక ఆధునికత పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, మమతా స్వప్న, ప్రోటో టైప్ స్పెషలిస్ట్ వంశీ బృందం విద్యార్థులకు సాంకేతిక జ్ఞానం పైన అవగాహన కల్పించి విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు తమ ప్రతిభను వెలికి తీసేందుకు గొప్ప వేదిక నిలుస్తాయని వారు తెలిపారు.

## కృష్ణవేణిలో బోనాల వేడుకలు

**గోదావరిఖని జులై 19 (నినాదం)** గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాలలో బోనాల వేడుకలను ఘనంగా న్విహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధార ణలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేయడం ఎంతో అవసరమని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారిలో భక్తి, నైతికత, పౌరాణిక జ్ఞానం





పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు

**మంథని జూలై 19( నినాదం):** మంథని పట్టణంలోని కాకతీయ పాఠ శాలలో తెలంగాణ బోనాల సంద ర్భంగా శనివారం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోనమెత్తారు. కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో శోభయాత్ర సాగింది.



ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంథని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేశారు. కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. మంథని డివిజన్లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాకతీయ పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### మాదిగలకు తొమ్మిది శాతం

## రిజర్వేషన్ అమలుపరచాలి

**-డాక్టర్ పిడమర్తి రవి**



**హైదరాబాద్, నినాదం న్యూస్ :** ఉస్మానియా యూనివర్సిటీలో త్వరలో నియమించే పీహెచ్డీ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ నోటిఫికేషన్ లో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి గారికి వినతి పత్రం అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారు. భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో వర్గీకరణ అమలైన సందర్భంగా ఈ వర్గీకరణ ఫలాలను అన్ని సామాజిక వర్గాలకు అందే విధంగా అధికారులు పనిచేయాలని అన్నారు. మాదిగలకు 9% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్ద కాలాలుగా మాదిగలు విద్యా ఉద్యోగ రంగాలలో తీవ్రంగా వెనుకబాటు తనానికి లోనయ్యారని ఈ సమస్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పరిష్కారం లభించింది కాబట్టి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ , రాష్ట్ర అధ్యక్షులు చాగంటి రాజేష్, ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి రహీం, దేవరకొండ నరేష్, ఓయూ ఇంచార్జ్ కల్వకుర్తి శ్రీశైలం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు పరామర్శ



**మంథని జూలై 19 (నినాదం):** ముత్తారం మండలం లక్కారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ అగ్గిమల్ల సతీష్ కుమార్తె అక్షయ ను శనివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామానికి చెందిన నల్లవెల్లి మొగిలి మరణించగ వారి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు

**హన్మకొండ 19 జులై (నినాదం):** శనివారం నారాయణ స్కూల్, వరంగల్ ఓ ఎన్ సి ఎస్ లో బోనాల ఉత్సవం ఘనంగా జరిపారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకత కలిగిన పౌరాణిక పండుగ బోనాలు నారాయణ స్కూల్ వరంగల్లో ఆదరణతో, సంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ సంపూర్ణంగా పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వేషధా రణలో కళాకళలాడుతూ బోనం మోసారు. పోతు రాజుల వినూత్న నృత్యాలు, స్థానిక సంగీత నృత్య ప్రదర్శనలతో కార్యక్రమం మరింత



రంజకంగా సాగింది. ఈ సందర్భంగా వరంగల్ జోనల్ డి జి ఎం రిజ్వానా్రమాన్ మాట్లాడుతూ... "బోనాలు మన తల్లి భక్తిని, తెలంగాణ సాంప్రదాయ విలువలను ప్రతిబింబించే



పండుగ. ఇలాంటి ఉత్సవాల ద్వారా పిల్లల్లో మన సంస్కృతి పట్ల గౌరవం, భావన కలుగుతుంది. విద్యార్థులు పాఠశాలలో చదువు మాత్రమే కాదు, తమ తాత్కాలిక సంప్రదాయాలపై కూడా అవగాహన కలిగి ఉండాలి," అని తెలియజేశారు. ప్రిన్సిపాల్ వి అలేఖ్య, అకాడమిక్ డిన్ రాజశేఖర్, కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శిరీష, శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ అనూష పాల్గొన్నారు.

# ఇక స్ట్రైయిట్ ఫైట్



## స్ట్రీట్ ఫైట్ కాదు.. నా చరిత్ర ప్రజలకు తెలుసు
## ప్రతి మండలంలో ఆఫీసు.. కార్యకర్తలు కుంగిపోవద్దు
## పది రోజులకు ఒకసారి హుజురాబాద్ వస్తా
## హుజురాబాద్ నాయకులతో ఎంపీ ఈటల రాజేందర్



**జమ్మికుంట, జూలై 20 (నినాదం):**
రాజకీయాలలో కానీ నిజజీవితంలో కానీ నాది స్టేట్ ఫైటే కానీ స్ట్రీట్ ఫైట్ కాదని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం శామీర్పేటలోని ఈటల ఇంటికి హుజురాబాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నియోజకవర్గ పరిధిలో 20 ఏండ్లుగా ఈటల వెంట నడిచిన తమకు పార్టీలో ఎలాంటి పదవులు దక్కడం లేదని, తమను చెల్లనీ రూపాయిగా చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ వర్గం తమను పట్టించుకోవడం లేదని ఈటలకు ఫిర్యాదు చేశారు. అనంతరం రాజేందర్ మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖరరెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని.. వీరుడు ఎక్కడ భయపడడని వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీలో అన్ని రకాల అంశాలు పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. తనకు మీదికి ఒక మాట.. లోపల మరొక మాట మాట్లాడటం రాదనీ, కాలం చాలా గొప్పదనీ వెల్లడించారు. తాను బాజప్తా మాట్లాడతానని, బేజాప్తా మాట్లాడటం తనకి రాదనీ స్పష్టం చేశారు. హుజురాబాద్ చైతన్యానికి మారుపేరు అని, మనకు మనంగా బీఆర్ ఎస్ నుంచి బయటకు రాలేదనీ, బయటకి వెళ్లగొట్టారనీ పేర్కొన్నారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలు ఉం టాయనీ, వాటిని తట్టుకున్నామని, 2021 నుంచి గులాబీ పా ర్టీలో నరకం అనుభవించానని గుర్తుచేసుకున్నారు. ప్రజలు ఎప్పుడూ మోసం చేయరనీ పేర్కొన్నారు. సైకో, శాడిస్ట్, ఎవడో.. ఎవరి అండతో ధైర్యం చేశాడో.. బీ కేర్ ఫుల్ బిడ్డా అని హెచ్చరించారు.తాను శత్రువుతో నేరుగా కొట్లాడతానని, కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకోవడం రాదనీ చురకలంటించారు.

**జిల్లాలో నా అడుగు పడనీ పల్లె లేదు...**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తన అడుగు పడని పల్లె లేదనీ ఈటల పేర్కొన్నారు. ధీరుడు వెనుదిరగడనీ, ఎంత వరకు ఓపిక పట్టాలో తనకి తెలుసన్నారు.హుజురాబాద్ లో గత 20 ఏళ్లుగా ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోలేదనీ పేర్కొన్నారు. హుజురాబాద్ లో 2019 లోకసభ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ కు 53 వేల మెజార్టీ వచ్చిందనీ గుర్తు చేశారు.

**కార్యకర్తల వెంటే ఉంటా...**
వ్యక్తులు ఎదకుండా పార్టీ బలపడలేదని మాజీ మంత్రి రాజేందర్ పేర్కొన్నారు.తాను హుజురాబాద్ వస్తానని, మీ వెంటే ఉంటా.. మిమ్మల్ని గెలిపించుకుంటానని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పదిరోజులకు ఒకసారి హుజురాబాద్ వస్తానని, నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఆఫీస్ ఉంటుందనీ హామీ ఇచ్చారు. కార్యకర్తల ఆవేదన తనకు అర్థమైందని చెప్పారు. కార్యకర్తల రాజకీయ అవసరాలు తీర్చలేనంత నిస్సహాయంగా లేననీ, తన అనుభవం వాడుకుంటే పార్టీకి ఉపయోగపడుతుందనీ వెల్లడించారు. పదవులే పరమధిగా భావించే వాడిని కాదని, ఏ పార్టీలో పనిచేస్తే ఆ పార్టీకి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

**కోవర్ట్ ల గురించి బాధ పడొద్దు...**
కోవర్టులు రాజకీయాల్లోనే కాదు అన్నింట్లో ఉంటారని, వారి గురించి బాధపడొద్దని ఈటల కార్యకర్తలకు సూచించారు. కురుస స్వభావులు.. మిమ్మల్ని చూసి నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదనీ విమర్శించారు. పార్టీలో కొత్త, పాత వాళ్ళు అనే భావన లేదని,ఎవరి దయాదక్షిణ్యాలు అవసరం లేదని చెప్పారు.

### పామాయిల్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను

# కట్టుదిట్టంగా పూర్తి చేయాలి

**సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు సిద్ధం చేయాలి**

**పామాయిల్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సమీక్ష**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, జూలై 19(నినాదం):**
పామాయిల్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష శనివారం పామాయిల్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని,ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు కొనుగోలు చేయాలని, ముందుగానే స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకుంటే వాటి పోషక విలువలు తగ్గిపోతాయని, దీనిపై వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో పామాయిల్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 10శాతం లక్ష్యం కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాబోయే రబీ సీజన్ లో పెద్ద ఎత్తున రైతులు పామాయిల్ సాగు చేసేలా చూడాలని, 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.సిద్దిపేట లో నూతన ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిందని మరో నెల రోజులలో ప్రారంభమవుతుందని అన్నారు.ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్,జూలై19(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలో పెద్ద వాగు వద్ద రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాలతో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప గుడి నిర్మాణానికి మరో సారి వెన్నుదన్నుగా నిలిచి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన ఉదారతను చాటుకున్నారు. నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప ఆలయ నిర్మాణాన్ని శనివారం ఉదయం సందర్శించారు. రాష్ట్ర మంత్రికి అయ్యప్ప సేవా సమితి సబ్యులు, గ్రామస్తులు, నాయకులు ఘన స్వాగ తం పలికి శాలు వాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనుల వివరాలను కమిటీ సభ్యులచే అడిగి తెలుసుకున్నారు. ప్రత్య క్షంగా, పరోక్షంగా, వస్తు సామాగ్రి రూపేనా వెల కట్టలేని సహా య సహకారాలు అందించడమే కాకుండా.. నగదు రూపేనా గతం లోనే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించినప్పటికీ, శనివారం మరో నాలుగు లక్షల రూపాయలు గుడి నిర్మాణానికి విరాళంగా మొత్తం నగదుగా 5 లక్షల రూపాయలు నిర్మాణ కమిటీకి అందజేసి మరోమారు తన గొప్ప మనసును చాటుకున్నారు. గుడి నిర్మాణంలో రాజకీయాలకు, పార్టీలకు తావు ఉండకూడదని, అందరూ ఐక్యమత్యంతో గుడి నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు స్పష్టం చేశారు. అందరి సహకారంతో గుడి నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సబ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించిన జమ్మికుంట

### ముున్సిపల్ కమిషనర్, అధికారులను, సిబ్బందిని అభినందించిన సిడిఎంఏ



**జమ్మికుంట, జూలై 19 (నినాదం):**
రాష్ట్రంలో ఉన్న 143 మున్సిపాలిటీల పరిధిలో గతంలో ఇంటి పన్ను వసూళ్లలో రెండు ఆర్థిక సంవత్సరాలు మొదటి సాధించి అరుదైన చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించడం అభినందనీయమని సిడిఎంఏ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అధికారులను, సిబ్బందిని అభినందించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలలో 92వ స్థానం, దేశంలో ఉన్న 4416 మున్సిపాలిటీలలో 1216వ స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ నిల్వగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలకు జమ్మికుంట మున్సిపాలిటీ 17వ స్థానం, దేశంలో 4589 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ 217వ స్థానం సాధించడం హర్షణీయమని ఆయన అన్నారు. స్వచ్ సర్వేక్షన్ లో జమ్మికుంట 17వ స్థానంలో నిలిపే విధంగా కష్టపడ్డ మున్సిపా లిటీ పరిధిలోని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, గత పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పలువురు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## షారూఖ్ ఖాన్‌కు గాయం..
# అమెరికా పయనం

బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న 'కింగ్' షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు- తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు- ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తుతం జరుగుతోన్న 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి. షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధా న పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రా న్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్ర లో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.



### 21న శిల్పకళావేదికలో అతిరథమహారథుల మధ్య

# హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ వేడుకలు

*పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు పార్ట్ 1జూలై 24న థియేటర్లలో విడుదలకు సిద్ధం అయ్యింది. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో జ్యోతి క్రిష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం ఈ సినిమా విడుదలకు ఎట్టకేలకు సమయం దగ్గరపడిరది. ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని జూలై 24న తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు చిత్ర బృందం.ఇక సినిమాపై ఉన్న హైప్ నేపథ్యంలో.. నిర్మాత ఏఎం రత్నం ఒక పెద్ద సర్ప్రైజ్ ప్రకటించారు. జూలై 23 రాత్రి 9:30 గంటలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రీమియర్ షోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నట్టు- తెలిపారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అనుమతులు, అలాగే టికెట్ ధరల పెంపు కోసం కూడా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడిరచారు. సినిమా విడుదలకు ముందు జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరగనుందని తెలిపారు. అంతేకాకుండా ఈ వేడుకకు ఎస్ఎస్ రాజమౌళి, త్రివిక్రమ్ శ్రీనివాస్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అలాగే మరికొందరు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అభిమానులు, పరిశ్రమలో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచనుందని ఆయన అన్నారు.*

*ఈ చిత్రంలో పవన్ కల్యాణ్‌తో పాటు నిధి అగర్వాల్, బాబీ డోయల్, సత్యరాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ. దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రానికి సంగీతాన్ని ఎమ్.ఎమ్. కీరవాణి అందించారు. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ మళ్లీ తెరపై దర్శనమివ్వబోతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరింది. ప్రీమియర్ షోలు, స్టార్ ఈవెంట్లు- లాంటి కార్యక్రమాలు అన్ని కలిసి హరిహర వీరమల్లు సినిమా కోసం ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేస్తున్నా యి.*

# అన్నదమ్ముల అనుబంధం

### అన్నంటే మా అన్నే.. ఆనంద్ దేవరకొండ

విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' .ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు- విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టువులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలని అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లయింట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుందని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.





### రామాయణంలో పనిచేయడం
# గర్వంగా ఉంది


**హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్**

నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పని చేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

# ట్రైలర్ చూస్తే..ట్రోల్స్ చేసేవాళ్లు ఔట్

**విశ్వంభరపై దర్శకుడు వశిష్ట**



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, త్రిష హీరోయిన్‌గా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 2023 దసరా సందర్భంగా విడుదలైన గ్లింప్స్‌కు మిక్స్‌డ్ స్పందన రాగా, కొన్ని ట్రోల్స్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి, అదే గ్లింప్స్‌ను టార్గెట్ చేసిన ట్రోల్స్‌కి గట్టి సమాధానం ఇవ్వబోతున్నాడట దర్శకుడు వశిష్ఠ. తాజా ఇంటర్వ్యూలో వశిష్ఠ మాట్లాడుతూ.. గతంలో ట్రోల్స్ ఎలా వచ్చాయో తెలుసు. కానీ ఈసారి ట్రైలర్ చూస్తే ట్రోల్స్ చేసిన వాళ్లే మెచ్చుకుంటారు. సినిమా ఫీల్, గ్రాండియర్, కాన్సెప్ట్ అన్నీ కలిపి చూపించబోతున్నాం అని చెప్పారు. అయితే మొదటి నుంచి కూడా విశ్వంభర.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహాలో ఉంటుందని వార్తలు వచ్చాయి. దీంతో వశిష్ఠ ఈ వార్త పై కూడా స్పందించారు.. 'మనకు మొత్తం 14 లోకాలు ఉంటాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741